RNI No. APTEL/2003/12253 Reffered Journal & Peer Reviewed Journals

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 22 Issue No. 06 Monthly June 2025 ISSN No. 2456-4702 Rs. : 15/-



## కరుణశ్రీ
## జంధ్యాల పాపయ్య శాస్త్రి

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# భావవీణ

(కళలు - సాహిత్య - సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. : 2456-4702 | RNI No. : APTEL/2003/12253



# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522 034.
Mail : bhavaveena2024@gmail.com
Cell : 99499 29674, 79890 88274.

**BHAVAVEENA**
(MONTHLY MAGAZINE)
Journal - Arts, Literature, Culture and Language Study

Reffered Journal & Peer Reviewed Journals
ISSN No. : 2456-4702
RNI No. : APTEL/2003/12253

| | | |
|---|---|---|
| ముద్రణ | : | **జూన్ - 2025** |
| ప్రతులు | : | **500** |
| వెల | : | **రూ. 15/-** |
| కాపీలకు | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| గమనిక | : | **ఈ సంచికలోని వ్యాసకర్తల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - సంపాదకవర్గం.** |
| ఎడిటోరియల్ చిరునామా | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| డి.టి.పి & ప్రింటింగ్ | : | **తెనాలి ప్రకాష్, జి.యల్.ఎస్. గ్రాఫిక్స్ గుంటూరు జిల్లా, సెల్ : 94 94 660 509.** |




మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

***Founder :***
Kolla Sri Krishnarao (Late)

***E-mail :***
bhavaveena2024@gmail.com

7989781963
9949929674
7989088274

# 135-14-716, Dwaraka Nagar,
12th Lane, Nagaralu, Guntur - 522034.

**Vol. 22 - Issue. 06 - June 2025 - Reffered Journal & Peer Reviewed Journals - Rs. : 15/-**
**| ISSN No. : 2456-4702 | RNI No. : APTEL/2003/12253 |**



## EDITORIAL BOARD

*Honourable Editor*
**Dr. PITTA SANTHI**
*M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),Ph.D.*

*Chief Editor*
**Dr. PAYARDA NAGAIAH**
*M.A.(Tel), M.A(Pol-Sci).,M.Ed.,Ph.D.*
# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522034.

## ADVISORY COMMITTEE

1. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
   Vice Chancellor,
   Dravidian University, Kuppam, A.P.
2. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
   Dept. of Telugu,
   Andhra University, Visakhapatnam.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
   Dept. of Telugu, Faculty of Arts,
   Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., PhD.
   Dept. of Telugu, Faculty of Arts,
   Hyderabad Central University, Hydetabad, Telangana.
5. **Dr. Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
   Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
   HOD, Dept. of Telugu
   Sri A.S.N.M. Govt. Degree College,
   Palakollu, West Godavari Dist., A.P.
7. **Prof. T. Rama Prasad Reddy**
   Dean, Faculty of Arts & Education,
   Yogi Vemana University, Kadapa, Andhra Pradesh.
8. **Dr. T. Swarupa Rani,** M.Sc., M.Ed., M. Phil., Ph.D.
   Principal,
   St.Joseph's College of Education for Women,
   Sambasivapet, Guntur, Andhra Pradesh.

## ASSOCIATE EDITORS

1. **Dr. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
   Asst. Professor,
   Dept. of Telugu & Comparative Literature,
   Sri Krishna Deva Raya University,
   Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
   HOD, Dept. of Telugu,
   Madras University,
   CHENNAI,
   Tamilnadu.

3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.

4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.

5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.

6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
University of Hyderabad, Gachibowli - 46,
Hyderabad, Telangana.

11. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Vice Principal,
Govt. Degree College, Yemmiganuru.

12. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University,
Mahabobnagar, Telangana.

**LEGAL ADVISER**

**Pitta Sundara Babu**, ***M.A., B.L.,***
Advocate, Narasapur.

**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, Guntur - 2. Cell : 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed and Published by Dr. P. Nagaiah, #135-14-716, Dwaraka Nagar, 12th Lane,
Nagaralu, GUNTUR - 522 034. Andhra Pradesh. Cell : 9949929674, 7989088274.
E-mail : bhavaveena2024@gmail.com. Printed at : GLS Enterprises, Guntur - 2. Ph. 94 94 660 509.

# కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి

(జననం : 4 ఆగష్టు 1912 - 21 జూన్ 1992)

ఆధునిక తెలుగు సాహితివేత్తలలో తెలుగులో బాగా ప్రజాదరణ పొందిన ప్రముఖ తెలుగు కవి, రచయిత, సాహితీవేత్త జంధ్యాలపాపయ్య శాస్త్రి. జంధ్యాల కవిత్వం సులభ శైలిలో సామాన్యులకు అర్థమయ్యే భాషలో ఉంటుంది. చక్కని తెలుగు నుడికారముతో వినుసంపుగా ఉంటుంది. కండకావ్యాలలో కరుణ రసం ప్రధానంగా ఎన్నో వైవిధ్యమైన రచనలు చేశారు. కావున జంధ్యాల పాపయ్యా శాస్త్రి "కరుణశ్రీ"గా బహుళ ప్రచారం పొందారు.

జంధ్యాల పాపయ్యశాస్త్రి 1912 ఆగస్టు 4న గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం కొమ్మూరు గ్రామంలో జన్మించాడు. తండ్రి పరదేసయ్య, తల్లి మహాలక్ష్మమ్మ. వీరిది సంస్కృతి, సంప్రదాయక కుటుంబం. వీరు తన స్వగ్రామమైన కొమ్మూరులోని ప్రాథమిక, మాధ్యమిక విద్యను పూర్తి చేశారు. వీరికి సంస్కృత భాషపై గల ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు వీరిని భమిడిపాటి సుబ్రహ్మణ్యశర్మ, కుప్పా ఆంజనేయశాస్త్రిల వద్ద సంస్కృత కావ్యాలను చదివించారు. రాష్ట్రభాష విశారద, ఉభయభాషా ప్రవీణ, హిందీ భాషా ప్రవీణ పరీక్షలలో ఉత్తీర్ణుడై అమరావతి రామకృష్ణ విద్యాపీఠములోనూ మరియు గుంటూరులో స్టాల్ గర్ల్స్ హైస్కూల్లోనూ, ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేశాడు. వీరికి తెలుగు, సంస్కృత భాషల యందు మక్కువ ఎక్కువ.

కరుణశ్రీ పాపయ్య శాస్త్రి తెలుగు సాహిత్యం ఎంతో చక్కని వైవిధ్యమైన రచనలు చేశారు. ఇది సత్యంలో అత్యంత ప్రజాదరణ పొందిన కావ్యాలు. ఉమర్ ఖయ్యాం, ప్రేమమూర్తి (బుద్ధ చరిత్ర), అరుణ కిరణాలు, అనురాగాల హరి, ఆనంద లహరి మరియు "పుష్ప విలాపం", "కుంతీ కుమారి" అదేవిధంగా కవితా త్రయంగా పిలవబడు : ఉదయశ్రీ', 'విజయశ్రీ', 'కరుణశ్రీ' ఈ మూడు రచనలను కరుణశ్రీ పాపయ్య శాస్త్రి సత్యం, శివం, సుందరం రూపాంతరాలుగా పరిగణిస్తాడు. వీరికి అత్యంత ఖ్యాతిని తెచ్చి పెట్టిన రచనలు. ఏ కవిత్వం సమాజంలోని సమస్యలు వాటి పరిష్కార మార్గాలను చూపిస్తున్నాయి. అంతేకాకుండా వీరి రచనలు సమాజంలో వ్యక్తులను చైతన్య పరిచి, సామాజిక శ్రేయస్సుకు దోహదపడేలా చేస్తున్నాయి.

కరుణ శ్రీ పాపయ్య శాస్త్రి తెలుగు సాహిత్యానికి వారు చేసిన సేవలు పురస్కారాలు, గౌరవాలు దక్కాయి. తెలుగు అకాడమీ పురస్కారం 29 ఏప్రిల్ 1985 (మద్రాస్), రసమయి పురష్కారం 1987 జూన్ 27 (హైదరాబాద్), అభినందన పురష్కారం 1987 సెప్టెంబర్ 21 (హైదరాబాద్), శుభాంగి పురస్కారం 1989 జనవరి 27 (హైదరాబాద్), అభిరుచి పురస్కారం 9 ఏప్రిల్ 1989 (ఒంగోలు), నలం కృష్ణరాయ పురస్కారం 17 ఏప్రిల్ 1989 (బాపట్ల) సింధుజ పురష్కారం 1989 నవంబర్ 8 (సికింద్రాబాద్) డాక్టర్ పైడి లక్ష్మయ్య పురస్కారం 1989 జూన్ 24 (హైదరాబాద్) మహామంత్రి మాదన్న పురస్కారం 1990 మార్చి 16 (హైదరాబాద్)

యార్లగడ్డ రంగనాయకులు పురస్కారం 1990 అక్టోబర్ 26 (మద్రాసు) డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు పురస్కారం 1991 మార్చి 13 (హైదరాబాద్) బంగారు పుష్ప సన్మానం, పుత్తడి కంకణ ధారణ సన్మానం 1982 జూన్ 27 (విజయవాడ), ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం 1983 జనవరి 30, రాష్ట్రపతి జ్ఞాని జైల్‌సింగ్ చేతుల మీదగా సన్మానం 1987 ఏప్రిల్ 25. "ఉదయశ్రీ" సర్వోత్సవం. "విజయ శ్రీ", "కరుణ శ్రీ"ల రజతోత్సవం అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చేతుల మీదుగా 1987 జూన్ 27.

కరుణ శ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి రచనలు అనేక భాషలో అనువదించి దేశాంతర కీర్తన గడిచాయి. పుష్ప విలాపం, కుంతికుమారి, ఆనంద లహరి కావ్యాలను ఆంగ్లంలోనికి డాక్టర్ అమరేంద్ర అనువదించగా, హిందీ లోనికి సూర్యనారాయణ భాను అనువదించారు. గానకంధర్వులు ఘంటసాల వెంకటేశ్వరరావు "అద్వైత మూర్తి", "సంధ్య శ్రీ", "పుష్ప విలాపం", "కుంతి కుమారి", "అంజలి", "కరుణామయి" ప్రఖ్యాత కావ్యాలను గానం చేశారు.

"భువన విజయము" నాటకములో... ముక్కు తిమ్మనగాను, "భరతావతరణము" నాటకమాలలో ...నన్నయగాను, "ఇందిర మందిరము" నాటకములో ... చేకూరి వెంకట కవి గాను, బ్రహ్మసభ నాటకంలో.. పోతన గాను పాత్రధారణ చేశారు.

కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి రాసిన పుష్ప విలాపం లో రెండు పద్యాలు

సీ॥. నేనొక పూల మొక్క కడ నిల్చి చివాలున
కొమ్మవంచి గో
రానెడు నంతలోన విరు లన్నియు జాలిగ
నీళ్ళు విప్పి "మా
ప్రాణము తీతువా" యనుచు బావురు మబీ
కృంగిపోతి"
నా..
మానసమం దేదో తళుకు మన్నది పుష్ప
విలాప కావ్యమై
ఊలు దారాలతో గొంతు బిగించి
గుండెలలో నుండి సూదులు
గ్రుచ్చి కూర్చి
ముడుచు కొందురు ముచ్చట ముడుల మమ్ము
అక్కట! దయలేని వారు మీ యాడు వారు.

తన రచన ద్వారా కరుణా రసాన్ని పలికించిన శ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి 1992 జూన్ 21వ తేదీన పరమావధించాడు.

- చీఫ్ ఎడిటర్

# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | అముక్త మాల్యద - పాత్ర చిత్రణ | - డా॥. మఠపతి మాంతయ్య | 8 |
| 2. | కవిత్రయ భారతం-సభాపర్వంలో ప్రతిబింబించే న్యాయ వ్యవస్థ | - డా॥. డి. యువశ్రీ | 11 |
| 3. | కరోనా నేపథ్యం - మాధ్యమాల తీరుతెన్నులు | - డా॥. కమ్ముల రవి గంగాధర శేషుకుమార్ | 16 |
| 4. | విహారి కథల్లో పాఠకులకిచ్చిన సందేశాలు | - బి. సీతారామమూర్తి | 20 |
| 5. | కందుకూరి వీరేశలింగం రచనల్లో సామాజిక చైతన్యం | - కె. కృష్ణమూర్తి | 24 |
| 6. | పండగ సాయన్న - వీర గాథ | - డా॥. పోతుల వెంకటేశ్వర్ రెడ్డి | 26 |
| 7. | సాహిత్యంలో స్త్రీ చైతన్య చిత్రణ | - డా॥. యం. పద్మావతి<br>- డా॥. బి. లక్ష్మీ ప్రియ<br>- డా॥. ఎ. శోభ | 30 |
| 8. | వ్యవసాయ సామెతల్లో జానపదుల ప్రకృతి అవగాహన | - డా॥. రాజారాం భూక్యా | 35 |
| 9. | సూర నవల - దళిత జీవిత చిత్రణ | - జి. కృపాకర్ | 41 |
| 10. | ఉదాత్త భావాల ఉత్తమ మహిళలు - గుంటూరు సీమ రచయిత్రులు | - డోకుబుర్ర సుబ్బారావు<br>- ఆచార్య జర్రా అప్పారావు | 45 |
| 11. | తెలుగు సాహిత్యంలో ఓల్గా నవలలు - స్త్రీవాద దృక్పథం | - సత్యలత దువ్వి<br>- ఆచార్య జర్రా అప్పారావు | 50 |
| 12. | రామాయణం అవాల్మీక జానపద గేయాలు | - యం. గాయత్రీదేవి | 55 |
| 13. | యాదాద్రి భువనగిరి జిల్లా శతకాలు - రచనల నేపథ్యాలు | - రెబ్బ మల్లిఖార్జున్ | 59 |
| 14. | బంజారాల భక్తి సంప్రదాయంలో సాతి భవానీలు - శక్తి ఆరాధనకు ప్రతీక | - పి. దత్తు | 65 |
| 15. | బంజార మాతృభాషలో ప్రాథమిక విద్య తెలుగు, ఆంగ్ల భాషల ప్రభవం | - లోనావత్ సత్యకుమారి | 69 |
| 16. | తెలంగాణ గ్రామీణ దళిత స్త్రీ జీవన చిత్రణ కథలు | - కట్కూరి సంపూర్ణ | 73 |
| 17. | The Lambadi Tribe & Art of Women Ornaments | - Dr. Nagendra Hamsavath | 81 |

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# ఆముక్త మాల్యద - పాత్ర చిత్రణ



- డా॥. మరపతి మాంతయ్య
అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, తారా ప్రభుత్వ కళాశాల (అటానమస్), సంగారెడ్డి.

## ఉపోద్ఘాతం :

శ్రీకృష్ణదేవరాయల కాలంలో కవులు అనేక ప్రబంధాలు రచించారు. కృష్ణదేవరాయలు స్వయంగా రచించిన ప్రబంధం "ఆముక్త మాల్యద". ఈ ప్రబంధం తెలుగు ప్రబంధాలలో ప్రసిద్ధి చెందినది. "ఆముక్త మాల్యద" అనే పేరు, కథ భారతాది ప్రసిద్ధి చెందిన గ్రంథాలలోనిది కాదు. ఈ కథ ద్రావిడ ప్రబంధాల నుండి గ్రహించ బడింది. ద్రావిడ దేశంలో ప్రసిద్ధులైన పన్నిద్ధరాళ్వారులలో ఒకరైన విష్ణుచిత్తుని పెంపుడు కూతురు గోదాదేవి. ఈమె ఆళ్వారులలో ఒకరు. ఆళ్వారులలో గల స్త్రీమూర్తి ఈమె ఒక్కరే. శ్రీహరికి సమర్పించుటకు సిద్ధంగా పూలతో తయారు చేసిన పుష్పమాలికను మొదట తాను ధరించి, తరువాత భగవంతునికి సమర్పించినందుకు "ఆముక్త మాల్యద" అనే పేరు స్థిరపడింది.

ఆముక్త = ధరించి

విడిచిన మాల్య = పూలదండను ద = ఇచ్చునది.

శ్లో॥. "ఆముక్త మాలికాయేన విష్ణవేగోదయార్పితా
ఆముక్త మాల్యదా నామ తస్యాస్తే నాభవిద్భువి"

అని గోదా కళ్యాణంలో ఈమె శ్రీరంగనాథుని వివాహం చేసుకున్న కథ ఉన్నది. ఇది ప్రబంధంలో ప్రధానమైన కథ. దీనికి గల మరొక పేరు "విష్ణుచిత్తీయము" విష్ణు చిత్తుడు పాండ్యరాజు సభలో వైష్ణవ మతస్థాపన చేయడా నికి పూనుకొనుట, తన కూతురు ఆముక్త మాల్యదను శ్రీరంగనాయకునికి ఇచ్చి, వివాహం చేసే ఇతివృత్తం ఉన్నందువలన దీనికి "విష్ణుచిత్తీయము" అనే పేరు వచ్చింది.

ఈ ప్రబంధం శ్రీకృష్ణదేవరాయలచే రచింపబడింది. ఇందులో ప్రధాన కథతోపాటు యామునాచార్య వృత్తాంతము, ఖాండిక్యకేశిధ్వజసంవాదము, చండాల బ్రహ్మరక్షస్సంవాదము అనే ఉప కథలు కూడా వర్ణించ బడినాయి. ఈ ప్రబంధంలో గల ఐదుగురు నాయకుల గుణశీలములను పరిశీలించి, వివరించడమే ఈ వ్యాసం లోని ప్రధానాంశం.

## విష్ణుచిత్తుడు :

పాండ్యదేశంలో ప్రసిద్ధి చెందిన శ్రీవల్ల పుత్తూరు గ్రామంలో జన్మించిన విష్ణుచిత్తుడు చిన్ననాటి నుండి శ్రీవటపత్రశాయి పరమభక్తుడు. ఈ తల్లిదండ్రులు పద్య, ముకుందాచార్యులు విష్ణుచిత్తుడు శ్రీమన్నారాయణునిపై అత్యధిక భక్తిప్రపత్తులు కలిగి ఉండేవాడు. పూర్వార్జితమైన పంటభూమిలో వివిధ రకాల పుష్పవృక్షాలను పెంచి, ఆ

పూలతో పుష్పమాలికలు అల్లి, ప్రతినిత్యం శ్రీవటపత్ర శాయికి సమర్పించస్తుండేవాడు.

ఆ విధంగా అచంచలభక్తితో పుష్పమాలికా కైంకర్యం చేస్తున్న విష్ణుచిత్తునికి ఒకరోజు రాత్రివటపత్రశాయి స్వప్నంలో కనిపించి, "ఓయీ! విష్ణుచిత్తుడా మధురపురాన్ని పరిపాలించే రాజు వల్లభదేవుడు పరతత్వ నిర్ణయం చేయదలచి, తన ఆస్థాన మండపంలో విద్యాశుల్క గ్రంథిని కట్టి ఉంచాడు. మత సిద్ధాంతవేత్తలు తమ తమ విద్యా ప్రావీణ్యం చేత తమ మత సిద్ధాంతాన్ని నిరూపించి ఆ గ్రంథిని కొనిపోవచ్చునని ప్రకటించాడు. నీవక్కడకు వెళ్ళి విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని స్థాపించి, రావలెను. నీకు నా అనుగ్రహంతో అపరిమితమైన వాక్సిద్ధి, సర్వశాస్త్ర జ్ఞానాన్ని ప్రసాదిస్తున్నాను". అని తెలుపగా విష్ణుచిత్తుడు భగవదాజ్ఞను శిరసావహించి మధురకు రాజాస్థానంలో అనేక పండితుల నడుమ వక్తృత్వశక్తితో విశిష్టాద్వైతమును స్థాపించి, రాజుచే సన్మానింపబడినాడు.

## యామునాచార్యుడు :

యామునాచార్యుడు విశిష్టాద్వైత సిద్ధాంత ప్రవక్తలలో అతిముఖ్యుడైన, నాథమునికి పౌత్రుడు. ఇతడు తన తాతకంటే అధికమైన విద్యాజ్ఞాన సంపన్నుడు. ఇతని నివాసము చోళదేశంలోని వీరనారాయణపురం. తండ్రి పేరు ఈశ్వరముని, యామునాచార్యుడు తన గురువు ఆజ్ఞచే ఆస్థానానికి వెళ్ళి, వైష్ణవమత ఆధిక్యతను తెలిపి, ఎందరో పండితులను వాదంలో ఓడించి, అర్ధరాజ్యాన్ని బహుమతిగా పొందాడు. తరువాత కొంతకాలానికి రాజ్య భారాన్ని కుమారునకు అప్పగించి, వైరాగ్యము పొంది, శ్రీరంగనాథుని పదపద్మములనారాధించి, ముక్తి పొందుతాడు. ఇది గురుపరంపరా ప్రభావంలో ఉన్న కథ.

ఈ యామునాచార్య చరిత్రను కవి ''ఆముక్త మాల్యద"లో కొద్దిమార్పుతో వివరించాడు. యామునా చార్యుడు పాండ్యరాజును శైవునిగా మార్చుట, తాను బ్రహ్మణుడై ఉండి, క్షత్రియుడైన పాండ్యరాజు సోదరిని వివాహమాడుట, కుమారునికి రాజనీతి ఉపదేశించుట, క్షత్రియధార్మవలంబియై యుద్ధము చేయుట, ఇలాంటి విషయాలు ''గురుపరంపరా ప్రభావము"లో ఉన్నట్టివి యామునాచార్య చరిత్రలో పేర్కొనలేదు. ఇవన్నియు కవి కల్పితాలేనని ఊహించవచ్చు.

## గోదాదేవి :

విష్ణుచిత్తుడు ఒకనాడు తులసీవనంలో భూమిని త్రవ్వుచుండగా, "తదా ఖనిత్ర వక్త్రేణ విష్ణుచిత్తేమహాత్మని, తులసీవృక్ష మూలస్య ఖననంచప్రకుర్వతి, లక్ష్యంశాల్లోక రక్షార్థం గోదా భూమ్యాస్తతోజని" అనే విధంగా ఒక కన్యక భూమి నుండి ఆవిర్భవించింది.

విష్ణుచిత్తుడు ఆమెను ఎంతో ప్రేమతో పెంచి, పెద్ద చేశాడు. చిన్ననాటి నుండి భగవంతునిపై అపారమైన భక్తి గల గోదాదేవి శ్రీరంగనాథుని తనపతిగా భావించి, విష్ణుచిత్తుడు భగవంతునికి సమర్పించడానికి సిద్ధంగా ఉంచిన పుష్పమాలికలను తాను ధరించి, స్వామికి భక్తితో సమర్పించేది.

ఒకనాడు తండ్రియైన విష్ణుచిత్తుడు భగవంతునికి సమర్పించే మాలికలను నీవు ధరించకూడదని హెచ్చ రించగా, నాటి రాత్రి వటపత్రశాయికి స్వప్నంలో దర్శన మిచ్చి "నీకు లభ్యమైన పుత్రిక సాక్షాత్తు లక్ష్మీదేవి స్వరూప మని, ఆమె ధరించిన మాలయే నాకత్యంత ప్రీతికరమని" తెలుపగా, విష్ణుచిత్తుడు నాటి నుండి ఆమెను మిక్కిలి భక్తితో చూడటమే కాకుండా ఆమె పట్ల అత్యంత ప్రేమాభి మానములు ప్రదర్శిస్తుండేవాడు. విష్ణుచిత్తుడు గోదా దేవిని శ్రీరంగనాథునికి ఇచ్చి వివాహము చేయగా ఆమె రంగనాథునిలో లీనమై, మోక్షసామ్రాజ్యము పొందెను.

## మాల దాసరి :

ఇతడు పరమవైష్ణవ భక్తుడు. ప్రతినిత్యం తనగానంచే భగవంతుని సంతోషింపజేసి, మధ్యాహ్న సమయం దాకా శ్రీరంగనాథుని సేవించేవాడు. ఒకనాడు మార్గమధ్యలో త్రోవదప్పి, బ్రహ్మరాక్షసుని నివాసంవైపు వెళ్ళగా, ఆ బ్రహ్మ రాక్షసుడు పట్టుకొని, భక్షించడానికి సిద్ధమవుతాడు. బ్రహ్మ రాక్షసునికి మాలదాసరి అనేక నీతులను, ధర్మ సూత్రాలను తెలిపినప్పటికీ, విడవలేని సమయంలో "అన్య దేవతలలో శ్రీమన్నారాయణునితుల్యముగా జూచిన వాని పాపము నొందినవాడనగుదును'' అని ప్రమాణం చేయగానే, శ్రీరంగనాథుని సేవించడానికి వెళ్ళుమని వదులుతాడు.

ఇక్కడ కవి అన్యదేవతలకంటే శ్రీమన్నారాయణుని ఆధిక్యతను తెలియజేయుటకు బ్రహ్మరాక్షసునితో మాలదాసి శపథ వాక్యాలు పలికించినట్లు ఊహించవచ్చు. మాటదాసరి "మంగళకైశికీరాగంతో" శ్రీరంగనాథుని సేవించి, తిరిగి బ్రహ్మరాక్షసుని వద్దకు రాగా ఆ బ్రహ్మ రాక్షసునిలో కూడా జ్ఞానం కలిగి, "అయ్యా నీవు మహాను భావుడవు, నీ వంటి పరమ భాగవతోత్తముడు ఎప్పుడు వస్తాడా? అని ఎదురు చూస్తున్నాను. భగవంతునిపై పాడిన కీర్తనలోని ఫలితమునిచ్చి కాపాడుమని వేడుతాడు బ్రాహ్మరాక్షసుడు. తన పూర్వ వృత్తాంతాన్ని మాల దాసరికి తెలిపి, శాపవిముక్తుడై బదరికావనాది పుణ్యక్షేత్రాల సందర్శనకు వెళ్ళుతాడు.

ఆముక్త మాల్యదలో ఖాండిక్యకేశిధ్వజ సంవాదంలో వేదాంతపరమైన విషయాలు ఆసక్తికరంగా ఉంటాయి. కేశిధ్వజుడు గురుదక్షిణ స్వీకరించుమని ఖాండిక్యుని వేడగా, ఆత్మవిద్యతత్వమును వివరించుమని అడిగిన ఖాండిక్యునికి ఆత్మతత్వాన్ని వివరించడం ఈ ప్రబంధంలో ఆసక్తికరంగా ఉంటుంది. ఈ ప్రబంధంలో పాండ్యరాజుల చరిత్ర వివరింపబడింది.

## ముగింపు :

"ఆముక్త మాల్యద"లో వివరింపబడిన ఆయా కథా నాయకుల గుణశీలములు కవి అద్భుతంగా చిత్రీకరించాడు. విష్ణుచిత్తుని చేత వేదాంతాంశములు పలికించడం, ప్రకృతి, సత్వరజస్తమస్సుల సామ్యావస్థ వర్ణన, అవిద్య, అజ్ఞానం, మాయ వీటి నుండి మానవుడు బయటపడి, జ్ఞానార్జనచేసి, భగవంతుని సేవించి, ముక్తి పొందాలనే ఉత్తమ సందేశం ఈ ప్రబంధంలో ఉన్నది.

శైవం, వైష్ణవం మతాల ఆధిక్యత నిరూపించుకునే రోజులవి. ఈ ప్రబంధంలోని కథానాయకుల చేత ఆయా సందర్భాలలో నారయణుని వైభవం, విశిష్టాద్వైత సిద్ధాంతాంశాలు విపులంగా వరి&ణంచబడ్డాయి.

ఈ ప్రబంధంలోని కథానాయకులు అందరూ పరమ వైష్ణవ భాగవతోత్తములు. లౌకిక జీవనంపై వైరాగ్యం పొంది, పారిమార్థిక జీవనంవైపే తమ దృష్టిని నిలిపిన వారు. ఈ ప్రబంధంలోని నాయకులు గుణశీలాలు నేటి తరానికి కూడా ఆచరణీయాలు, అనుసరణీయాలని పేర్కొనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

## ఆధార గ్రంథాలు :


1. ఆముక్త మాల్యద ప్రకాశకులు : వావిళ్ళ రామస్వామి శాస్త్రులు & సన్స్.
2. పురుషసూక్తమ్ - శ్రీరామా పబ్లిషర్స్.
3. నారాయణ సూక్తమ్ - శ్రీరామా పబ్లిషర్స్.
4. విష్ణుపురాణము - మోహన్ పబ్లికేషన్స్.


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# కవిత్రయ భారతం – సభాపర్వంలో ప్రతిబింబించే న్యాయ వ్యవస్థ



– డా॥ డి. యువశ్రీ, సహాయాచార్యులు
తెలుగు అధ్యయన శాఖ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

భారతీయ సంస్కృతిలో మహాభారతానికి ఉన్న స్థానం అద్వితీయం, అమోఘం. ఇది కేవలం ఒక ఇతిహాస గ్రంథం మాత్రమే కాదు. ధర్మం, న్యాయం, రాజనీతి మొదలైన అంశాలకు జీవం పోసిన ఆధ్యాత్మిక, సామాజిక, రాజకీయ దర్పణం. ఆంధ్రుల కవిత్రయం నన్నయ, తిక్కన, ఎఱ్ఱన. వీరు రచించిన ఆంధ్ర మహాభారతానికి ఒక ప్రత్యేకత నెలకొని ఉంది. ఆంధ్ర మహాభారతం కేవలం అనువాదం కాదు వేదవ్యాసుడు వైదికమైన ఏ పరమార్థాన్ని మూలంలో నిరూపించాడో, ఆ నిరూపితార్థం చెక్కు చెదరకుండా పుణికి పుచ్చుకొని అవతరించిన స్వతంత్ర రచన. కవిత్రయం వారు గావించిన పునః సృష్టి.

పద్దెనిమిది పర్వాల్లో సభాపర్వం కీలకమైంది. అత్యంత ముఖ్యమైన ఘట్టం. ఇది లేకపోతే తర్వాతి కథ లేదు. ఇందులో చౌరవగా నడిచే సభా పరిషత్తు. దానిలో చోటుచేసుకొన్న ధర్మ విచారణలు. విచారణల్లో రాజాధి కారుల పాత్రలు, మహిళా గౌరవ విఘాతం, న్యాయ సంక్షోభం వంటి అంశాలు మనకు న్యాయవ్యవస్థపై లోతైన అవగాహనను కలిగిస్తాయి. న్యాయమనే మాట మానవ సమాజపు మూలస్తంభం. భారతదేశం వంటి సనాతన ధర్మస్థానంలో న్యాయవ్యవస్థ ధర్మ సూత్రాలపై ఆధారపడి ఉండటం ఒక విశిష్టత. ఆంధ్ర మహా భారతంలో 'సభాపర్వం' ఈ ధర్మాన్ని వివిధ కోణాల్లో ప్రతిఫలింపజేస్తుంది. దీనిని ఆదికవి నన్నయ రచించాడు. ఈ సభాపర్వంలోని సంఘటనలు జూదం, ద్రౌపది అవమాన ఘట్టం, ధర్మ విచారణలు మనకు నాటి న్యాయ వ్యవస్థ నిర్మాణాన్ని తెలిపే మూలాలు. ఈ పర్వంలో ప్రతిబింబించే న్యాయ భావనలు మన సమకాలీన న్యాయ వ్యవస్థకు కూడా పాఠాలు చెప్పగలవు. ఈ విషయాలు పాఠకుల దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నమే ఈ నా పత్రోద్దేశం.

## ధర్మం ఆధారమైన న్యాయవ్యవస్థ :

భారతీయ న్యాయవ్యవస్థ 'ధర్మం' అనే మూల సూత్రాన్ని ఆధారంగా చేసుకొంటుంది. 'ధర్మం' అంటే కేవలం శిక్ష విధించే పద్ధతి కాదు. అది సమాజాన్ని సమంగా నడిపించే నియమబద్ధమైన జీవన విధానం. 'ధర్మం' ప్రజల సంరక్షణకు ప్రాథమికమైన సూత్రం. 'సభ' అనే స్థలం ధర్మ విచారణకు మోడల్ కోర్టుగా పనిచేస్తుంది.

'ధర్మ'మంటే మానవత్వాన్ని పట్టి నిలిపేది. అది సదాచారాది రూపంలో ఉంటుంది. అందుకనే "ఆచార ప్రభవో ధర్మః, ధర్మస్య ప్రభురచ్యుతః" అని విష్ణు సహస్ర

నామ గ్రంథం చెబుతుంది. 'ధర్మం' సర్వ విశ్వానికీ ఆధారం. లోకంలో అత్యున్నతంగా ధర్మానికి కట్టుబడి ఉండేవాడిని ప్రజలందరూ చేరుకొంటారు. మానవుడు ధర్మంతో పాపాన్ని రూపుమాపు కొంటాడు. "ధర్మ తత్త్వజ్ఞులు ధర్మశాస్త్రంబని అధ్యాత్మవిదులు వేదాంత మనియు" అని నన్నయ తన ఆంధ్ర మహాభారతం అవతారికలో చెప్పుకొన్నాడు. అందుకే అది పంచమవేదం, ఒక అద్భుత ధర్మశాస్త్ర గ్రంథమైంది.

నన్నయ సభాపర్వంలో ధర్మాన్ని 'న్యాయాని'కి ఆధారంగా చూపించిన అనేక ఘట్టాలున్నాయి. ముఖ్యంగా యుధిష్ఠిరుడి జూదం, ద్రౌపది అవమానం ఘట్టాలు సమాజంలోని న్యాయపరిరక్షణ లోపాలను ప్రతి బింబిస్తాయి.

**యుధిష్ఠిరుడి జూదం :**

యుధిష్ఠిరుడు జూదంలో తన సోదరులను, చివరకు తన భార్యను కూడా పణంగా పెట్టడం న్యాయ ధర్మానికి తీవ్రమైన పరీక్ష. ఇది న్యాయ పరిపాలనలో తలెత్తిన దారుణమైన సంక్షోభం.

కౌరవ పాండవుల మధ్య నడిచిన జూదం మాయా జూదమని, అందువల్లే పాండవులు ఓడిపోయారని లోక ప్రఖ్యాతి. అది ధర్మ జూదమైనా, మాయా జూదమైనా అసలు జూదమాడటమే నేరం. స్మృతి గ్రంథాలు ద్యూత ప్రకరణం పేరుతో ప్రత్యేక ప్రకరణాలను పేర్కొన్నాయి. ద్యూత భేదాలను విపులీకరించాయి. అవి సామాజిక నేరాలని, వాటివాటికి వేర్వేరు శిక్షల్ని కూడా పేర్కొన్నాయి. ధర్మరాజు జూదంలో సంపదలు కోల్పోయే వరకు ద్యూత క్రీడ సలపటం తప్పు. ఆపై తనతో పాటు తమ్ముళ్ళను, భార్యను కూడా కోల్పోవటం మరీ తప్పు. ద్యూత ఫలితం 'ద్రౌపది వస్త్రాపహరణం'.

'ద్రౌపదీ వస్త్రాపహరణం' నేటి చట్టాల ప్రకారం 'స్త్రీ మాన మర్యాదలకు భంగం కలిగించటం' అనే 'నేరం' కిందకు వస్తుంది. భారతీయ ఆర్ష సంస్కృతిలో అతి హేయమైన, అశ్లీలమైన సంఘటన అది. సభ్యసమాజం తలదించుకొనే స్థితి అది. వస్త్రాపహరణ ఘట్ట ప్రారంభంలో వికర్ణుడు దాన్ని అడ్డుకొనే ప్రయత్నం చేశాడు. భీష్మ, ద్రోణ, విదురాదులు ఉన్న ఆ నిండు సభలో దుఃఖిస్తున్న పాండవులను, దుశ్శాసనుడి చేత ఈడ్వబడి సభామధ్యంలో ఉన్న ద్రౌపదిని చూసి, అక్కడ జరుగుతున్న అన్యాయాన్ని చూడడానికి, వినడానికి ఇష్టపడని దుర్యోధనుడి తొంభై తొమ్మిది మంది తమ్ముళ్ళలో ఒకడైన వికర్ణుడు ఇలా అన్నాడు-

॥కం॥ సమచిత్తవృత్తులగు బు
ద్ధిమంతులకు నిపుడు ద్రౌపదీ ప్రశ్న విచా
రము సేయ వలయు; న విచా
రమునఁ బ్రవర్తిల్లుటది నరకహేతు వగున్
(సభాపర్వము-ద్వితీయాశ్వాసము,
పుట : 239, పద్యం: 226)

పక్షపాతం లేని బుద్ధిమంతులంతా ద్రౌపది అడిగిన ప్రశ్నను విచారించవలసిన అవసరముంది. అలా విచారించకుండా మనకెందుకులే అని ఊరుకుంటే అది నరకం పొందటానికి కారణమవుతుందన్నాడు.

'ఈ కురువంశపు పెద్దలైన భీష్ముడు, ధృతరాష్ట్రుడు, విదురుడు మొదలయినవాళ్ళూ, గురువులైన ద్రోణుడు, కృపుడు మొదలయిన వాళ్ళూ మౌనంగా ఉన్నారు. సభలో కూర్చున్నవాళ్ళల్లో మిగిలిన ధర్మజ్ఞులైనా రాగద్వేషాలు మాని ఆలోచించి చెప్పండి'- అని వికర్ణుడనగా, ఎవ్వరూ పలుకలేదు. 'నేనే ఇక్కడ ధర్మ నిర్ణయం చేస్తాను అందరూ వినండి అన్నాడు. జూదం, వేట, మద్యపానం, అతిగా తినటం అనే నాలుగూ చెడు వ్యసనాలు. వీటిలో తగుల్కొన్న మనిషి ధర్మం తప్పి ప్రవర్తిస్తాడు. అలాంటివాడి పనులు లెక్కలోకి తీసుకోకూడదు. జూదగాడి చేత ఆహ్వానించబడి, జూద వ్యసనంలో తగుల్కొని ఓడి పోయిన ధర్మరాజు, పాండవులందరికీ ఉమ్మడి సొమ్ము అయిన పాంచాలిని పందెంగా చేశాడు. అందుచేత ఆమె అధర్మంచేత జయించబడింది. ఆ సుకుమారిని, ఒకే వస్త్రం ధరించి ఉన్నదాన్ని, ఇక్కడికి తీసుకొని రావటం అన్యాయం' అని వికర్ణుడన్నాడు. (సభాపర్వము - ద్వితీయాశ్వాసము, పుట : 240)

వికర్ణుడు చిన్నవాడైనా ధర్మబుద్ధిలో మిన్నైనవాడు. ద్రౌపదికి జరుగుతున్న అన్యాయాన్ని ఆ సభలో

ఖండించిన ఏకైక వ్యక్తి. జూదాది దుర్వ్యసనాలకు పాంచాలిని సాధారణ ధనంగా భావించి ధర్మరాజు పణంగా పెట్టాడు. ఏకవస్త్ర అయిన ఆమెను దుశ్శాసనుడు సభకు ఈడ్చుకొని రావడం 'అన్యాయం' అని వికర్ణుడి వాదన. ఈ సన్నివేశంలో వికర్ణుడు తీర్పరి (జీబంస్త్రవ)లా కనిపిస్తాడు. వినిపిస్తాడు. ద్రౌపదిని 'అధర్మవిజిత' అని అంటాడు. నిజమే! న్యాయ నిర్ణయం సరైనప్పుడు అది అందరికీ శిరోధార్యమే కదా! కానీ కర్ణుడు వికర్ణుడి మాటల్ని అంగీకరించకుండా ఇలా అన్నాడు -

॥ఆ॥ ఎల్లవారు నెఱుఁగ నొల్లని ధర్మువు
బేల! నీకుఁజెప్పనేల వలసెఁ?
జిఱుతవాని కింత తఱుసంటి పలుకులు
సన్నె వృద్ధజనము లున్నచోట?

(సభాపర్వము-ద్వితీయాశ్వాసము,
పద్యం : 228, పుట : 240)

మూఢుడా! అందరూ తెలియటానికి ఇష్టపడని ధర్మాన్ని నువ్వెందుకు చెబుతున్నావు? పెద్దవాళ్ళు ఉండే చోట చిన్నవాడైన నీకు ఈ అధిక ప్రసంగాలెందుకు? 'నీవు, ద్రౌపది అధర్మంగా జయించబడిందని పలికావు. సభలో కూర్చున్న ధర్మజ్ఞులంతా చూస్తుండగా ధర్మరాజు తన సర్వస్వాన్నీ ఒడ్డి ఓడిపోయాడు. ఈ ద్రౌపది అతడికి పరాయి మనిషి కాదు. అందుచేత తనని కూడా ధర్మంగా జయించబడినట్లే. అలా కాకుంటే పాండవులంతా దానిని ఎందుకు జయించబడిన దానినిగా అంగీకరిస్తారు? అంతేగాక, ఒకే వస్త్రాన్ని ధరించి ఉన్నదాన్ని సభకు తీసుకొని రావటం ధర్మం కాదన్నావు. భార్యకు భగవంతుడు విధించిన భర్త ఒక్కడే. ఈమె ఐదుమంది భర్తలు కలది. అందువల్ల బంధకి అయ్యింది. ఇలాంటిదాన్ని విగతవస్త్రం జేసి నగ్నంగా తెచ్చినా తప్పులేదని కర్ణుడు వికర్ణుడి మాటలను త్రోసిపుచ్చి పలికాడు.

నేటి న్యాయస్థానాల్లో న్యాయవాదుల (Advocate) మధ్య జరిగే వాదోపవాదాల్లాంటివి వికర్ణ, కర్ణుల వాగ్వాదాలు.

## ద్రౌపది ప్రశ్న - న్యాయ వికాసానికి అద్దం :

దుర్యోధనుడు ఆజ్ఞాపించగా సూతుడి కొడుకైన ప్రాతికామి పాండవ పట్టమహిషియైన ద్రౌపది దగ్గరకు వెళ్ళి భక్తితో నమస్కరించి, ఆ పతివ్రతతో ఈ విధంగా అన్నాడు - 'ధర్మరాజు జూదమాడి కౌరవులకు తన ధన సంపదలను, రాజ్యాన్ని, కొడుకులను, తమ్ముళ్ళను, తనను, నిన్ను ఓడిపోయాడు. దుర్యోధనుడు పంపగా నిన్ను తోడ్కొని పోవడానికి వచ్చాను' అన్నాడు. ఏ యుగంలోనయినా, ఎటువంటి చెడ్డ జూదగాడయినా, భార్యను పణంగా ఒడ్డి ఓడిపోయిన భర్త ఉన్నాడా? వినడానికి ఇది ఆశ్చర్యకరంగా ఉంది. చంద్రవంశ ప్రభువైన ధర్మరాజు ఇలా చేశాడా? అని ద్రౌపది అతణ్ణి ప్రశ్నించింది. మళ్ళీ ఇలా అడిగింది -

॥తే॥ మున్ను దన్నోటువడి మఱి నన్ను నోటు
వడియెనో, నన్ను మున్నోటువడి విభుండు
గ్రన్నఁదన్నోటువడియెనో యన్న! నాకు
నెఱుఁగఁజెప్పుము దీని నీ వెఱుఁగుదేని.

(సభాపర్వము-ద్వితీయాశ్వాసము,
పద్యం : 209, పుట : 230)

నా భర్త మొదట తన్నోడి తరువాత నన్నోడెనా? లేక ముందే నన్నోడి తరువాత తానోడెనా? అని ప్రశ్నించింది. నన్ను పణంగా పెట్టే హక్కు అతడికి ఉందా? ఇది న్యాయ సమ్మతమేనా? అని సభలోకి వచ్చిన తర్వాత సభ్యులను ప్రశ్నించడంలో 'న్యాయశాస్త్రం' దాగి ఉంది. న్యాయ చరిత్రలో మహిళా హక్కులపై వేయబడిన మొట్టమొదటి శోధనాత్మక ప్రశ్నగా చెప్పవచ్చు. ఆమె ధైర్యం, ధర్మ విచారణ పట్ల ఆమె అవగాహన సమాజానికి గొప్ప సందేశాలు. ఈ ఘట్టం ద్వారా మహిళ ఒక వస్తువు కాదని, ఆమెకు స్వతంత్ర హక్కులున్నాయనీ, అది విస్మరించకూడదని నన్నయ ఇక్కడ ప్రతిపాదించి నట్లయ్యింది. ఇది నేటి 'న్యాయ వ్యవస్థ'లో లింగ సమానత్వం అనే మూల సిద్ధాంతానికి బీజంగా కనిపిస్తుంది.

## ధర్మం, న్యాయం, రాజధర్మం :

సభాపర్వంలోని న్యాయవ్యవస్థలో ధర్మానికి అత్యున్నత స్థానం ఉంది. రాజు 'న్యాయం' చెప్పడం అంటే కేవలం శిక్షలు విధించడం కాదు - ధర్మబద్ధంగా ప్రజలను రక్షించడం, సమానత్వం కల్పించడం, బాధ్యతా

యుతంగా పాలించడమూ కావాలి. న్యాయాధికారి వినయం, ఆత్మనిగ్రహం, ధైర్యం, చిత్తశుద్ధి, సత్యసంధత, వివేకం, లోకజ్ఞత, పాండిత్యం మొదలైన అర్హతలు కలిగి ఉండాలని నన్నయ మహాభారతంలో అక్కడక్కడా చెప్పబడింది. ఇందులోని రాజధర్మ విశ్లేషణలు శాసన వ్యవస్థకు మార్గదర్శకంగా నిలుస్తాయి.

ధర్మాన్ని మించిన అధికారం రాజుకైనా లేదు. రాజు తన ప్రవర్తనలో ధర్మాన్ని పాటించకపోతే అది రాజ్య వ్యతిరేక చర్యగా మారుతుంది. సభలో ఈ భావన స్పష్టంగా ప్రతిఫలిస్తుంది. రాజులు ధర్మబద్ధంగా వ్యవహరించాల్సిన బాధ్యతతో పాటు, ధర్మవిరుద్ధంగా జరిగే పనులను అడ్డుకోవాల్సిన ఔన్నత్యం వారికి ఉంటుంది.

## ధర్మాధికారుల పాత్ర - న్యాయ వైఫల్యం :

సభలో ఉన్న ధృతరాష్ట్రుడు, భీష్ముడు, ద్రోణుడు వంటి జ్ఞానులు ధర్మాన్ని తెలుసుకొని కూడా మౌనం వహించారు. ధర్మాన్ని పరిరక్షించడంలో విఫలమయ్యారు. దానివల్ల న్యాయపరిరక్షణకు బలమైన ప్రతిఘటన ఏర్పడింది.

నన్నయ రచనలో భీష్మడి మాటలు ధర్మసందిగ్ధతను సూచించడమే కాకుండా, బాధ్యత వహించకుండా మౌనంగా ఉండటం ఎంత భయంకరమో తెలియజేస్తాయి. ఇది నేటి న్యాయవ్యవస్థలో దోషాన్ని కనిపెట్టి కూడా చర్యతీసుకోకపోవడం ఎంత ప్రమాదకరమో చూపిస్తుంది.

## శిక్షా విధానం - పాపానికి ఫలితం :

సభాపర్వం ప్రకారం పాపానికి శిక్ష తప్పదు. ఇది కర్మ సిద్ధాంతం ఆధారంగా ఉన్నా, ఆచరణలో న్యాయ వ్యవస్థకు ఇది మార్గనిర్దేశం. నన్నయ శిక్షా విధానాలపై వివరణ ఇచ్చాడు. అన్యాయ చర్యలకు తగిన శిక్ష విధించటం ద్వారా సమాజంలో ధర్మ స్థాపన జరుగుతుంది.

ద్రుపద రాజపుత్రికి దుశ్శాసనుడు చేసిన అవమానాన్ని చూచి భీముడు కళ్ళెర్రజేశాడు. పళ్ళు కొరుకుతూ, భయంకర ముఖంతో యముడిలా అందరూ వినేటట్లు ఇలా ప్రతిజ్ఞ చేశాడు -

॥మ॥ కురువృద్ధుల్ గురువృద్ధబాంధవులనేకుల్ సూచుచుండన్ మదో
ద్ధురుఁడై ద్రౌపది నిట్లు సేసిన ఖలున్ దుశ్శాసనున్ లోక భీ
కరలీలన్ వధియించి తద్విపుల వక్షశ్శైల రక్తౌఘ ని
ర్ఘర ముర్వీపతి సూచుచుండ నని నాస్వాదింతు నుగ్రాకృతిన్.

(సభాపర్వము - ద్వితీయాశ్వాసము,
పద్యం : 233, పుట : 243)

కురువంశపు పెద్దలు, గురువులు, వృద్ధులు, బంధువులు అందరూ చూస్తుండగా పొగరెక్కి, చెలరేగి, ద్రౌపదిని ఈ విధంగా చేసిన దుశ్శాసనుణ్ణి రాజైన దుర్యోధనుడు చూస్తుండగానే యుద్ధంలో లోకభయంకరమైన రీతిలో వధిస్తానన్నాడు. అతడి విశాల వక్షస్థలమనే పర్వతంలోని రక్తప్రవాహమనే సెలయేటిని భయంకరాకారం ధరించి తాగుతాను అని భీముడు అనటం భావి భారత కురుక్షేత్ర సంగ్రామ సూచకం. దుశ్శాసనుడి నేరానికి భీముడు విధించిన 'శిక్ష' ఇది. భీముడి ప్రతిజ్ఞ నెరవేరడానికి పట్టిన కాలం దాదాపు 14 సంవత్సరాలు. నేటికీ పోలీసులు నేర పరిశోధనలో నేరస్థుల విషయం తమ రిపోర్టులతో న్యాయస్థానాలకు నివేదిస్తే ఆ కేసులు తేలి నేరస్థులకు శిక్షపడటంలో సంవత్సరాలు గడుస్తున్నాయి. అది లోపం కాదు. విధి విధానాల వల్ల జరిగే కాలయాపన. నేరస్థుడు నేరం మర్చిపోయిన చాలా సంవత్సరాల తర్వాత 'శిక్ష'కు గురికావడం నేటికీ అపూర్వ విషయమేమీ కాదు. అందుకే నేడు ప్రభుత్వం సిట్, ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు లాంటివి ఏర్పాటు చేసి సత్వర నేర నిర్ధారణ, శిక్షా ప్రకటన చేస్తున్నాయి.

## నేటి న్యాయవ్యవస్థకు అన్వయాలు :

సభాపర్వం చూపించిన న్యాయవ్యవస్థ నేటి రాజ్యాంగ న్యాయవ్యవస్థకు కొన్ని బీజాలుగా చెప్పవచ్చు. ధర్మ పరిరక్షణ, మహిళా హక్కుల ప్రాధాన్యం, ప్రజాస్వామ్య విచారణల పద్ధతులు, రాజ్యాధికారుల బాధ్యతలు, శిక్షలు ధర్మవంతంగా ఉండాలనే తత్వం నేటి న్యాయవ్యవస్థ ఆధునిక చట్టాలపై ఆధారపడినప్పటికీ, దాని భావ

జాలానికి మూలాలుగా ఇలా సనాతన గ్రంథాల్లోని భావనలు ఉన్నాయి.

**ఉపసంహారం :**

నన్నయ రాసిన సభాపర్వం కేవలం సాహిత్యపరమైనది మాత్రమే కాదు; న్యాయ చరిత్రలో ఓ గొప్ప అధ్యాయం. న్యాయ ధర్మాలను సమగ్రంగా ప్రతిబింబించే ఒక మానవత్వ బోధ. ఇందులో ప్రతిఫలించిన న్యాయ భావనలు, ధర్మస్థాపనలు, విచారణ విధానాలు, శిక్షా సిద్ధాంతాలు, మహిళా పరిరక్షణ వంటి అంశాలు మన సమాజ నిర్మాణానికి పునాది వేశాయి.

ఈ రచన ఆధునిక న్యాయ వ్యవస్థకు దారి చూపించేదిగా నిలుస్తుంది. శాసనాన్ని అమలు చేయడం, అధికార బాధ్యతలు నిర్వర్తించడంలో శ్రద్ధ తీసుకోవడం, రాజ్యాధికారుల నిర్వీర్యతను ప్రశ్నించడంలో ధైర్యం కలిగించడం ఇవన్నీ ఈ సభాపర్వం వల్ల మనకు స్ఫూర్తిగా నిలుస్తాయి.

**ఆధార గ్రంథాలు :**


1. శ్రీమదాంధ్ర మహాభారతము - సభాపర్వము : నన్నయభట్టారకుడు
2. కవిత్రయ భారతం - రాజనీతి : నేతి అనంతరామశాస్త్రి
3. మహాభారతము విశ్వవిజ్ఞానకోశము : డా.మూలంపల్లి చంద్రశేఖర శర్మ


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# కరోనా నేపథ్యం - మాధ్యమాల తీరుతెన్నులు



- డా॥. కమ్ముల రవి గంగాధర శేషుకుమార్
తెలుగు లెక్చరర్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, పామర్రు, కృష్ణా జిల్లా.

**సంక్షిప్త పరిచయం :**

'వార్తయందు జగము వర్తిల్లుచున్నది'[1] అన్నది అక్షర సత్యం. ఆంధ్రమహాభారతంలో నారదమహర్షి చేత ఈ విషయాన్ని ప్రకటింపజేసిన ఆదికవి నన్నయ పాత్రికేయ రంగానికి ప్రాతఃస్మరణీయుడు. రాచరిక కాలం నుంచి రాకెట్ యుగం వరకూ ప్రజాపాలన ఆదర్శవంతంగా సాగేలా చేయడంలో ఆయా కాలాలకు అందుబాటులో ఉన్న సమాచార సాధనాలే కీలక పాత్ర వహించాయి. ఒకప్పుడు పక్షులు, జంతువులు, లేఖలు ప్రముఖపాత్ర వహిస్తే, నిన్న మొన్నటివరకూ రేడియోలు, వార్తాపత్రికలూ ఎనలేని సేవలందించాయి. గత రెండు దశాబ్దాలుగా 'ఎలక్ట్రానిక్ మీడియా' విజృంభణతో పలు వార్తా ఛానళ్ళు, ఎంటర్‌టైన్‌మెంటు ఛానళ్ళూ, ఇంటర్‌నెట్ సేవలూ ప్రపంచంలోని నలుమూలలకీ వ్యాప్తిచెందాయి. మొబైల్‌ఫోన్లు, సామాజిక మాధ్యమాల అభివృద్ధి ఫలితంగా మాధ్యమాలు సువిశాల ప్రపంచాన్ని ఒక 'కుగ్రామం'లా పరిగణించే స్థాయిలో అభివృద్ధి చెందాయి. మీడియాలో వ్యాపారధోరణి పెరిగిందన్న విమర్శలున్నప్పటికీ ప్రపంచ దేశాలన్నింటినీ నిద్రలేని రాత్రులతో, ప్రాణాలు అరచేతిలో పెట్టుకునేలా చేసిన మహమ్మారి 'కరోనా' విజృంభణ కాలంలో జనులందరినీ జాగృతపరచిన బలమైన వ్యవస్థల్లో 'మాధ్యమాల పాత్ర' విశేషమైనది. కరోనా నియంత్రణ లోనూ, నివారణలోనూ మాధ్యమాలు మానవాళికి మహోపకారం చేశాయనడం నిర్వివాదాంశంగా పేర్కొన వచ్చును.

**ముఖ్యాంశాలు (Key Words) :**

రాచరిక కాలం - రాకెట్‌యుగం - ఎలక్ట్రానిక్ మీడియా - ఇంటర్నెట్ సేవలు - కరోనా మహమ్మారి - కరోనా నియంత్రణ - కరోనా నివారణ - మానవాళికి మహోప కారం - ఆంధ్రమహాభారతం - లాక్‌డౌన్ - కేంద్ర ప్రభుత్వం - సోషల్ మీడియా - వ్యక్తిగత భాద్యత - సామాజిక భాద్యత - ప్రింట్ మీడియా - మాస్ మీడియా - శ్రీ నరేంద్రమోడీ - క్వారంటైన్ పీరియడ్ - మానవాళికి మహాముప్పు - మాస్కు - అవేర్‌నెస్ క్యాంపెయినింగ్ - ముందు వరుస యోధులు - ఐసియమ్ఆర్ - కరోనా వ్యాక్సిన్ - రేటింగులు - దుష్ఫలితాలు సొంత వైద్యం సరికాదు - కరోనాపై పోరు - సామాజిక దూరం - ప్రభుత్వ వైద్యశాలలు - వైద్యులు - ఆత్మస్థైర్యం - వార్తాపత్రికలు మీడియా ఛానళ్ళు - కృషి - శ్లాఘనీయం.

'పత్రికొక్కటున్న పదివేలసైన్యము, పత్రికొక్కటున్న మిత్రకోటి'[2] అన్న నార్లవారి మాట కరోనా నియంత్రణ

సందర్భంలో నూటికి నూరుపాళ్ళూ నిజమయ్యింది. అమెరికా, చైనా లాంటి అగ్రరాజ్యాలు మొదలుకొని, భారత్, బంగ్లాదేశ్ లాంటి వర్ధమాన దేశాలు 'లాక్‌డౌన్' వ్యూహాన్ని విజయవంతంగా అమలు చేయాలనుకున్నప్పుడు విశ్వవ్యాప్తంగా సేవలందించిన వార్తా పత్రికలూ, మీడియా రంగంలో పలు మాధ్యమాలూ ఒక్కొక్కటీ పదివేల సైన్యంలానే కృషిచేశాయి. ఎప్పుడు, ఎక్కడ, ఏమి జరుగుతుందో తెలియని భయాందోళనల మధ్య గడిపిన ప్రతీ కుటుంబంలో 'కారుచీకట్లో కాంతి పుంజంలా', 'అవగాహన, నివారణ పట్ల జాగృతపరచిన మిత్రకోటి ప్రసారమాధ్యమాలేననడం అతిశయోక్తి కాదు. 2019 డిసెంబరు 1న చైనాలోని 'వుహాన్'లో మొట్టమొదట సారిగా గుర్తింపబడిన కరోనా వైరస్ 2020 డిసెంబరు నాటికి ప్రపంచంలోని 196 దేశాలకూ ప్రత్యక్షంగా, పరోక్షంగా వ్యాప్తి చెందింది. ఆధునిక చరిత్రలో అతిపెద్ద మహమ్మారిగా పరిగణింపబడిన 'స్పానిష్ ఫ్లూ' (1918-19) తరువాత అంతకుమించిన స్థాయిలో విళయతాండవం సృష్టించిన మహమ్మారి కోవిడ్ మాత్రమే. 2020లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 3% పైగా క్షీణించిందంటే కరోనా ప్రభావం ఎంత తీవ్రంగా ఉందో అంచనా వేయొచ్చు. [3]కరోనా రెండోసారి విజృంభణతో ప్రపంచ వాణిజ్యం 13% వరకూ పడిపోవడం విచారకరం. ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశంలో లాక్‌డౌన్, వైద్యసేవలు వ్యాక్సినేషన్, కరోనా నియంత్రణల వంటి విషయంలో మెరుగైన ఫలితాలనే సాధించింది. ఈ విషయంలో భారతదేశంలో మీడియా పాత్ర గణనీయమైనది.

ప్రపంచవ్యాప్తంగా సమస్తమానవాళినీ భయాందోళనలతో స్తంభింపజేసిన 'కరోనా మహమ్మారి' నియంత్రణ విషయంలో మీడియా కీలకమైన పాత్ర పోషించింది. వివిధ దేశాలలో 'లాక్‌డౌన్' నుంచి 'అన్‌లాక్' పరిస్థితుల వరకూ ముందస్తు అవగాహన, నివారణల విషయంలో అవసరమైన జాగ్రత్తల గురించి ప్రజలందరినీ జాగృత పరచడంలో చాలావరకూ విజయం సాధించింది. మన దేశంలో కరోనాను ఎదుర్కొనేందుకు కేంద్రప్రభుత్వం భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడి గారి మార్గదర్శకత్వంలో దేశవ్యాప్తంగా చేపట్టిన 'అవగాహనా కార్యక్రమాలలో ముఖ్యంగా చెప్పదగినది స్వచ్ఛంద జనతా కర్ఫ్యూ. ఈ కర్ఫ్యూ పాటించిన అనంతరం చప్పట్లు కొట్టి ఫ్రంట్ వారియర్స్‌కి సంఘీభావం తెలియజేసే బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం గావించడంలో మాధ్యమాల కృషి ప్రశంసనీయం. ప్రపంచంలోనే అత్యధికమంది ప్రజలు, ఏకకాలంలో, స్వచ్ఛందంగా పాల్గొని సమైక్యంగా సంఘీభావం ప్రకటించిన కార్యక్రమంగా నిలిచింది. దేశవ్యాప్తంగా కరెంటు లైట్లు అర్పివేసి, దీపాలు వెలిగించే కార్యక్రమం కూడా మీడియా కల్పించిన అవగాహనతోనే విజయవంతంగా నిర్వహించబడింది. అయితే ఇదే సందర్భంలో కోవిడ్-19 కి సంబంధించి పలు ఊహాగానాలూ, ఫేక్ న్యూస్‌లు సోషల్‌మీడియాలో షేర్ కావడంతో ప్రభుత్వం అందుకు అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నించాల్సిన పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. సోషల్‌మీడియాను నియంత్రించేందుకు వ్యక్తిగత బాధ్యతను గుర్తెరిగి నడుచుకొనేలా ప్రజలకు తెలియజెప్పడంతో ప్రింట్, అండ్ మాస్ మీడియా కూడా బాధ్యతాయుతంగానే వ్యవహరించింది.

'మాస్కులు, శానిటైజర్'ల వ్యాపారం మూడు పువ్వులూ, ఆరుకాయలూ అన్నట్లుగా సాగిన కరోనా శకంలో అపోహలు, ఆందోళనల అధ్యాయం ప్రజల జీవనశైలిని సమూలంగా మార్చివేసింది. ఈ విషయంగా తెలుగు రాష్ట్రాల్లోని వార్తాపత్రికలను పరిశీలిస్తే, కరోనా కాలంలో వీటిపాత్ర కీలకమైనది. లాక్‌డౌన్ కారణంగా ఒకవైపు సర్క్యులేషన్ తగ్గిపోతున్నా, కరోనా నిర్మూలనలో శక్తివేరకు ప్రయత్నించాయి. 2020 మార్చి 24న 'ఆంధ్రప్రభ' పత్రికలో వచ్చిన 'సవాలే - అయినా ఓడించదగలం' వంటి శీర్షికలు, కథనాలు తెలుగు ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపే ప్రయత్నం చేశాయి. లాక్‌డౌన్ ప్రకటన అనంతరం ఇతరదేశాలనుంచి, రాష్ట్రాలనుంచి వలస వెళ్ళిన ప్రజల గురించిన కథనాలు వివాదాస్పదమయ్యాయి. వైద్యపరీక్షల అనంతరం క్వారంటైన్‌కు తరలించే నేపథ్యంలో జరిగిన ఇబ్బందులు, సందేహాల సందిగ్ధతలలో ఈనాడు, సాక్షి వంటి పత్రికలు అవసరమైన

సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేశాయి. ఈ సందర్భంలో 21-05-2020 తేదీన 'ప్రవాసీయోత్సాహం' అనే శీర్షికతో ఆంధ్రజ్యోతి కథనాన్ని అందించింది. 2020 సెప్టెంబరు 17 తేదీన "అధిగమించాలెన్నో ప్రతి బంధకాలు" అనే శీర్షికతో ఈనాడు సంపాదకీయాల్లాంటివి చాలానే ఉన్నాయి. ఇంకా 'నిత్యావసర సరుకులు అందజేత' (17-02-2021 సాక్షి); 'అతిథి, అధ్యాపకుని కుటుంబానికి ఆపన్నహస్తం[4], 'కరోనా వేళలో ఆహార నియమాలు' వంటి స్థానిక వార్తలు కూడా ప్రజల్లో కరోనా బాధితులకు, ఇతరులకు స్వచ్ఛంద సహాయ, సహకారాలు అందించేలా తోడ్పడ్డాయి. కరోనా విళయ తాండవం, మానవాళికి మహా ముప్పు వంటి శీర్షికలు, కథనాలు వందల్లో, వేలల్లో ప్రచురితమయ్యాయి. సామాన్య ప్రజల్లో ఒకింత భయాందోళనలను పెంచినా, అంతిమంగా ప్రజల్లో కరోనా పట్ల పరిపూర్ణ అవగాహన పెంపొందించేందుకు, తద్వారా కరోనా వ్యాప్తిని తగ్గించి, క్రమంగా నియంత్రించేందుకు వార్తాపత్రికలు దోహదపడ్డాయి.

తెలుగు రాష్ట్రాలలోని పలు వార్తాఛానెళ్ళు కరోనాకి సంబంధించిన జాగ్రత్తలు, సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేయడంలో చురుకైన పాత్ర పోషించాయి. అయితే ఈ విషయంలో కొద్దిఛానెళ్ళు ప్రసారం చేసిన కథనాలలో కొన్ని ప్రజలను వాస్తవానికి మించి అనవసర భయాందోళనలకు గురిచేశాయన్న విమర్శలున్నాయి. 'కరోనా' పేరుతో నిపుణులతో పాటు కొద్దిపాటి పరిజ్ఞానం గల వారితో డిబేట్‌లు, లైవ్‌షోలూ, ఇంటర్వ్యూలు మొదలగునవి సామాన్యప్రజల్లో సందేహాలను పెంచాయి. గందరగోళపరిచాయి. 'ఆరు' నంబరుతో గల ఛానెల్ 'దేశాభివృద్ధిపై కరోనా ప్రభావం', 'దేశంలో కరోనా కేసులు ఆగేనా?' వంటి టైటిళ్ళతో కథనాలను ప్రసారం చేస్తే, 'ఇండియా ఊపిరి పీల్చుకో' 'వైరస్ కాదు భయమే చంపేస్తోందా?' వంటి కథనాలను పది సంఖ్య గల ఛానెల్ ప్రసారం చేసింది. ఇక తొమ్మిది సంఖ్యతో గల టివి ఛానెల్‌ని పరిశీలిస్తే 'మహానగరాలపై కరోనా భూతం', 'కరోనా ఉగ్రరూపం', 'కోరలు చాస్తున్న కరోనా మహమ్మారి', 'కరోనా మరణమృదంగం' కంగారు పెంచే టైటిళ్ళతో కథనాలు ప్రసారం చేసింది. అత్యధిక రేటింగ్, ఆదరాభిమానాలు పొందుతున్న సదరు ఛానెల్ ఇలాంటి అదిరిపడే టైటిళ్ళతో కథనాలు అందించడం గమనార్హం. ఇక ఆధ్యాత్మిక ఛానెల్‌తో చక్కని కార్యక్రమాలు అందించే ప్రముఖ ఛానెల్ మాత్రం కరోనా బ్రేకింగ్ న్యూస్ దగ్గర నుంచి సెన్సేషనల్‌గా భావించిన ప్రతీ సంఘటననూ ప్రసారం చేసే సందర్భంలో వినిపించే, చూస్తున్నవారి గుండె గుభేల్ మనే లాంటి పెద్దపెద్ద సౌండ్‌లతో ప్రసారం చేయడం ముదావహం. అయితే ఈ కథనాలూ, టైటిళ్ళు, సౌండ్లు మాటెలా ఉన్నా ఇవి చేసిన 'అవేర్‌నెస్ కాంపెయినింగు' మాత్రం ప్రజలకు దిక్సూచిలా పని చేసిందన్నది వాస్తవం.

"ముందు వరుస యోధులకు రక్షణేదీ?"[5] అన్న శీర్షికతో కూడిన వ్యాసంలో వైరస్‌పై సమరంలో వైద్యులకు ముప్పు' గురించిన కథనం ఆలోచింప చేసింది. 'కమ్ముకొస్తున్న కరోనా', 'కరోనా అపోహలు - వాస్తవాలు' వంటి కథనాలతోపాటు "కరోనా టైంలో ఏం తింటున్నారు?"[6] అంటూ ప్రజల ఆహారపు అలవాట్లు, అభిరుచులపై ఐసియమ్ఆర్-యన్ఐయస్ వారు సంయుక్తంగా జరిపిన ఆన్‌లైన సర్వే కూడా సమగ్రంగా జరగడంలో అప్పటి 'సోషల్ మీడియా' సహకారంతోనే సాధ్యపడింది.

'కోవిడ్-19' విజృంభించిన 2020, 2021 సంవత్సరాల తర్వాత కూడా కోవిడ్ మళ్ళీ విస్తరించనుందనే వార్తలు, 2022లో కూడా చోటుచేసుకున్నాయి. ఐతే కేసుల సంఖ్యతోపాటు, తీవ్రత కూడా తగ్గిందనే మీడియా కథనాల ద్వారా ప్రజల్లో అనవసర భయాందోళనలు పెరగలేదనే చెప్పాలి. కరోనా వ్యాప్తి తగ్గినా, కరోనా వ్యాక్సిన్, కరోనా మందుల వలన ఏర్పడిన దుష్ఫలితాలను మీడియా ప్రముఖంగానే ప్రచురించింది. ప్రాణభయంతో ఆపద్ధర్మం వినియోగింపబడిన కరోనా వ్యాక్సిన్, మందుల సప్రమాణతను, పరీక్షాకాలాన్ని, అనుమతించిన విధానాలపైన కూడా వాస్తవిక కోణంలో కథనాలను ప్రచురించింది. "అయితే కోవిడ్ తదనంతరం తలెత్తే నీరసం, నిస్సత్తువ లాంటి ఇబ్బందులను మల్టీవిటమిన్,

బికాంప్లెక్స్ సప్లిమెంట్లతో ఎవరికి వారు భర్తీ చేసుకోవడం సరికాదంటున్నారు వైద్యులు. సొంత వైద్యంలో కొంతచేటు దాగి ఉంటుందని హెచ్చరిస్తున్నారు వైద్యులు"[7] - మొదలగు కథనాలు ప్రజల్లో అవగాహనను పెంచేందుకు సైతం కరోనాకు సంబంధించిన మందులు దిగుమతి లోనూ, త్వరితగతిన టీకాలు తయారీలేనూ భారతదేశం గురుతర బాధ్యతను నిర్వహించిందంటూ "కరోనాపై పోరులో భారత్ ముందంజలో ఉంది[8] అని విదేశీ పత్రికలు సైతం కొనియాడటం గమనార్హం.

**ముగింపు :**

'కోవిడ్-19' నివారణ నియంత్రణలో ప్రభుత్వ విధానా లకు, కార్యాచరణ ప్రణాళికలకు అనుగుణంగా సమాచార మాధ్యమాలు శక్తిమేరకు కృషిచేశాయి. వార్తాపత్రికలు, టీవీ ఛానల్స్ కన్నా అధికశాతం ప్రజానీకంలో సోషల్ మీడియా వినియోగం ప్రభావం అధికంగా ఉండటం వలన ప్రజల్లో కోవిడ్ పట్ల అవగాహనతోపాటు, ముందు జాగ్రత్తలూ పెరిగాయి. సామాజిక దూరం, వలసలు, మాస్కులు, శానిటైజర్లు, వాక్సినేషన్ మొదలగు విషయాల్లో ప్రజలు, ప్రభుత్వం కలసికట్టుగా సమన్వయంతో పనిచేసేందుకు వీలు కలిగింది. ప్రయివేటు వైద్యశాలల కన్నా ప్రభుత్వ వైద్యశాలలు, వైద్యులు, ప్రభుత్వ యంత్రాంగం ప్రాణా లకు తెగించి, వైద్యసేవలను సమర్థవంతంగా అందించ గలిగేందుకు తగిన సానుకూల వాతావరణాన్ని నెల కొల్పడంలో వార్తాపత్రికలూ ఇతర మీడియా సంస్థలూ చేసిన కృషి శ్లాఘనీయం. ఎక్కడో కొన్ని చోట్ల, కొన్ని సందర్భాల్లో చోటుచేసుకున్న ఎలక్ట్రానిక్ సోషల్ మీడియా కథనాల వలన ప్రజల మానసిక ఆరోగ్యం ఆత్మస్థైర్యం కొద్దిమేరకు ప్రభావితం అయ్యిందన్నది కూడా కాదనలేని సత్యం. అయితే కోవిడ్ లాంటి అత్యంత భయంకరమైన ప్రాణాంతకమైన మహమ్మారి (Pandemic) నివారణలో అవసరమైన సమాచార ప్రసార, ప్రచారాలలో వేగం, వాస్తవికతలు చాలా కీలకం. సత్వర సమాచారాన్ని సక్రమ రీతిలో సమగ్రంగా అందించి, కరోనా మహమ్మారి నుంచి సమస్త మానవాళినీ రక్షించే సదాశయంతో వార్తాపత్రికలు, టీవీ ఛానళ్ళూ, ఇతర మీడియా వ్యవస్థలు చేసిన కృషి శ్లాఘనీయం.

**ఆధార గ్రంథాలు :**


1. మహాభారతం - సభాపర్వం - నన్నయ
2. 'నార్లవారిమాట' - నార్ల వెంకటేశ్వరరావు
3. కేంద్ర; రాష్ట్ర ప్రభుత్వాల నివేదికలు
4. ఈనాడు, సాక్షి మొదలగు వార్తా పత్రికలు
5. పలు వార్తా ఛానళ్ళు - కథనాలు
6. ఎలక్ట్రానిక్ మీడియా
7. యూట్యూబ్ వంటి సోషల్ మీడియా వేదికలు
8. IMF రిపోర్టు - 2020
9. ఇండియా టుడే (2020-2021) సంచికలు


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# విహారి కథల్లో పాఠకులకిచ్చిన సందేశాలు



- బి. సీతారామమూర్తి
పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, రాజధాని కళాశాల, చెన్నై, తమిళనాడు.

## సంగ్రహ పరిచయం :

నేటి కాపలు మేటి కథకుల్లో విహారి (జె.ఎస్. మూర్తి) అగ్రగణ్యుడు. వీరు ఇప్పటివరకు నాలుగు వందల కథలకు పైగా రచించి, పెక్కు సంపుటాల్లో ప్రచురించారు. ప్రముఖ కథకుడు శ్రీ బి.ఎస్. రాములు గారి మాటల్లో 'విహారి గారి కథలు ఆధునిక సామాజిక జీవిత పరిణామాలకు ఒక చారిత్రక విశ్లేషణ, ఒక వ్యాఖ్యానం. ఒక చారిత్రక డాక్యుమెంట్. సులభశైలిలో రాసినట్టు కనబడే సాంద్రత, గాఢత, వస్తు శిల్ప నైపుణ్యం, నైతిక విలువలు, ఉదాత్త సంస్కృతి విహారి కథల్లోనే చూడగలం. తెలుగు సాహిత్యంలో మంచి కథలు పాఠకుల్ని ఆలోచింపజేస్తూ, సామాజిక ప్రయోజనానికి, చైతన్యానికి దోహదం చేస్తూ, ఉత్తమ సందేశాల్ని అందించాలి. నా పరిశోధనా వ్యాసానికి ఉన్న పరిమితుల దృష్ట్యా విహారి కథల్లోని కొన్ని సందేశాలను వివరిస్తాను, విశ్లేషిస్తాను.

## ముఖ్యాంశాలు :

గృహహింస, మహిళా సాధికారిత, మధ్య తరగతి మందభాగ్యుడు, ఆర్థిక ఇబ్బందులు, దీనగాథ, మానవత్వం, వేదాంతం, శ్మశాన వైరాగ్యపు మాటలు, శూన్యహస్తం.

'వ్యూహం' కథా సంపుటిలోని 'వ్యూహం' కథళో మాలతి రెండవ సంవత్సరం ఇంటర్ విద్యార్థిని, తల్లిదండ్రులతో ఒక అపార్టుమెంటులో నివసిస్తూ ఉంటుంది. ఎదుటి ఫ్లాట్‌లో నారాయణ అనే ప్రభుత్వోద్యోగి రోజూ తాగి వచ్చి ఇంట్లో భార్య సరస్వతిని తిడుతూ  కొడుతూ గొడవ చేస్తూ ఉంటాడు. క్రమంగా అతని రచ్చ కారిడార్లోకి పాకింది. తన చదువుకి ఇబ్బంది కలగడంతో ఓనర్స్ అసోసియేషన్ పెద్దలతో మీరు అతడిని నియంత్రించకుంటే పోలీసు కేంద్రంలో న్యూసెన్స్ కేసు వేయవలసి వస్తుందని చెబుతుంది. భార్యని కొడుతూ హింస్తూ ఉంటే చూస్తూ ఎలా ఉండగలం అని వారిని ప్రశ్నిస్తుంది. చిన్నపిల్ల మాలతి పాత్ర ద్వారా 'విహారి' గృహహింస చట్టవిరుద్ధం, మహిళా సాధికారత అవసరం ఉన్న సందేశాలు అందించారు.

'విహారి కథలు' కథా సంపుటిలోని 'ఇల్లు ఒక చేదు మాత్ర' కథలో రామ్మూర్తి మధ్య తరగతి మందభాగ్యుడు. రియల్ ఎస్టేట్ టైకూన్ చిట్టిబాబు నగరంలో రిజార్టులు, అపార్ట్‌మెంట్ కాంప్లెక్సులూ కట్టాడు. ఎన్నో ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. రామ్మూర్తి తన స్థలాన్ని ఇచ్చి ( ఒక ప్రాజెక్టు కోసం 12 ఏళ్ల క్రితం పది లక్షలకి ఒప్పందంతో

ఏభై వేల రూపాయలు అడ్వాన్సు తీసుకున్నాడు. కారణాంతరాల వల్ల ప్రాజెక్టు ఆగిపోయింది గనుక ఇస్తానన్న డబ్బులు ఇవ్వలేను అన్నాడు చిట్టిబాబు. రామ్మూర్తి కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. కొడుకుని సైతం కాలేజీలో చేర్పించలేక పోవడంతో వారు నిరాశతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఎన్నిసార్లు ప్రయత్నించినా చిట్టిబాబు దొరకడం లేదు. ఒకరోజు - ఏదో ఒకటి తేల్చుకోవాలని వాళ్లింటికి వెళ్తాడు. చిట్టిబాబు భార్య పార్వతి, అత్తగారు సుశీలమ్మలతో తాను పన్నెండేళ్లగా అనుభవిస్తున్న దీనాతి దీనగాథని విన్పిస్తాడు. పార్వతి తన అశక్తత చెబుతూనే - మీరు మరొక్కసారి ఇక్కడికి రండని చెప్పి పంపేస్తుంది. ఇక్కడ మానవత్వం అంకురించి చిగురువేసిందనన సంగతి తర్వాత తెలుస్తుంది. ఆమె చెప్పినరోజు రామ్మూర్తి చిట్టిబాబు ఇంట్లో పార్వతిని కలుస్తాడు. ఆశ్చర్యంగా పార్వతి రామ్మూర్తికి పది లక్షల నగదు ఇస్తుంది. పార్వతి తల్లి సుశీలమ్మ చెబుతుంది - 'నేనిచ్చిన నగల్ని తెగనమ్మి ఈ డబ్బులు నీకిస్తోంది'. ఇంతలో గదిలోంచి మూలుగు విన్పిస్తుంది. లోనికి చూస్తే ఇరవై ఏళ్ల యువతి వికృతా కారంలో మాంసం ముద్దలా నేలపై పడి ఉంటుంది. పార్వతి అన్నది - "ఏనాడు చేసిన పాప ఫలమో ఎవరి శాప ప్రభావమో, కట్టి కుదుపుతోంది. అనుభవిస్తున్నాము". ఈ కథలో పార్వతి, సుశీలమ్మల మానవతా దృక్పథం ప్రశంసనీయం. తన భర్త చేసిన అన్యాయానికి ప్రాయశ్చిత్తంగా రామ్మూర్తికి డబ్బులు తిరిగి ఇవ్వడం పాఠ కుల గుండెల్ని చలింపజేసిన ఊహాతీతమైన సంఘటన. 'విహారి' ఈ కథలో 'మానవుల్లో మానవత్వం ఉండాలి', 'మనుష్యులు చేసిన పాపాలకు, అన్యాయాలకి, తాము ఈ జన్మలోనే ఫలితం అనుభవిస్తారు' అన్న సందేశాల్ని అందించారు.

'మాయతెర' కథా సంపుటిలోని 'బలీయం' మధ్య తరగతి మందభాగ్యులకు సంబంధించిన కథ. రంగనాథం - శాంతలకు ఇద్దరు కొడుకులు, సురేశ్ పూణేలో, నరేష్ చెన్నైలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు. నాలుగు రోజుల క్రితం రంగనాథంకి షుగర్ తగ్గిపోయి బాత్‌రూమ్ దగ్గర పడిపోతే, డాక్టర్ వచ్చి చూసి మందులిస్తే సర్దుకుంది. ఇంట్లో విశ్రాంతిగా పడుకొని ఉండగా సెల్‌ఫోన్‌లో మెజేజ్ వచ్చింది. విషయం - చిరకాల మిత్రుడు శివరాం 'చెన్నై నుండి శనివారం ఉదయం మీ ఇంటికి వస్తున్నాను, రెండు రోజులు నీతో గడుపుతాను'. శివరాం ఇరవై ఏళ్ల క్రితం రంగనాథంతో కలిసి బెంగుళూరులో పనిచేశాడు. పక్క క్వార్టర్స్‌లోనే భార్య భవానీ, ఇద్దరు ఆడపిల్లలతో ఉండేవాడు. ఆర్థిక ఇబ్బందుల్లో రంగనాథం వద్ద చే బదుళ్ళు తీసుకునేవాడు. అతడే తల్లి, చెల్లెళ్ల బాధ్యత తీసుకున్నాడు. భవానీ కిది ఇష్టం లేదు. మూడో కాన్పుకి పుట్టింటికి వెళ్ళి, 'మీ తల్లి, చెల్లెళ్ల బాధ్యత వదిలించుకునే వరకు' తిరిగి మీ దగ్గరికి రానంది, తన సహాయం కోసం శివరాం తల్లీ చెల్లెళ్లని చెన్నైకి పిలిపించుకున్నాడు. రంగనాథం, కాంత - శివరాంకి మళ్ళీ డబ్బు అవసరం వచ్చిందేమోనని అనుకున్నారు. ఈ కథలో వేదాంతం, శ్మశాన వైరాగ్యపు మాటలు చాలా చోట్ల విన్పిస్తాయి. రంగనాథంకి - 'శివరాం తన మానసిక బాధల నుండి పారిపోతున్నాడన్నట్లనిపించింది', 'ఎవరికి ఎవరూ అర్థం కాని జీవితానికి పరమార్థమేమిటో తెలుసుకోలేని వెతుకులాట కదూ?' 'ఏ సంఘటనకి ఏది కారణమో కూడా అర్థంకానేకాదు అనే జ్ఞానోదయమౌతోంది'. చెప్పినట్లే శివరాం శనివారం ఉదయం వచ్చి చెప్పాడు. - 'ఏమి లేదు, నా పాత మిత్రుల్ని కలిసిపోదామని వచ్చాను, నీతో మొదలు పెడుతున్నాను'. భోజనం చేశాక బయటకి వెళ్తూ, రాత్ర భోజనానికి రానని చెప్పి వెళ్ళిపోయాడు. శివరాం రాత్రి తిరిగివచ్చాక కుటుంబ విషయాలు మాట్లాడుతూ, తన భార్య బలవంతంగా విడాకులు తీసుకుందని చెప్పాడు. రాత్రి అందరూ పడుకున్నారు. మర్నాడు తెల్ల వారింది. కానీ రంగనాథం లేవలేదు! 'మాస్సివ్ హార్ట్ ఎటాక్'తో నిద్రలోనే ప్రాణాలు పోయాయని డాక్టర్ చెప్పాడు. మిత్రుడిని చూడ్డానికి వచ్చిన శివరాంకి - అతడి అంత్యక్రియలు చూడవలసి వచ్చిందన్న బాధ! కథకుడు ఆఖరి వరకూ సస్పెన్స్‌లో ఉంచిన రహస్యం - శివరాంకి కాన్సర్ వ్యాధి ఆఖరి స్టేజ్‌లో ఉంది, ఇంకో రెండు నెలలే జీవిస్తాన్నడన్నారట! అందుకే తన పాత స్నేహితుల్ని కలిసి

వద్దామని హైదరాబాద్‌లో మిత్రుడి దగ్గరికి వచ్చాడు. మర్నాడే రంగనాథం స్వర్గానికి వెళ్ళిపోయాడు! విహారి ఈ కథలో పాఠకులకిచ్చిన సందేశాలు - 'నేటికి రేపాక తీరని ప్రశ్నే', 'విధి బలీయం'.

'కూకటి' కథా సంపుటిలోని 'ఇదే నిజం' కథ కూడా మధ్య తరగతి మందభాగ్యుల ఇక్కట్లకు సంబంధించినదే. స్వామి కొడుకు 'ప్రభు' ఇంటర్మీడియట్ కాగానే సి.ఏ ఎంట్రన్స్ పాసయాడు. ఇక బీ.కామ్., సి.ఏ. కోచింగ్‌లో చేరాలంటే కనీసం ఏభై వేలు కావాలి. స్వామి క్లాత్‌షాప్‌లో గుమస్తా. సంపాదన తక్కువ గనుక 'ప్రభు' చదువు సమస్యగా మారింది. దగ్గరి బంధువుల సహాయం అడుగుదామని నిశ్చయించుకున్నాడు. స్వామి భార్య రుక్మిణి 'భగవద్గీతను జీర్ణించుకుని పుట్టినట్లు' మాట్లాడు తుంది. - 'కానియ్యండి, కానున్నది కాక మానదు'. హైదరాబాదులో ఉన్న అక్క వసంత, బావ వెంకటేశం దగ్గర ఉండి, కోటీశ్వరులైన ముగ్గురు మేనమామల్ని కలుద్దామని అనుకుంటాడు. బావ వెంకటేశంది కూడా బొటాబొటీ సంసారమే. బావకి, అక్కకి తన సమస్యని చెప్పి, హైదరాబాదులోనే ఉన్న ముగ్గురు మేనమామల సహాయం అడుగుతానని చెప్తాడు. వెంకటేశం కొడుకులు ప్రకాశం, సత్యంకూడా ఆ మాటలు విన్నారు. వాళ్ళన్నారు. - 'పెళ్ళిళ్ళకి, ఫంక్షన్లకీ మనల్ని పిలవరు... వాళ్ళేం సహాయం చేసాౖరా? అయినా వచ్చావ్‌గా, చూసిరా'. స్వామి మొదట బంజారా హిల్స్‌లో ఉన్న విశ్వనాథం ఇంటికి వెళ్తాడు. ఆ భవనానికి ఇరవై మెట్లున్న బేస్మెంట్, అటూ ఇటూ పెద్ద నగిషీల స్తంభాలున్నాయి. వాచ్‌మెన్‌కి తన వివరాలు చెప్పగా వరండాలో కూర్చోపెట్టి, తిరిగొచ్చి, 'హాల్లోకి రమ్మన్నారు' అని చూపించాడు. మేనత్త రాణి గారి హోదాలో పలకరించింది - 'మామయ్య పూజ ఇప్పుడే అయింది, వస్తున్నారు'. విశ్వనాథం వచ్చి 'ఏరా, అంతా బాగున్నారా? ఏవిటీ విశేషాలు?' అనడిగారు. స్వామి తానొచ్చిన కారణం చెప్పాడు. 'గుడ్. మనవాళ్లలో ఒక సి.ఏ. రావటం సంతోషమే. చదివిందు' తర్వాత భార్య తెచ్చి ఇచ్చి కవర్ స్వామిజీ అందిస్తూ... 'జాగ్రత్తగా కొడుకునో దారికి చేర్చు' అని సలహా ఇచ్చి పంపాడు. తెరచి చూస్తే అందులో నాలుగు ఐదొందలు నోట్లు! తర్వాత బేగంపేటలోని మేనమామ సుబ్బన్న ఇంటికెళ్లాడు. అత్తమ్మ 'రాక రాక వచ్చావు, భోజనం చేసి వెళ్ళు' అంటూ స్వామికి భోజనం పెట్టించింది. తన సమస్య చెబితే సుబ్బన్న శూన్యహస్తం చూపించాడు! ఆఖరి మేనమామ రామదాసు షాపుకెళ్ళాడు స్వామి. ధన సహాయం కోరగా, నా దగ్గర ఏముంది? అంటూ 'అర్ధ టీ' ఇప్పించి బయటకి నడిపించాడు. స్వామి ఇంటికి తిరిగి రాగానే వసంతక్క మజ్జిగ ఇచ్చి సేద దీర్చింది. ఆమెకీ జరిగిందంతా చెప్పాడు. నిద్రలో పడిపోయి రాత్రి ఎనిమిదింటికి లేచాడు. తొమ్మిదిన్నర బస్సుకి వెళ్ళాలి. అక్క వసంత టిఫిన్, పాలు ఇచ్చింది. బయలుదేరబోతుంటే - అక్క కొడుకు సత్యం క్లాత్ సంచీ స్వామి చేతిలో వుంచుతూ 'ఇది ఏభై వేలు. నాన్న ఇమ్మన్నారు. మీ మామయ్యలు రెస్పాన్స్ నాకు తెలుసులెమ్మని చెప్పమన్నారు' అన్నాడు. కథ క్లయిమాక్స్‌లో - స్వామి భార్య రుక్మిణీ 'కానున్నది కాక మానదు' అంటున్నట్టనిపించింది. ఈ కథలో స్వామి, వెంకటేశం, సత్యం పాత్రల ద్వారా విహారి అందించిన సందేశం - 'సహాయాలు అర్థించడానికి కూడా సమానత్వం ఉండాలి!'

## వ్యాస ప్రయోజనం :

'విహారి' కథలు మధ్య తరగతి మనుష్యుల్లోని మానవత్వం, మానవ సేవాభిలాష, సంఘటనలు, సమస్యలు, వాటి పరిష్కారాలు - ఉత్తమ కథాకథనంతో, ఆత్మీయ సంభాషణలతో, శిల్ప చాతుర్యంతో, చక్కని ముగింపులతో, సార్థకమైన కథా శీర్షికలతో పాఠకుల్ని ఆనంద సాగరంలో విహరింపజేస్తాయి. తన కథళ ద్వారా 'విహారి' ఉత్తమ సందేశాలు అందించారు. ఈ వ్యాసంలో చర్చించిన ఉత్తమ కథానికా లక్షణాలు ఆధునిక కథా రచయితలకు మార్గదర్శనం చేస్తాయని, ఉత్తమమైన కథానికల రచనకు దోహదపడగలవని నా అభిప్రాయం, ఆకాంక్ష.

## ముగింపు :

వ్యూహం కథానికలో - చిన్నపిల్ల మాలతి పాత్ర ద్వారా 'విహారి' - 'గృహహింస గర్హణీయం, మహిళా సాధికారత అవసరం' అన్న స్ఫూర్తిదాయకమైన సందేశాలు అందిం

చాడు. 'ఇల్లు ఒక చేదు మాత్ర' కథలో పార్వతి, సుశీలమ్మల పాత్ర ద్వారా - 'జీవితంలో మానవతా దృక్పథం ముఖ్యమని', 'మనుష్యులు తాము చేసిన పాపాలకు, అన్యాయాలకి, ఈ జన్మలోనే ఫలితం అనుభవిస్తారు' అన్న సందేశాల్ని అందించారు. 'నేటికీ రేపాక తీరని ప్రశ్నే', 'విధి బలీయం'. ఇదే నిజం కథలో సత్యం, స్వామి, రుక్మిణీ పాత్రల ద్వారా విహారి అందించిన సందేశాలు - 'సహాయాలు అర్థించడానికి కూడా సమానత్వం కావాలి!', 'కానున్నది కాక మానదు'. నేటి మేటి కథకుడు 'విహారి' కలం ద్వారా ఇంకా ఎన్నో మంచి కథలు వస్తాయని ఆకాంక్షిస్తూ, వారికి అభినందనలు తెలుపుతున్నాను.

**ఆధార గ్రంథాలు :**


1. రాములు, బి.ఎస్ విహారి 'కూకటి' కథా సంపుటి, ప్రచురణ, జె.ఎస్.మూర్తి, కోకాపేట, హైదరాబాదు, 2007, మొత్తం పుటలు : 122, 'మహా రచయిత, మహాకవి విహారి', పు. 7-8.
2. విహారి, 'వ్యూహం' కథా సంపుటి, ప్రచురణ, జె.ఎస్. మూర్తి, కోకాపేట, హైదరాబాదు, 2023, మొత్తం పుటలు : 170, వ్యూహం కథ పు. 5-12.
3. విహారి 'విహారి కథలు' కథా సంపుటి, ప్రచురణ, నవ చేతన పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 2016. మొత్తం పుటలు : 191, ఇల్లు ఒక చేదు మాత్ర కథ, పు. 34-40.
4. విహారి, 'మాయతెర' కథా సంపుటి, ప్రచురణ జె.ఎస్. మూర్తి, కోకాపేట, హైదరాబాదు, 2016, మొత్తం పుటలు : 120, బలీయం కథ, పు. 92-96.
5. విహారి, 'కూకటి' కథా సంపుటి, ప్రచురణ : జె.ఎస్. మూర్తి, కోకాపేట, హైదరాబాదు, 2017, మొత్తం పుటలు : 125, ఇదే నిజం కథ, పు. 40-42.
6. భావవీణ - మే 2025 సంపుటిలో ప్రచురించబడ్డ నా వ్యాసం 'విహారి కథల్లో స్త్రీ పాత్రల వైశిష్ట్యం'లోని కొన్ని వాక్యాలను 'భావవీణ' సంపాదకుని అనుమతితో ఈ వ్యాసంలో ఉటంకించాను. పు. 30-32.


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# కందుకూరి వీరేశలింగం రచనల్లో సామాజిక చైతన్యం



- కె. కృష్ణమూర్తి
తెలుగు, కాకతీయ విశ్వవిద్యాలయం, హన్మకొండ, తెలంగాణ.

## పరిచయం :

తెలుగు నవలా సాహిత్యానికి ఆద్యులు, ఆంధ్ర బహుజనోద్యమాలకు ఆరాధ్యులు అయిన కందుకూరి వీరేశలింగం పంతులు గారు (1848-1919) రచయితగా, ఆచార్యునిగా, సాంఘిక సంస్కర్తగా అజరామరు లయ్యారు. భారతీయ నవజాగరణ సమయంలో ప్రజలలో మేలిమిదిని పెంపొందించేందుకు రచనలే ఆయుధాలుగా తీర్చిదిద్దినవారు వీరే. 19వ శతాబ్దాంత సమాజంలో గుదిబండలుగా మారిన మూఢ నమ్మకాలు, కుల వివక్షతలు, స్త్రీలపై అమానుషాలపై ఉద్యమాన్ని రచనా రూపంలో నడిపించారు.

## స్త్రీ విద్యా సంకల్పం :

వీరేశలింగం రచనల ప్రధాన లక్ష్యం స్త్రీల చైతన్యం. 1873లో వెలువడిన "స్త్రీ విద్యా" అనే రచనలో స్త్రీలకు విద్యావసరం ఎంత అవసరమో వివరించారు. ఈ గ్రంథంలో వారు ఇలా పేర్కొన్నారు.

"అజ్ఞానములో మగ్గిన ఆడవారి జీవితాలు చీకటి గుహల వంటివి" విద్య అనే వెలుగు అందించకుండా చైతన్య జ్వాల రగులదు" (స్త్రీ విద్యా పుట. 12)

అలాగే 1876లో ప్రారంభించిన "వివేకవర్ధిని" మాస పత్రిక ద్వారా అనేక శతకాల నిద్రలో మగ్గిన ఆడవారిని మేల్కొలిపే ప్రయత్నం చేశారు.

## బాల్య వివాహ వ్యతిరేకత :

బాల్య వివాహం అనేది బాలికల జీవనాన్ని నాశనం చేసే వ్యవస్థగా వీరేశలింగం విశ్లేషించారు. ఆయన 1880లో రచించిన "బ్రహ్మ వివాహం" నాటకంలో బాల్య వివాహాల భయానక ఫలితాలను వ్యంగ్యంగా చిత్రించారు (బ్రహ్మ వివాహం, పుట. 45)

1910లో ప్రచురించిన ''అతిబాల్య వివాహం'' వ్యాసంలో బాలికలు సరైన వయస్సులో విద్యా పొందక, చిన్న వయస్సులో వివాహానికి గురై జీవితం ఎలా నాశనమవుతుందో ఉదాహరణలతో వివరించారు (పుట. 18).

## వితంతు పునర్వివాహ ఉద్యమం :

1881లో తొలి వితంతువు పునర్వివాహానికి శ్రీకారం చుట్టిన సామాజిక సంస్కర్త వీరేశలింగం. ఇది కేవలం కార్యాచరణ మాత్రమే కాక, ఆయన రచనల్లోనూ స్పష్టమైంది. "సతీహిత బోధిని" అనే వ్యాస సంకలనంలో వితంతు పునర్వివాహం చేయకపోవడం అనైతికమని, అమానుషమని రచించారు (సతీహిత బోధిని, పుట. 34)

## కుల వ్యూహంపై విరుచుకుపడిన ధైర్యపు వాక్యాలు :

కుల వ్యవస్థను బలంగా వ్యతిరేకించిన రచనలలో "తిర్యగ్విద్యావంతుల సభ" అనే నాటకం ప్రాధాన్యత కలిగింది. ఇందులో కులాల ఆధారంగా మానవులు అధమోత్తములు కాక, విద్య, నైతికత ఆధారంగా సమాజ అభివృద్ధి సాధ్యమని నాటకీయంగా చూపించారు (పుట. 56).

"వివేక దీపిక" వ్యాసాలో కుల ఆధిపత్యాన్ని పగలగొట్టే ప్రయత్నం కనిపిస్తుంది (పుట. 31).

సామాజిక వ్యంగ్య రచనల ద్వారా చైతన్య జ్వాల

"అభాగ్యోపాఖ్యానం" కథలో మూఢ నమ్మకాలు, డొల్లాచారాలను చమత్కారంగా ఆవిష్కరించారు. కథా నాయిక జీవితాన్ని అంధ విశ్వాసాలు ఎలా చెడగొట్టాయో చిత్రించారు (పుట. 89)

"సత్యరాజ పూర్వదేశ యాత్రలు" వంటి వ్యంగ్య రచనల్లో పురుషాధిక్య ధోరణిపై గంభీర విమర్శ కనిపిస్తుంది (పుట. 67)

## బ్రహ్మ సమాజ ప్రభావం :

బ్రహ్మ సమాజ సిద్ధాంతాలు వీరేశలింగంపై తీవ్రమైన ప్రభావం చూపాయి. 1887లో రాజమండ్రిలో బ్రహ్మ మందిరాన్ని స్థాపించడం ద్వారా వారు ధర్మబోధకునిగా మారారు. "స్వీయ చరిత్ర"లో ఈ సంగతులు వివరంగా చర్చించబడ్డాయి (పుట. 94, 118)

## వివాహ ధర్మంలో నైతికత :

"వివాహ ధర్మబోధిని" (1880) నాటకంలో వివాహ వ్యవస్థలో ఉన్న అసామాన్య విధానాలను గుర్తించి, హాస్యరసంతో మేళవించి సమాజాన్ని బోధించారు (పుట. 53)

## సత్య నిష్ఠ - నైతిక విలువల బోధన :

"సత్య హరిశ్చంద్ర" నాటకంలోని పాత్రల ద్వారా నిజాయితీ, ధర్మము వంటి విలువలపై శ్రద్ధను పెంపొందించారు (పుట. 73)

## పత్రికల ద్వారా విప్లవం :

వివేక వర్ధిని మాసపత్రిక (1876-1884) మరియు సత్యబోధిని (1905) వంటి పత్రికల ద్వారా వీరేశలింగం సామాజిక ఉద్యమాన్ని ప్రచురణ ద్వారా విస్తరించారు. వీటిలోని వ్యాసాలు ప్రజా చైతన్యానికి దోహదం చేశాయి (వివేకవర్ధిని : పుటలు వివిధ, సత్యబోధిని, పుట. 22, 41)

## ముగింపు :

వీరేశలింగం రచనల మూల ఉద్దేశ్యం "విద్య, నైతికత, సమానత్వం, పురోగతి". ఆయన రచనలు సమాజాన్ని మేల్కొలిపే ధ్వనులుగా మారాయి. ఆయన రచనల ప్రభావంతో అప్పటి సామాజిక సంస్కరణలు ఊపందుకున్నాయి. ఆయన రచనల విశ్లేషణ ఆధారంగా ఇది స్పష్టమౌతుంది. రచయిత ఓ సమాజ మార్గదర్శకుడైనా కావచ్చుని.

## ఆధార గ్రంథాలు :


1. కందుకూరి వీరేశలింగం స్వీయచరిత్ర - ఆంధ్ర గ్రంథమండలి, 1950.
2. స్త్రీ విద్య, విజయవాడ ప్రచురణలు 1873.
3. బ్రహ్మ వివాహం, హైదరాబాద్, తెలుగు యూనివర్శిటీ ప్రచురణలు, 1990.
4. వివేకవర్ధిని, మాసపత్రిక సంకలనం, భాగాలు.
5. తిర్యగ్విద్యావంతుల సభ, నవోదయ బుక్స్, 1890.
6. అభాగ్యోపాఖ్యానం, మధుర రచనలు, 1905.
7. సత్య హరిశ్చంద్ర, వెల్డన్ ప్రకాశన, 1886.
8. సత్యబోధిని, పత్రిక సంచికలు, 1905.
9. సతీహిత బోధిని, ముద్రణ సంచిక, రాజమండ్రి, 1883.


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# పండగ సాయన్న - వీర గాధ



- డా॥. పోతుల వెంకటేశ్వర్ రెడ్డి

వనపర్తి, తెలంగాణ.

ఐతిహ్యం, కథ, పురాణం ఈ మూడు గద్య కథనాలలో ప్రధానమైనవి. ఐతిహ్యాలు గేయరూపంలో ఉంటే వీర గాధలవుతాయి. తెలుగులో వీర గాధలకు ఉదాహరణగా కాటమరాజు కథ, బొబ్బిలి కథ, కాంభోజరాజు కథ, బాల నాగమ్మ కథ మొదలైనవి చెప్పవచ్చు. తెలుగులో వీర గాథల్ని గూర్చి సమగ్రంగా పరిశోధన చేసిన వారు డా॥. తంగిరాల వెంకట సుబ్బారావు. ఈ వీరగాథలు చరిత్రలో జరిగిన సంఘటనల ద్వారా వీర, పరాక్రమ, దాన ధార్మలు చేసిన మహాపురుషుల యొక్క కథలను గాయక భిక్షులు సంగీత వాద్యపరికరాలతో ఆలపిస్తూ జీవనం కొనసాగిస్తారు.

తెలంగాణ ప్రాంతంలో మహబూబ్‌నగర్ జిల్లా జానపదుల మనసులో స్తానం సంపాదించుకున్న జానపద వీరుడు పండుగ సాయన్న. ఈ వీరుని సాహస కృత్యాలను, దానధర్మాలను, కష్టసుఖాలను, పద్మశ్రీ అవార్డు గ్రహీత దర్శనం మొగులయ్య, కథల రాములు, రంగాపురం రంగన్న వంటి వీర గాధ కథకులు, కిన్నెర అనే వాద్య పరికరంపై రాగాలొలికిస్తూ కథా గానం చేస్తారు.

మహబూబ్ నగర్ జిల్లా, నవాబుపేట మండలం, మెరుగోని పల్లెలో పండగ సాయన్న జన్మించాడు. తల్లి సాయమ్మ, తండ్రి వంతన్న తెలగ కులం, పండగ గోత్రం, సాయన్న మహబలాడ్యుడు.

ఏ తల్లి కన్నదో ఏ తండ్రి పెంచాడో
మూడు జానల బెత్తుడ ఎదవున్నది మొనగానికి

పండుగ సాయన్న దగ్గర తుపాకి, జంబె, డాలు వంటి మారణాయుధాలు ఉంటాయి. పండుగ సాయన్నకు ఆరు మంది స్నేహితులు చినగిరిగాడు, పెదగిరిగాడు. వాలంబరి, రాంపురం రామన్న, చాపల గూడెం వెంకన్న మొదలైనవారు. ఆ కాలంలో తిండిలేక జనులు సతమౌతున్నారు. పెద్ద కరువు వచ్చింది వారి ఆకలి చూడలేక ధనవంతులపై తిరుగుబాటు చేసి, వారి నుండి ధనాన్ని, ధాన్యాన్ని తీసుకువచ్చి దేవతలకు నైవేద్యంగా పెట్టి ప్రజలకు అన్నదానం చేసేవాడు. మొగులాలికి కందూరు చేస్తానని పండుగ సాయన్న మొక్కుకున్నాడు. పాలమూరు ఈడిగ అయిన సత్తూరి రామన్న పన్నెండు బియ్యపు బండ్లు తాండూరు పోతున్నవి, నా వెంబడ మీరు ఉండండి నేను బండ్లు దోస్తాను అని పండుగ సాయన్న తన స్నేహితులకు చెప్పి తన వెంట తీసుకెళ్లాడు. పొద్దు మూకింది. అమావాస్య చీకటి సాయన్న రెండు సీసాల సారాయి తాగి స్నేహితులతో కలిసి వాటిని దౌర్జన్యంగా

తీసుకురావడానికి వెళ్ళాడు. స్నేహితులంతా టేకు చెట్లపై కూర్చున్నారు. బండ్ల శబ్దం విని సాయన్న కిలకిల నవ్వి, ముందు బండి క్రిందకి వెళ్ళి రెండు చక్రాలు తిరగకుండా పట్టుకున్నాడు. పన్నెండు బండ్ల పైన పన్నెండు మంది బోయవాళ్లు ఉన్నారు. ఆ బోయ వాళ్ళు బలమైన మొనగాళ్లు. బండ్లు అకస్మాత్తుగా ఆగినందుకు ఆశ్చర్యపడి ఈ ప్రాంతంలో మశమ్మ ఉంది అదే బండ్లను ఆపింది అనుకొని, కాయ సక్కెర ఇస్తామని మొక్కుకున్నారు. సాయన్న బోయవాల్లతో..

దయ్యాన్ని కానప్పా ద్వావర్ని కానప్పా
నా కులం తెలుగోడు నా పేరు సాయిగాడు

పేదలకు ధాన్యం లేదు ఈ బండ్లను తీసుకెళుతాను. అనగా వారు ఈ బియ్యము సత్తూరి రామన్నవి మేము తాండూరు పోతున్నాము. ఈ బియ్యం బస్తాలు ఏమైనా తేడా వస్తే మా జీతాలు పోతాయని, బోయవారు వద్దన్నారు. అయినా పండగ సాయన్న వినలేదు. మేము పన్నెండు మంది ఉన్నాము, నీవు ఒక్కడివే ఉన్నావు. నిన్ను బండికి కట్టేస్తాము అని, పన్నెండు మంది బోయవాళ్ళు పగ్గాలు వదిలి, సనుగొయ్యలు తీసుకొని బండ్ల క్రిందకి దూకారు. ఆరుగురు ముందు నుండీ, ఆరుగురు వెనుక నుండి బెల్లానికి పట్టిన చీమలు లాగా పట్టుకున్నారు. సాయన్నని వాళ్లు పట్టి గంటన్నర అవుతుంది. ఊపినా ఊగడు, దొబ్బినా కదలడు. అరే మీరు తల్లిదండ్రికి పుట్టుంటే తలచుకోండి అని, పండగ సాయన్న రెట్టలు (చేతులు) జోడిస్తే ఈగల్లాగా కింద పడిపోయారు. బోయలను మేక పిల్లల్లాగా తిప్పి వేశాడు పండుగ సాయన్న. ఈల వేయగా టేకు చెట్లపై నుండి క్రిందకి దిగి స్నేహితులు వచ్చారు. వాళ్ళందరూ పన్నెండు మంది బోయవాళ్ళను కట్టేసి పన్నెండు బండ్ల ధాన్యాన్ని తీసుకువెళ్ళారు.

పాలమూరి జిల్లాలో పద్నాలుగు తాలూకలు
అటువంటి మొనగాడు ఈ జిల్లాలో పుట్టలేదు

సాయన్న తన స్నేమితులతో ఈ పన్నెండు బండ్ల బియ్యాన్ని కందూరు చేసి దారి వెంట వచ్చి పోయేవాళ్లకు పెట్టండి అని చెప్పాడు.

కొడుకు చేసే పనులకు సాయన్న భయపడి కాయ కష్టం చేసుకొని సుఖంగా ఉండమని చెప్పింది. పందికి పది పిల్లలు పుట్టినా పులికి ఒక పిల్ల పుట్టినా ఒకటే ఆనేవాడు సాయన్న. ధనవంతులు, పోలీసులు, వెంకట రెడ్డి దొర అందరూ సాయన్నను చంపడానికి సరియైన సమయం కోసం ఎదురుచూస్తుంటారు. ఒకరోజు రాత్రి సాయన్న తాటి కల్లు తాగి తను నిత్యం కలిసుండే నర్సమ్మ ఇంటికి వచ్చి ఆయుధాలు ఆమెకిచ్చి వాకిట్లో ఒంటరిగా మంచంపై పడుకొనెను. ఇదంతా చూసిన వెంకటరెడ్డి దొర సాయన్నను చంపడానికి ఇదే సరైన సమయమని మాతంగి వంశము తంగెడొల్ల గోత్రానికి చెందిన, తుప్పటి ఇంటికి వెళ్ళగా, తుప్పలి తాటికల్లు తాగి ఇద్దరు కొడుకుల పక్కన పడుకున్నాడు. తుప్పలి వెంకటరెడ్డి దొరని చూసి, ఇంత రాత్రి వేల వచ్చావు పటేలా అనగా, ఒరే తుప్పలి! నీవు సాయిగాన్ని చంపాలే వాడు నర్సమ్మ ఇంటి ముందు పడుకున్నాడు. వాన్ని చంపితే నీకు రెండ మోట్ల బావి, ఎల్లమ్మ దగ్గర ఉన్న పంపు ఇస్తా అని కాగితం రాసు కున్నారు. వెంటనే తుప్పలి పులి లాంటి సాయన్నను చంప డానికి ధైర్యం కావాలని జంగోజీ ఇంటికెళ్ళి సారాయి తాగి నర్సయ్య ఇంటికి వస్తూ మనస్సులో సాయిగాడు పడుకొని ఉంటే చంపడానికి బాగుండేది. మెలకువగా ఉంటే వాడు నన్ను ఎదురిస్తాడని అనుకుంటూ వచ్చి పులి గురకలు పెడుతున్న సాయిగాన్ని చూడగానే తాగిందంతా దిగింది.

కత్తితోన కొడుదునా తెగుతుందో తెగదో
కాలు చెయ్యి పడుదునా జాడించుక పోతాడో
సచ్చేది ఒకనాడు పుట్టేది ఒకనాడు
ఎజమానితో ఒప్పందం రాసిస్తి ఈనాడు

అని తన ఇంటి దేవర ఎల్లమ్మకు మొక్కుతూ సింహంలా దూకి సాయన్నని మూడు గంటలు కొట్టినా నిద్ర లేవలేదు. పండగల సాయన్న మాత్రం మనస్సులో శరీరం నొప్పిగా అనిపిస్తుంది. సాయంత్రం తాటికల్లు తాగి పడుకున్న కదా! వాతం చేసిందుకుని ఒక్కసారి జాడించి తన్నగా తుప్పలి ఎగిరిపోయి నర్సమ్మ పొయ్యి గోడపై పడగా గోడ కూలింది. వెంటనే పండుగ సాయన్న ఓరే

ననుబట్టే మనగాడు ఈ జిల్లల లేకుండే
నీకులము నాకు జెప్పు నీ పేరు నా జెప్పు
నా కులము మాదిగ నా పేరు తుప్పలి
నీవు నాకు శత్రువూ నేను నిన్ను చంపుతా

అరే తుప్పలిగా నీవు చిన్నప్పుడు ఆవులు కాస్తుంటే అడవిలో నీకు ఆకలేస్తే అంబలి ఇస్తుంటే కదరా! నీకు కర్రసాము నేర్పిన, కత్తిసాము నేర్పిన, నన్ను అడిగింటే నీ తాటికమ్మల గుడిసె బదులు వెయ్యి రూపాయలు పెట్టి ఇల్లు కట్టిస్తుంటే కదరా! అని తుప్పలిని చంపి కన్నీరు కారుస్తూ తుప్పలి చేయికి పన్నెండు తులాల వెండి కడెం పెట్టి వెళ్లిపోయెను.

వెంకటరెడ్డి దొర తుపాకితో సిద్దంగా ఉండి సాయి గాడు చనిపోయి ఉంటే తుప్పలిగాడు రావాలే, అను కుంటున్న సమయంలో సాయిగాడు అటుగా వెళు తున్నాడు. పండగ సాయన్న తుప్పలిని ఏమో చేశాడు అనే కోపంతో వెంటరెడ్డి దొర సాయిగాన్ని తుపాకీతో కాల్చాడు. సాయన్న పిక్కలోకి ఒక్క గుండు దిగింది. కొంతదూరం వెళ్ళాక సాయన్న చుట్ట తాగుతాము అని కూర్చున్నాడు. కాలుకు రక్తం అంటింది దారివెంట వస్తుంటే కందికొయ్య కొట్టింది అనుకున్నాడు, లేదా తుప్పలిని చంపినపుడు రక్తం అంటిది అనుకున్నాను. చేతితో తడమగా పిక్క దగ్గర రంధ్రం పడింది. చిటికెన వేలుతో ఆ గుండును తీసేసి, గాయానికి బట్ట కట్టి వెంకటరెడ్డి తుపాకీతో కాల్చాడు అనుకొని వెంకటరెడ్డి దొరను చంపడానికి బయలుదేరాడు. వెంకటరెడ్డి బంగ్లాలోకి వెళ్ళి తలుపులు వేసుకున్నాడు. సాయన్న మూడు అంతస్తులు ఎక్కి కాలు  జారి కింద బావిలో పడ్డాడు. పెద్ద శబ్దం విని వెంటనే వెంకటరెడ్డి అరవై మంది బోయవారిని సాయన్న పైకి పంపించాడు. సాయన్న వారిలో ముగ్గురుని చంపి వెళ్ళిపోయాడు. రక్తంతో  వెళ్తున్న సాయన్నను పాలమూరు జమిందారు చూసి దెబ్బలు ఎట్లా తగిలావి అనెను దానికి సాయన్న తుప్పలు గాని చంపి వస్తున్న అని చెప్పాను జమిందారు నా ముందు నీకు అంత ధైర్యం చంపాను అని చెప్పడానికి అనగా, సాయన్న ఒక గుద్దుతో జమిందారును చంపాడు. రాంపురం ఆడపిల్లలు అడవిలో ఇప్పపువ్వు ఏరుతుంటే సాయన్నను చూసి భయపడి పారిపోతున్న వారిని పిలిచి గంటసేపు బొడ్డెమ్మ ఆడించి వారికి మూడు తులాల బంగారం ఇచ్చి పంపాడు. పశువులు కాచే పిల్లలతో కోలాటం ఏయించి వారికి వెండి రూపాయలు ఇచ్చి పంపాడు. సాయన్న జమిందారును చంపినందుకు మరియు ధనవంతుల దగ్గర దోపిడి చేస్తున్నందుకు పట్టుకొని చంపాలి అని పోలీసులు ప్రయత్నం చేస్తున్నారు. సాయన్న ఆరుగురు స్నేహితులు తీసుకువచ్చి సాయాన్ని పట్టివ్వండి లేదా మిమ్ముల్ని జైలులో వేస్తామని, పోలీసులు వారిని భయపెట్టి సాయన్నను పట్టించడానికి ఒప్పించుకున్నారు. సాయన్న పోచమ్మ గుడి దగ్గర ఉన్న బాయి దగ్గరికి భోజనానికి వచ్చాడు. ఆయుధాలు కింద పెట్టి బావిలోకి దిగి కాళ్లు చేతులు కడుగుతుంటే స్నేహితులు ఆయుధాలను దాచిపెట్టారు. పైకి వచ్చిన సాయన్నకు రాంపురం రామన్న విస్తరాకు వేసి అన్నం పెట్టాడు. ఒక బుక్క తిందామటే చేతుల నుంచి జారి కింద పడింది రెండో బుక్క తీసుకునే లోపు గడ్డివాముల్లో దాక్కున్న పోలీసులు అరవై మంది వచ్చి చుట్టుముట్టారు సాయన్న అన్నం తీసి బాయిలో వేసి మోటబార్లు తీసుకొని అరవై మంది పోలీసులను మేక పిల్లల్లాగా తప్పి వేస్తున్నాడు. చిరవకి పోలీసులు సాయన్నని పట్టుకున్నారు. తన స్నేహితులు పట్టించినందుకు సాయన్న చాలా బాధపడి మైసమ్మకు మొక్కుకున్నాడు.

అయ్యయ్యో మైసమ్మ ఓ కట్టా మైసమ్మ
పాలమూరు జైలుకు పోతున్న మైసమ్మ
నీ సత్యం ఉంటేనే జైలెల్లిగ వస్తాను
నీ సత్యం లేకుంటే జన్మ ఖైదవుతాను

సాయన్నను పాలమూరు జైలుకు తెచ్చారు. పాలమూరు జైలు అమీను సాయన్నను చూసి సాయన్న మీసాలు ఉంగరాల జుంపాలు తీయాలని చెప్పాడు. మీసం మీద చేయి వేస్తే జైలు నాకు అడ్డం కాదు అని సాయన్న వారిని భయపెట్టాడు. అమీనుకు కోపం వచ్చి ఐదు రోజులు వీన్ని జైల్లోనే వేయండి అన్నాడు. ఆయనను ఏడుమంది దొంగలున్న జైల్లో వేశారు. సాయన్న వారితో

ఒరేయ్ తమ్ముళ్లు మీరు ఏ పని చేసినా ఈ గోడకు నీళ్లు పోయండి అని చెప్పాడు వారు ప్రతిరోజు ఆ గోడకు నీళ్ళు పోస్తూ ఉన్నారు. అలా నాలుగు రోజులు గడిచాక గోడ మొత్తం మెత్తగా తడిసెను. సాయన్న మైసమ్మను తలవగానే బేడీలు ఊడిపడ్డాయి.

వెనక్కి ఏడు అడుగులు జరిగి పాలమూరు జైలు గోడలు జాడించి తన్నిండు గోడకూలి ముగ్గురు వెళ్ళే దారి ఏర్పడింది. దొంగలు సాయన్నతోపాటు బయటకు వచ్చారు. వారిని వెళ్లి మీ భార్య పిల్లల్ని కలుసుకోమని చెప్పి, ఎవరైనా అడిగితే సాయన్న విడిచిపెట్టాడని చెప్పమన్నాడు. సాయన్న జైలు గోడ పైన కూర్చున్నాడు బళ్లుమంటూ తెల్లవారింది. జైలు ముందు 30 మంది పోలీసులు గస్తీ కాస్తున్నారు. సాయన్న జైలు పైనుంచి కిందకి దూకితే పోలీసులు తుపాకులు కింద పెట్టి సాయన్నకు మొక్కారు.

పాలమూరు జైలు అయితే చీమ కూడా ఎక్కరాదు
వీడైతే దేవుడు పండుగల సాయన్న

సాయన్న అక్కడి నుండి మెరుగోని పల్లి చేరుకున్నాడు. రాంపురం పోయి పేదవారికి పెళ్లిళ్లు చేశాడు. చింతలపల్లి వెళ్లి బీదవారికి సహాయం చేశాడు. తనని పట్టుకున్న అరవై మంది పోలీసులను సాయన్న పట్టుకున్నాడు గంటసేపు వారితోఓ బొడ్డెమ్మ ఆడించి అరవై మంది టోపీలు తీసుకొని తగలబెట్టాడు.

వెంకటరెడ్డి పటేల్‌ను వారంలో సాయన్న చంపుతానని చెప్పి వెళ్ళాడు. వెంకటరెడ్డి పటేల్ భయపడి ముగ్గురు అమీనులని కలిసి అరవైమంది పోలీసులను తీసుకుని నరసమ్మ ఇంటికి వచ్చాడు. నరసమ్మను బెదిరించారు. ఆమె నేను సాయన్నను పట్టివ్వను అంది. అలా మూడు రోజులు ఆమెను బాధపెట్టి చివరకి ఆమె గంటసేపు ఏడ్చి సాయన్నను పట్టిస్తానని ఒప్పుకున్నది. ఆయనను పట్టుకోవడానికి అద్ద సేరు నల్లమందు సేరున్నార సరాయి కలిపి తాగించమని పోలీసులు నరసమ్మకు ఇచ్చి వెళ్లారు.

ఐనోళ్లని పుట్టిండు పేదోళ్లకు పెట్టిండు
ఏ గడియల పుట్టిందో సింహం కల సాయన్నది

నరసమ్మ ఇంటికి సాయంత్రం వచ్చి నల్లమందు కలిపిన సారాయిని తాగి కింద పడిపోయాడు సాయన్న. అరవై మంది పోలీసులు సాయన్నను చుట్టుముట్టారు. ముప్పై మందిని సాయన్న కొట్టాడు. ఇనుప సిక్కెంలో సాయన్నను వేసి బంధించారు. పోలీసులు సాయన్నని పాలమూరు పన్నెండు బజార్లు ఊరేగించారు. పాల మూరు ప్రజలు పోలీసులతో ఎన్ని డబ్బులు అయినా ఇస్తాము సాయన్నను విడిచిపెట్టమని ప్రాధేయపడ్డారు. అయినా పోలీసులు వినలేదు. వనపర్తి సంస్థాన రాణి శంకరమ్మ సాయన్నను విడిచి పెట్టమని పోలీసులకు ఉత్తరం రాసింది. కానీ, ఆ ఉత్తరాన్ని పోలీసులు మార్గ మధ్యలో దాచిపెట్టారు. తిరుమల దేవుని గుట్ట దగ్గర పోలీసుల సమక్షంలో సాయన్నని తనగల వెంకయ్య తల నరికాడు. సాయన్నని విడిపించడానికి ఏనుగుపై వెండి నాణాలతో రాణి శంకరమ్మ వస్తుంది. సాయన్నను చంపారు అని విషయం తెలుసుకొని బాధపడి, ఆ వెండి నాణాలను మార్గమధ్యంలో ఉన్న ప్రజలకు పంచుతూ వెళ్లింది.

**ఆధార గ్రంథాలు :**


1. తెలుగు వీర గాథ కవిత్వము... తంగిరాల వెంకట సుబ్బారావు.
2. పద్మశ్రీ దర్శనం మొగులయ్య జానపద పన్నెండు మెట్ల కిన్నెర కళాకారుడు కథాగానం.
3. పండగ సాయన్న... ఆచార్య జయధీర తిరుమలరావు.


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

భావవీణ

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# సాహిత్యంలో స్త్రీ చైతన్య చిత్రణ





డా॥. యం. పద్మావతి
అసిస్టెంట్ ప్రొఫెసర్, మహిళా అధ్యయన విభాగం, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

డా॥. బి. లక్ష్మి ప్రియ
అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్), తెలుగు అధ్యయనశాఖ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

- డా॥. ఎ. శోభ
అకడమిక్ కన్సల్టెంట్, అనువర్తిత గణిత విభాగం, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

తెలుగు సాహిత్యానికి వెయ్యేళ్ళకు పైగా చరిత్ర వుంది. ప్రాచీన కాలంలో రాజాశ్రయంలో సాహిత్య పోషణ జరిగింది, అప్పటి కాలంలో ఒక వర్గానికి చెందిన పండితులకే పరిమితమైంది. ఆధునిక కాలంలో వివిధ వర్గాల నుండి, రచయితలు కలం నడిపించారు. కుల, మత, వర్గ, లింగ పరంగా మరియు స్త్రీ కుటుంబంలోనూ, సమాజంలోనూ, ఎదుర్కొంటున్న సమస్యలను సాహిత్య వస్తువుగా స్వీకరించారు. నేటి సమాజాన్ని ప్రతిబింబించే అనేక ప్రక్రియలను మనం నేడు చదువుతున్నాము, అందులో ప్రముఖ పాత్ర పోషించేది కథ ప్రక్రియ అని చెప్పవచ్చు. శరవేగంగా మారుతున్న కాలంతో పాటు రచయిత ఆలోచనల్లోనూ, వస్తు వైవిధ్య చిత్రణ భిన్నంగా మారుతోంది. అణగారిన వర్గాలు, అట్టడుగు వర్గాలు, బడుగు బలహీనుల, ఆవేదనలు, ఆక్రోశాలకు స్పందిస్తూ, స్త్రీ ఎదుగుదలను సమాజంలో వారికి లభించే గుర్తింపును దృష్టిలో వుంచుకొని సామాజిక స్పృహతో రచనలు సాగిస్తున్నారు. ముఖ్యంగా నేటి కథా సాహిత్యం. ప్రాంతీయ అసమానతలు, లింగ, కుల, మత, భాషాపరమైన వివక్షతను సైతం ప్రత్యక్షీకరిస్తుంది. సామాన్యుల జీవితంలోని చీకటి కోణాలను వెలుగులోకి తెచ్చి, సమాజంలోని లోటు పాట్లను ఎత్తి చూపి ప్రశ్నిస్తోంది. సమస్యకు గల కారణాలను వెతికి పరిష్కారాలను సూచిస్తుంది. సమాజ హితాన్ని కోరేది సాహిత్యం అన్న మాటకు నిలువటద్దపు నిదర్శంగా నేడు విభిన్న ప్రక్రియలు తెలుగు సాహితీ సామ్రాజ్యాన్ని ఏలుతుందనడంలో అతిశయోక్తి లేదు. జీవితం ఎన్ని మలుపులు తిరిగితే సాహిత్యం అన్ని మలుపులు తిరగక తప్పదు. ఈ రోజు నా పరిశోధనా పత్రంలో స్త్రీ చైతన్యాన్ని, వారి ఉనికిని

రచయితలు వారి రచనలతో తెలిబుచ్చిన అభిప్రాయాల్ని వివరించే ప్రయత్నం చేశాను.

ప్రముఖ రచయిత యం.ఆర్.అరుణ కుమారి గారు రచించిన "సారానా! సంసారమా!" అనే కథలో తాగుడుకు బానిసై ఇంటిని పిల్లల్ని పట్టించుకోకుండా తిరుగుతున్న భర్తకు తగిన విధంగా బుద్ధి చెప్పిన ఇల్లాలి గాథే ఈ కథ.

రుక్కమ్మ, రంగయ్య దంపతులకు ఐదుగురు సంతానం భర్త రంగయ్య తాగుడుకు బానిసై సంపాదించిన సంపాదనంతా తాగుడికే తగలేసే వాడు. రుక్కమ్మ మాత్రం నాలుగిళ్ళల్లో పనిచేసుకుంటూ పిల్లల్ని, అత్త మామల్ని పోషించేది బాధ్యతగా, పనికి వెళ్ళి సంపాదించిన డబ్బులు కూడా భర్త తాగుడుకు ఇవ్వకపోతే రుక్కమ్మకు చావు దెబ్బలు తప్పేవి కావు. పిల్లల కోసం భరించేది రుక్కమ్మ, ఒకరోజు బిడ్డకు జ్వరం ఎక్కువవుతుంది. రుక్కమ్మ చేతిలో చిల్లు గవ్వకూడా లేదు, ఏం చేయాలో తెలియని స్థితిలో తను పనిచేసే వాళ్ళ ఇండ్లకు వెళ్ళి సత్యమ్మను డబ్బులు అడుగుతుంది, అదేంటి నిన్ననే కదా జీతం తీసుకున్నావు? అంటుంది. అవునమ్మా జీతం తీసుకుని ఇంటికి వెళ్ళిన నేను, ఇంటికి వెళ్లె సరికి నా భర్త వచ్చి తాగుడికి డబ్బు కావాలని సారా కొట్టులో అప్పు, ఎక్కువైందని నన్ను కొట్టి ఆ డబ్బు లాక్కున్నాడమ్మా... నా బిడ్డకు ఆరోగ్యం బాగోలేదు అని చెప్పినా వినకుండా వెళ్ళిపోయాడు అని యజమాని సత్యమ్మకు తన ఆవేదనను వివరిస్తుంది. అక్షర తపస్మాన్ కార్యక్రమంలో వాలంటీరుగా చేరిన సత్యమ్మ ఎంతో మందికి చదువు నేర్పించి, వాళ్ళలో ఎంతో మనో ధైర్యాన్ని నింపింది. అందులో రుక్కమ్మను కూడా భాగం చేసింది. స్త్రీకి పూట గడవడమే కష్టమైన స్థితి నుంచి పద్మశ్రీ బిరుదునందుకునే స్థాయికి ఎదగ గలిగేదా సమస్యల గురించి ఆలోచిస్తుంటే ముందుకు వెళ్లలేవు అని మనో ధైర్యాన్ని నింపింది. నీ బతుకు నువ్వు బతకడానికి కావల్సిన జ్ఞానాన్ని సంపాదించుకోవాలంటూ ప్రోత్సహించి రుక్కమ్మను సమాజం తెలిసిన విజ్ఞానవంతురాలుగా తయారు చేస్తుంది. మరునాడు ఇంటికి పీకలదాకా తాగి వచ్చిన భర్తకు తిండి పెట్టదు. కొట్టడానికి చెయ్యి ఎత్తగానే చెయ్యిని అడ్డుకుని దెబ్బలను తప్పించుకుంటుంది. తనలోని ధైర్యాన్ని చూసి మత్తు దిగిపోతుంది, భర్తకు తిండి పెట్టకపోతే పాపం చుట్టుకుంటుంది అంటాడు. ఏ నీకు లేదా బాధ్యత కన్న తల్లిదండ్రులకు భార్యకు బిడ్డలకు తిండి పెట్టకపోతే నీకు రావా పాపాలు అంటూ ఘాటైన సమాధానమిచ్చింది. మమ్మల్ని సాకే బాధ్యత నీకు లేదా అంటూ ప్రశ్నిస్తూ నా వల్ల కాదు సారానే కాలానుకుంటే ఈ క్షణమే వెళ్ళిపో, సంసారమే కావాలను కుంటే లోపలికి రా అంటూ తెగేసినట్లు ఆఖరి మాటగా చెప్పింది రుక్కమ్మ. భర్త కొంతసేపు ఆలోచించి తనలో పురుషాహంకారం దెబ్బతిని కాళ్ళ బేరానికి వచ్చాడు. రుక్కమ్మ మాటలకు సిగ్గుతో తల దించుకుని, బుద్ది తెచ్చుకుని లోపలికి అడుగు వేశాడు రంగయ్య, అప్పటి నుంచి ఆ కుటుంబం ఆనందంగా వుంది వారి మొహల్లో వెన్నెల విరిసింది. తన కుటుంబాన్ని చక్కదిద్దుకోవటం కోసం రుక్కమ్మ చైతన్య వంతురాలు అయిన సంఘటను రచయిత చక్కగా వివరిస్తారు.

మరో కథ తుమ్మల రామకృష్ణ రచించిన "ఊరి మద్దిస్తం" భర్త పెట్టే హింస తట్టుకోలేక పుట్టింటికి వచ్చి మద్దిస్తం పెట్టినా ఊరి అందరి ముందు నేను కాపురానికి పోనని ఖచ్చితంగా తేల్చి చెప్పిన ఒక ఇల్లాలి చైతన్యాన్ని తెగింపును వివరించిన కథే ఇది. గుండప్ప దంపతులకు నాగమ్మ సంతానం, నాగమ్మకు పక్క ఊరిలో వుండే సుబ్బడితో వివాహం జరిపిస్తారు. అతడు నిత్యం తాగివచ్చి నాగమ్మను కొట్టేవాడు, కొంతకాలానికి ఒక బిడ్డకు జన్మ నిస్తుంది నాగమ్మ. అయినా సుబ్బడిలో మాత్రం ఏమాత్రం మార్పు రాదు. భరించలేక నాగమ్మ పుట్టింటికి వెళ్ళి పోతుంది. దాంతో సుబ్బడి వైపు బంధువులు వచ్చి ఊర్లో పెద్దల సమక్షంలో మద్దిస్తం పెడతారు. ఆమద్దిస్తంలో అందరూ కాపురానికి వెళ్ళమని సలహా ఇస్తారు. నేను పోనంటే పోనని ఖరాఖండిగా చెప్తుంది నాగమ్మ. కానీ ఊరి వాళ్ళు సర్ది చెప్పె ప్రయత్నం చేశారు. భర్తను వదిలేసిన ఆడదాని బతుకు ఏమవుతుందో నీకు తెలియదు అంటూ అందరూ ఒక్కొక్క మాట అంటారు,

చెప్పింది అంతా విని మౌనంగా వుంటుంది నాగమ్మ. అంతలో ఊరిలో ఒకరు నువ్వు కాపురానికి పోక పోతే కట్టుకున్న వాడు ఊరుకుంటాడా! తన్ని ఈడ్చక పోడూ! అంటారు. వెంటనే నాగమ్మ నేను గొడ్డునా ఈడ్చుకోని పోవడానికి అంటూ తనకు జరిగిన జరుగుతున్న అవమానాన్ని తీవ్రంగా ఖండిస్తుంది. ఊరి మధ్యస్తంలో నాగమ్మ తన సంసారంలో జరిగిన గొడవల గురించి వివరిస్తుంది. భర్త ఇంటికాడ కష్టం చేయలేకనో, లేక కూలీ పనులు చేయలేకనో నేను పుట్టింటికి రాలేదు. పుట్టినప్పటి నుండి కష్టం, నష్టం చేసిన దానినే పెళ్లి చేసుకున్న నాటి నుంచి రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడుతున్నాను, కష్టం నాకు కొత్తే కాదు.

అయినా మా ఆడవాళ్ళ బాధలు మీకు ఎలా తెలుస్తాయి మేము ఉతికిన గుడ్డలు కట్టుకుని అట్లా వంకల్లో వాగుల్లో కూర్చొని పేకాట ఆడుకుని కల్లో, సారానో తాగొచ్చి ఇంట్లో వున్న ఆడవాళ్ళని కొట్టి చంపుతా వుంటే ఎవరుమాత్రం ఎన్ని దినాలు భరిస్తారు? ఎలా కాపురం చేస్తారు. అంటూ గర్జించింది నాగమ్మ. అక్కడ చేసే కష్టం ఎక్కడ చేసినా బ్రతకవచ్చు అంతే గానీ దెబ్బలు నేను భరించలేనంటూ ఊరి మధ్యస్తంలో తెల్చి చెప్తుంది నాగమ్మ. ఈమె మాటలతో ఆ ఊరి వాళ్ళలో చైతన్యం వచ్చి ఆడవాళ్ళంతా నాగమ్మ లాగా వుండాలంటారు అందరూ, తన బతుకు తను బతకడానికే నిర్ణయించకుని వెళ్ళిపోతుంది నాగమ్మ. శ్రమను నమ్ముకుని సాగించిన నాగమ్మ నేడు ఎంతో మందికి ఆదర్శం.

మరొక కథ ప్రముఖ రచయిత్రి ఎమ్.కె. దేవకి గారు రచించిన "టెన్షన్" ఇంటి చాకిరితోనూ ఉద్యోగ బాధ్యత లతోనూ సతమత మవుతున్నా సహయం చేయమని భర్త, కుటుంబ సభ్యుల్లో మార్పు తెచ్చిన మహిళ గాధ ఇది.

శ్యామలకు కాలేజీలో ఉద్యోగం ఆమె భర్త కూడా మున్సిపల్ ఆఫీసులో ఉద్యోగం చేస్తూ వుంటాడు. ఇద్దరూ ఉద్యోగస్తులే. ఇంట్లో పిల్లలు అత్త మామలు వుంటారు. ఒక రోజు కాలేజ్ నుంచి ఇంటికి వచ్చే సమయానికి వాళ్ళ ఇంటి దగ్గర వున్న జనాన్ని చూసి భయపడింది శ్యామల, ఏమైందో, అని పరుగులు తీసుకుని టెన్షగా వచ్చి చూస్తే పాప వుంది, టెన్షన్ తీరింది. ఎంతమంది అతిథులు వచ్చినా ఇంట్లో అందరికి ఈమె సపర్యలు చేయాలి. ఇంట్లో ఆమెకు భర్త సహకారం వుండదు. శ్యామల అత్త సహాయం చేయకపోగా ఆమెకే సేవలు చేయ లేదని దండించేది. అటు ఉద్యోగం ఇటు ఇంటి బాధ్యతలు అన్నీ తనే చూసుకోవాల్సి వచ్చేది. నిద్ర లేచినప్పటి నుంచి మళ్ళీ రాత్రి పడుకునే వరకు ఆడవాళ్ళకు మాత్రం తీరిక వుండదు. అనే విషయాన్ని రచయిత చక్కగా వివరిస్తారు. మగవాళ్ళతో పాటు ఉద్యోగం చేస్తూ కూడా ఇంటిని చూసుకోవాలి. కానీ భర్త సహకారం వుండదు. అందుకే ఆడవాళ్ళకు ఎప్పుడు పని టెన్షన్ వుంటుంది అని వివరిస్తారు రచయిత, ఆలోచించి శ్యామల భర్తలోనే మార్పు తీసుకుని రావాలని అను కుంటుంది.

ఒక రోజు అత్త మామలు ఇంట్లో లేని సమయం చూసి భర్తకు నచ్చ జెప్తుతుంది. తన కష్టాన్ని భర్తకు అర్థం అయ్యేటట్లు వివరిస్తుంది. ఆమె మాటలు విన్న భర్త తనకి సహకారం అందించడానికి సిద్దపడే విధంగా అతనిలోని అహంకారాన్ని మార్చి మార్పు తీసుకోస్తుంది. తరువాత అత్త మా ఇంట్లో తన కొడుకులో వచ్చిన మార్పులను చూసి ఆశ్చర్యపోతారు. మెల్ల మెల్లగా వారు కూడా మారుతారు. కోడలిగా సహయ సహకారాలు అందించే వారు. దాంతో అందరూ సంతోషంగా వుండటం మనం ఈ టెన్షన్ కథలో చూడవచ్చు.

మరో కథ డా. వి.ఆర్.రాసాని ప్రముఖ రచయిత రచించిన "తీర్పు" ఈ కథలో రచయిత శ్రీ చైతన్యాన్ని చిత్రించారు. కథలో గౌరమ్మ చాలా గొప్ప మనస్సున వ్యక్తి, గుణవంతురాలు ఈమె భర్త మాత్రం ఎవరు ఏమాట చెప్పినా విని నమ్మి భార్యను అనుమానించే తత్త్వం గల వ్యక్తి. ఊరిలో కొందరు "రాశింటోళ్ళ కోడలు గౌరమ్మతో రాజుకి అక్రమ సంబంధం వుందనే తప్పుడు ప్రచారం చేస్తారు. రాజుకి ఆరోగ్యం బాగోలేదని సీరియస్‌గా వుందని అతని స్నేహితుడు దూరపు బంధువు అయిన సూర్యంకి టెల్‌గ్రాం పంపిస్తారు. సూర్యం పల్లెకు వచ్చిన జరిగింది తెలుసుకునే ప్రయత్నంలో ఊరిలోని పాత స్నేహితుడు

సురేంద్ర అనే వ్యక్తిని మాట్లాడిస్తాడు. సూర్యంకి టెలిగ్రాం పంపింది కూడా ఇతనే. అతను రాజుకి గౌరమ్మకి అక్రమ సంబంధం వుందని ఆకారణంగానే శాతాలం (చేతబడి) చేసి రాజును ఇలా చేసేశారని చెప్తాడు. సూర్యం ఆ మాటలపై పూర్తిగా నమ్మకం లేకుండా విన్నాడు. మళ్ళీ సూర్యం విచారించగా సురేంద్ర జరిగిన విషయం చెప్తాడు. టెంకాయలు దొంగలించడానికి రాశింటోళ్ళ బావి దగ్గరున్న కొబ్బరి చెట్టెక్కి, కాలుజారి కింద పడి నడుములు పోగొట్టుకున్నాడని తెలుసుకుంటాడు. ఊరిలోని వాళ్ళు పంచాయతి పెట్టిస్తారు. ఆ పంచాయితీలు గ్రామస్తులంతా ఏకమై రాజుకు నడుములు పోవడానికి కారణం రాశింటి వారి కోడలు అయిన గౌరమ్మేనని ఆమెను నిలదిస్తారు. నాకేమి తెలియదంటుంది గౌరమ్మ. నిజానికి రాశింటోళ్లపై రాజుకి కోపం వుంటుంది. ఆ కారణంగా రాజు వాళ్ళను ఏమి చేయలేక వాళ్ళ తోటల టెంకాయలు దొంగలించ డానికి వచ్చినప్పుడు, గౌరమ్మ రాజుని చూసి తిట్టి బుద్ధి మాటలు చెప్పి పంపిస్తుంది. ఆ అభిమానంతో రాజు ఆమె ఎప్పుడు కనిపించిన గౌరవ భావంతో మాట్లాడిస్తాడు, అది చూసి వాళ్ళ ఇంట్లో వాళ్ళు ఊరి వాళ్లు తప్పుగా ప్రచారం చేస్తారు. పంచాయతి వరకూ తెస్తారు. నలుగురి తల వంపులు తెస్తివే అంటూ ఆమె భర్త అందరి ముందర జుట్టు పట్టుకొని కొడతాడు గుణవంతురాలు అయిన గౌరమ్మ చచ్చినంత పనైంది అవమానం భరించలేక పోయింది. అయ్యింది గదా మంగళారతి, యింకన్నా నోరు తెరు "అన్నా డోక పెద్ద మనిషి మళ్ళీ కొట్టడానికి ముందు కొచ్చాడు. ఆమె భర్త. ఆగవయ్యా అని గట్టిగా అరిచింది గౌరమ్మ "ఆడది మాట్లడనంత వరకే స్త్రీ పైన మగాడి ఆదిపత్యం సాగుతుంది. ఇక ప్రశ్నించడం ప్రారంభిం చిందంటే ఆరోజుతో పురుషుడు పునరాలోచించక తప్పదు తరతరాల పురుషాదిక్యం పూడ్చబడక తప్పదు, అని పంచాయతి చూస్తున్న వాస్తవం తెలిసిన సూర్యం అను కున్నాడు. గౌరమ్మ ఊరి ప్రజలందరిని ఒక ప్రశ్న అడుగు తుంది "నేను రాజుతో అక్రమ సంబంధం పెట్టుకోవడం ఎవరైనా చూశారా" ఎవరు ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వరు. మంచి చెడూ తెలుసుకోకుండానే పంతాలకు పోయి నన్ను అవమానించి ఆడిపోసుకునే మీ మధ్యన బతకడమంటే రాకాసుల మధ్య వుండటమే ఇంక నీతో నేను కాపురం చేయలేను. నువ్వు వద్దూ నీ వాళ్ళూ వద్దు. ఈ మనుషూలు వద్దూ పో అని తాను చేయని నేరానికి, కొట్టి అవమానించిన భర్తకు బుద్ధి చెప్పి పుట్టింటికి వచ్చేస్తుంది. గౌరమ్మ, లేనిపోని కారణాలతో ఆడదాన్ని అనుమానించి కొట్టి, తిట్టే మగాళ్ళ దగ్గర వుండాల్సిన అవసరం లేదన్న స్త్రీ చైతన్యం గౌరమ్మది, గౌరమ్మ తండ్రి అంతవరకు మౌనంగా వుండి లేచి అందరికి నమస్కరించి భలే న్యాయం అయ్యా మీది. ఒక స్త్రీ పురుషుడు మాట్లాడుకుంటే రంకు అంటగట్టేస్తారా. చెట్టుకు కాయలు బరువు కాదు నా బిడ్డ నాకు బరువు కాదు అని గౌరమ్మని తనవెంట తీసుకుని వెళ్ళిపోతాడు.

చివరిగా మరోకథ ముదిగంటి సుజాత రెడ్డి రచించిన పలాయనం తాగుడుకు బానిసై పిల్లల పోషణ భారం వహించని భర్త వున్నా, లేకున్నా ఒకటేనని శ్రమను నమ్ముకున్న మహిళ గాథ ఇది. మల్లమ్మ చంద్రయ్య భార్యా భర్తలు చంద్రయ్య తాగుబోతు మల్లమ్మ కుటుం బానికి జీవనాధారం తండ్రి ఇచ్చిన ఇస్త్రీ పెట్టి, ఇస్త్రీ చేసి సంపాదించిన కష్టార్జితంను భర్త తాగుడుకు హారతి కర్పూరం చేస్తాడు. కష్టానికి వెనుక తాడుకు ముందు ఇదే తంతు, మల్లమ్మకు ఇండ్ల జాగా కొంటానని నమ్మించి పెళ్ళిలో పెట్టిన నగలు అన్ని ఖర్చు పెట్టేశాడు. ఇల్లు, పిల్లలు సంసారం కాబట్టదు, చివరికి ఇంటికి జీవనాధారం అయిన ఇస్త్రీ పెట్టే కూడా తాకట్టు పెట్టి తాగాడు. మల్లమ్మ తండ్రి సంగయ్య వచ్చి విడిపించి వెళ్ళాడు. ఐదుమంది పిల్లలు, చంద్రయ్య ఏ పని చేయకున్నా వేళకు తిండి పెట్టాలి, మల్లమ్మ తండ్రిని సాగనంపి వచ్చి. చంద్రయ్య వేళకు కూడు పెట్టలేదని భార్యను చితకబాదుతాడు, ఆ దెబ్బలకు నోటమాట రాక కుప్పకూలిపోయింది. చనిపోయింది అని చంద్రయ్య జారుకుంటాడు. చాలా ఏండ్ల వరకు పత్తాలేడు జాతరలో బిక్షమడుకుంటూ కనిపించాడనే వార్తకు చలించ లేదు మల్లమ్మ.

ఇస్త్రీ పెట్టెను నమ్ముకుంది మల్లమ్మే కాదు వ్యసన

పరుడైన భర్త వున్న ప్రతి ఇల్లాలు వ్యథ ఇదే. ఏమాత్రం సమాజానికి భయపడకుండా బిడ్డల్ని పెంచింది కేవలం తన రెక్కల కష్టంతో ఈమెలోని చైతన్యం చాలా మంది స్త్రీలకు ఆదర్శం.

స్త్రీ కుటుంబలోనూ సమాజంలోనూ అలనాటి కాలం నుంచి వివక్షతను ఎదుర్కొంటు వచ్చింది. నాలుగు గోడలు దాటి బయటకు రానివ్వని సమాజం నుంచి నేడు అంతరిక్షంకి సైతం వెళ్ళగలగే స్థితిలో వుండటం చాలా గర్వించ దగ్గ విషయం, సమాజహితాన్ని కోరే సాహిత్యంలో స్త్రీ చైతన్యన్ని చిత్రించే కథ నవల మొదలైన ప్రక్రియలు ఎంతో గుర్తింపుపొందినవి వున్నాయి. నేడు వెలువడిన కథా సాహిత్యంలో భిన్న రచయితలు స్త్రీ చైతన్యాన్ని చిత్రించిన తీరు గురించి వివరించడం ఈ రోజు నా పరిశోధనాపత్ర ముఖ్యోద్దేశం.

**ఆధార గ్రంథాలు :**


1. పయనం - డా. వి.ఆర్. రాసాని
2. ఊరి మదిస్తం - తుమ్మల రామకృష్ణ
3. సారానా! సంసారమా - యం.ఆర్. అరుణకుమారి
4. టెన్షన్ - ఎం.కె. దేవకి
5. పలాయనం - ముదిగంటి సుజాత రెడ్డి
6. చిత్తూరు జిల్లా రజక కుల విజ్ఞానం - డా. బోనేపల్లి లక్ష్మిప్రియ
7. కథా శిల్పం - పల్లంపాటి వెంకట సుబ్బయ్య


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# వ్యవసాయ సామెతల్లో జానపదుల ప్రకృతి అవగాహన



- డా॥. రాజారాం భూక్యా

ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

మన పూరిద్వీకులు మాట మాటకో సామెత చెపుతూ ఉండే వాళ్ళు. అది వారి మాటలకు అలంకారభూషణంగా ఉండేది. ‘సామెత లేని మాట ఆమెత లేనిఇల్లు వంటిది’ అని అంటారు. ఆమెత అంటే విందు అని అర్థం.పకృతి సర్వసంపదలకు ఆలయం. ఏ భాషకైనా శోభను కలి బించేవి, అందాన్ని చేకూర్చేవి సామెతలు, జాతీయాలు, పొడుపు కథలు. ఇవి వేల సంవత్సరాల మన పూర్వికుల ఆలోచన నుంచి పుట్టిన ప్రకృతి సంపద. ఇవి మనిషి జీవితానికి సమాజానికి ఉన్న సంబంధాన్ని వివరిస్తూ వ్యక్తిత్వ వికాసాన్ని కలిగిస్తాయి. భాషకు ఇవి జీవనాడుల వంటివి. సర్వజనావళి మెచ్చగలిగేవి ఇష్టమైనవి కూడా.

## నిర్వచనం :

‘సామ్యత’ నుంచి ‘సామెత’ అనే పదం వచ్చిందంటారు. సామ్యత అంటే పోలిక. ఒకానొక సందర్భంలో పోలికను చేస్తూ ప్రయోగించేది సామెత. కొందరు సామెతను శాస్త్రీయంగా పేర్కొంటారు. “గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని వర్తమానాన్ని ఆలోచిస్తూ భవిష్యత్తుకి వర్తించేది సామెత” అని అన్నారు ఆరుద్ర. సామెతలు మానవ సమాజాన్ని ప్రతిబింబిస్తాయి. ప్రవర్తన నియమావళిని వెల్లడిస్తాయి. సామెతలు వాక్య రూపంలో ఉంటాయి. వీటికి యతి, ప్రాస లక్షణాలూ ఉంటాయి. గ్రామీణ జీవితంలో సామెతలు కవిత్వానికి ఏమీ తీసిపోవు. మాటరాణించాలన్నా, భావం గుంభనం కావాలన్నా ‘సామెత’ వ్యవహారంలో ఉండవలసిందే. సంస్కృతి వైభవానికి, అస్తిత్వానికి, ఆనందానికి, ఆవేశానికి ‘సామెత’ ప్రతీకగా నిలుస్తుంది. సమాజంలోని దురాచారాలను, చెడును, చాదస్తాన్ని హేళనరూపంలో, వ్యంగ్యరీతిలో, పరిహాసపు పలుకులతో చెప్పడం సామెతల ఉద్దేశం.

సామెతలు రూపాయి నాణెం వంటివి. చెలామణిలోకి వస్తేనేవిలువ పెరుగుతుంది. సంఘంలో కొన్ని సూత్రాలు, వాక్యాలు సామెతలుగా గుర్తింపుపొందాయి. విశేష లోకానుభవాన్ని గడించినవే సామెతలు, విశేషార్థము గర్భితమైఇవి ప్రయోగింపబడతాయి. దేశీయపద సమ్మిళితమై స్వచ్ఛతను ప్రదర్శిస్తాయి. నీతిబోధకాలుగా ఉండి ప్రాపంచిక జ్ఞానాన్ని తెలుపుతాయి. తక్కువ శబ్దాలతో ప్రజాబాహుళ్యంలోకి ఎక్కువ చొచ్చుకొని పోతాయి. వివేకాన్ని కలిగించడం.సంక్షిప్తంగా ఉండడం. అల్పాక్షరాలలో అనల్పార్థం స్ఫురించడం.

## జానపదుల్లో సామెతల ఆవశ్యకత :

మన దేశంలో వ్యవసాయం మొదలుకొని ఒక్కో

కులానికి ఒక్కో వృత్తి జీవనం ఏర్పడి ఉంది. తెలుగు ప్రాంతాలలో వ్యవసాయం ప్రధాన జీవనాధారం. తెలుగు ప్రజలజీవితమే ఈ వృత్తిలో మిళితమై ఉంది. తెలుగులో పుట్టిన సామెతలన్నీ ఆ వృత్తికి లేదా ఆ జాతిజీవనానికి సంబంధించినవే అయి ఉంటాయి. సామెతలు ఆయా వృత్తులనుండి ఉద్భవించినవి కొన్ని అయితే వర్షం కురిసే కార్తులను ఆదారంగా చేసుకొని వచ్చినవి కొన్ని. సహజంగా ప్రకృతిలో నుంచి, వ్యక్తి స్వానుభవంలో నుంచి సందర్భాను సారం వచ్చినవి మరి కొన్ని.

భారత దేశంలో దాదాపుగా డెబ్బై శాతం జనాబా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అందులో వర్షాదారిత వ్యవసాయమే ఎక్కువ. ఆలేక్కన చూస్తే కృత్రిమ, సాంకేతికాదారిత వ్యవసాయం చాలా తక్కువ. ఈ వర్షాదారిత వ్యవసాయం అనేది ప్రధానంగా వర్షం కురిసే కార్తేలను అనుసరించి ఉంటుంది. ఏ కార్తెలో వర్షం ఎంత కురుస్తుంది. ఏ కార్తెలో ఏ పంటవేస్తే ఎలా పండుతుంది. అను విషయాలను బట్టి వారి స్వాను భావంలోనుంచి అనేక సామెతలు పుట్టుకొచ్చాయి.

వ్యవసాయం పాదుకొల్పింది పల్లెప్రజలే. వీరే జాన పదులు. జానపదుల ఒరవడి నుండి అనేక వ్యవసాయ సామెతలు పుట్టుకొచ్చాయి. దేశానికి అన్నం పెట్టే రైతు గొప్పతనాన్ని, కీర్తిని, శ్రమశక్తిని, ఔదార్యాన్ని సామెతలు వివరంగా చెప్పాయి. "కంచే చేనుమేస్తుంది" వంటి సామెతలు కూడా రైతు జీవితంలో ఎదురవుతున్న కష్టాలనుతెలియజేస్తాయి. ఏఏ కాలాల్లో ఎటువంటి పంట వేయాలి? వాటి వాతావరణ పరిస్థితులుఎటువంటివి? ధాన్యం రుగ్మత ఎట్టిది? వర్షాభావం గల కాలం ఏది? కాలానికిఎదురీది పంట నిలబడుతుందా? అనే సందేహాల తోనే కార్తె (కాలం)లు పుట్టుకొచ్చాయి.ఏఏ నక్షత్రాలలో కాలం అనుకూలంగా ఉంటుందో రైతు బాగా ఎరిగిన వాడు. అందుకేవ్యవసాయంలో కాలం ప్రాధాన్యం పెరిగింది.

### కార్తెలను అనుసరించి వచ్చిన సామెతలు :

వ్యవసాయ వృత్తిలో అనురాధ నక్షత్రం మొదలుకొని ఆరుద్ర, చిత్త, పుష్యమి, మూల, రోహిణి, స్వాతి, హస్త మొదలగు కార్తెలపై వచ్చిన సామెతలను మనం గమ నించవచ్చు.

"అనురాధలో అడిగినంత పంట"

"అనురాధలో తడిస్తే మనోరోగాలు పోతాయి"

అనురాధ కార్తెలో వర్షం పంటకు అనుకూలంగా ఉంటుందని ఈ కార్తెలో పంట వేస్తే బాగా పండుతుందని ఈ సామెతలు తెలియ జేస్తున్నాయి.

ఆరుద్రలో విస్తారమైన పంట పండుతుంది. ఈ కార్తెలో వర్షా ఋతువు ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వ్యవసాయ పంటలు బాగా పండుతాయి. కార్తెలలో కెల్లా అత్యంత ప్రభావవంతమైంది ఆరుద్ర కార్తె. ఈ కార్తెలో కురిసే వాన అదను వాన అని, ఈ కార్తెలో కురిసే వానతో దారిద్ర్యం కొట్టుకోపోతుందని ఈ సామెతల ద్వారా వ్యక్త మౌతున్నాయి.

"ఆరుద్ర కురిస్తే ఆరు కార్తెలు కురుస్తాయి"

"ఆరు కార్తెలకు పోతు ఆరుద్ర కార్తె"

"ఆరుద్ర వానకు ఆముదములు పండును"

"ఆరుద్రలో వేసినా ఆరికా, ఆకులో పెట్టిన అన్నము ఒక్కటే"

"ఆరుద్రలో అడ్డెడు చల్లితే పునాసకు పుట్టెడు పండుతుంది"

ఈ ఆరుద్ర కార్తె వ్యవసాయదారులకు ప్రత్యేకమైన సెంటిమెంట్గా మనకు ఈ సామెతల ద్వారా తెలుస్తుంది. ఆరుద్రలో వర్షం కురిస్తే ఆ తరువాత వరుసగా ఆరు కార్తెలలో నిండుగా వర్షం పడుతుందని విరి నమ్మకం. ఈ కార్తెలో వర్షం కురిస్తే రైతు నిండైన ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళతాడు. ఒక వేళా వర్షం అసలు పడకపోతే మిగతా ఆరు కార్తెలు కూడా వర్షాలు పడవు అనే భావన వీరిలో కలుగుతుంది. దానితో రైతుల ఆత్మవిశ్వాసం సన్నగిల్లి దిగులు చెందే ప్రమాదం ఉంది.

చిత్తకార్తె ఉలవ పంటకు అనుకూలమైందంటూ వచ్చిన సామెతలను మనం చూడవచ్చు.

"చిత్తలో చిట్టెడు చల్లితే అడ్డెడు పండును"

"చిత్తలో చల్లితే చిత్తుగా పండును"- ఉలవ

అలాగే పుష్య కార్తె సేద్యానికి అనుకూలమైనది కాదంటూ ఈ కార్తెలోని సామెతలు మనకు తెలుపుతున్నాయి.

"పుబ్బలో పుట్టెడు చల్లే కంటే ఆశ్లేషలో అడ్డెడు చల్లిందే మేలు"

పునర్వసు కార్తె ఒక ప్రత్యేకతమైనది. ఈ కార్తెలో పంట పండితే గమ్మాళం నిండుతుందని సామెత.

"పునర్వసు కార్తెలో చిట్టెడు విత్తితే గరిసెడు పండును"

విభిన్నమైన కార్తె మూల. ఈ కార్తెలో పంట ఇంటి కొచ్చే కాలంగా సామెతలు తెలియచేస్తాయి.

"మూలకార్తెకు వరి మూల చేరుతుంది"

"మూలలో చల్లితే ఉలవలు మూడు పువ్వులు ఆరుకాయలు"

రోహిణి కార్తె సేద్యానికి ఏమాత్రం పనికిరాదు. గ్రీష్మఋతు ప్రభావంతో ఈ కార్తెలోఎండలు దంచి కొడతాయి. పంట పొలాలు బీడ్లు వారుతాయి. ఈ కార్తె స్థితిని సామెతలుఈ విదంగా వివరించాయి.

"రోహిణిలో రోళ్ళు పగలాలే"

"రోహిణిలో విత్తనం రోళ్ళు నిండని పంట"

ఈ కార్తెలో రోకళ్ళు పగిలేల ఎండలు దంచి కొడ్తాయి. కాబట్టి ఈ సమయంలో ఏమాత్రం విత్తనాలు వేయడానికి, వ్యవసాయం చేయడానికి అనుకూలమైనది కాదని ఈ సామేతల ద్వార వ్యక్తమౌతుంది.

స్వాతి కార్తెలో వర్షాలు విస్తారంగా పడుతాయి. ఈ కార్తె రైతులను కష్టాల నుంచి గట్టెక్కిస్తుందని, రైతులుఈ స్వాతి కార్తె పై ప్రశంసలు కురిపించినట్లుగా ఈ సామెతల ద్వారా వ్యక్తమౌతుంది.

"స్వాతి వర్షం చేనుకు హర్షం"

'హస్త కార్తె' కార్తెలలో కెల్లా ప్రత్యేకమైనది. రైతు నాగలి పట్టి దున్నేది ఈ కాలంలోనే. హస్తపై సామెతలు జన వ్యవహారంలో చాలానే ఉన్నాయి.

"హస్తలో ఆకు అల్లాడితే చిత్తలో చినుకు పడదు"

"హస్త పోయినా ఆరుదినాలకు అడక్కుండానే విత్తు"

"హస్తలో అడ్డెడు చల్లేకంటే చిత్తలో చిట్టెడు చల్లేది మేలు"

హస్త కార్తేకు సంబందించిన సామెతలు రైతుకు కొంత జాగృతం చేస్తున్నట్లుగా మనకు అర్థమౌతుంది.

ప్రకృతి సిద్ధమైన ఎరువు పంటకు బలం. చీడ పీడల నుండి రక్షింపబడడానికి, పంట దిగుబడి పెరగడానికి వ్యవసాయంలో ఎరువులను అధికంగా వాడుతుంటారు. పశువుల పేడా, జంతు, పక్షి వ్యర్థాల నుండి బయోఎరువు తయారవుతుంది. ఆర్గానిక్ ఎరువుల వాడకం వల్ల పంటలు విస్తృతంగాపండుతాయని పెద్దలు చెబుతారు. బలవర్ధకమైన పంట వంగడాల ఉత్పత్తికి ఈ పద్ధతి అనువైంది. సహజమైన ఎరువులు వాడటం వ్యవసాయానికి ఎంత అవసరమో ఈ సామెతలుతెలుపుతున్నాయి.

"ఎరువులేని పైరు పరువులేని రైతు"

"ఎరువు పెట్టిన పొలం ఏలుబడి అయిన కోడలు"

పంటపొలానికి ఎరువు ఎంత కీలకమో ఈ సామెతల ద్వారా మనకు అర్ధంమౌతుంది.

వ్యవసాయం చేస్తున్నప్పుడు రైతుకు అత్యంత ఇబ్బంది కలిగించేది కలుపు. ఇది పంట దిగుబడికి పెద్ద అడ్డంకిగా మారుతుంది. కలుపు తీయడంలో రైతు అశ్రద్ధ వహిస్తే అది చేనును మింగేస్తుంది. పంటలోని కలుపును తీయడంలో రైతు ఎంత జాగ్రత్తగా ఉండాలో ఈ సామెతలు వ్యక్తపరుస్తున్నాయి.

"కలుపు తీయని మడి దేవుడు లేని గుడి" అనడంలో వ్యవసాయంలో కలుపు తీయడం ఎంత ముఖ్యమో అర్థమవుతుంది.

'కలుపుతీయని వానికి కసవే మిగులును'

సేద్యానికి నీటి సౌకర్యం చాలా ముఖ్యం. తగినంత నీరు సారవంతమైన నెల ఉంటె సరైన పంట పండుతుంది. వ్యవసాయం దుక్కి దున్నడంతో మొదలవుతుంది. నేలను ఎంత బాగా చదును చేస్తే పంట అంత బాగా పండుతుంది. ఈ దుక్కినే అనేక ఉపమానాలతో పోల్చాయి సామెతలు.

"దుక్కి కొద్ది పంట, బుద్ది కొద్ది సుఖం"

"దుక్కి చలువే చలువ, తల్లి పాలే పాలు"

దుక్కిని దున్నడంలో నాగలి కీలకమైనది. నాగలి సాలులోనే రైతు విత్తనాలు చల్లుతాడు. కొన్ని ప్రాంతాల్లో పొలాల అమావాస్య నాడు వ్యవసాయ పనిముట్లను పూజిస్తారు. ఇందులో నాగలిని పూజించడం ప్రధానం. ఈ నాగలికి మనిషి ఆకలికి మధ్యసంబంధాన్ని వ్యక్త పరుస్తున్నాయి సామెతలు.

"నాగలి ఉన్న ఊళ్ళో ఆకలి చేరదు"

"నాగలి భూమిలో నవధాన్యాలు పండుతాయి"

చిన్న విత్తనంలో మహావృక్షం దాగి ఉంటుంది. సకల జనుల ఆకలితీర్చే పదార్థం విత్తనం. పూర్వకాలంలో పండిన పంట నుండి కొంత మేలైనవాటిని బద్రపరిచేవారు. వాటినే మల్లి పొలంలో చల్లేవారు. నేడు అనేకమైన నూతన, శాస్త్రీయమైన పద్ధతులలో తయారు చేయబడిన మేలైన విత్తనాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ విత్తనాల్లో దాగి ఉన్న నిగూఢమైన విషయాలను మన పూర్వికులు ఈ సామెతలలో వ్యక్తపరిచారు.

"విత్తనం కొద్దీ మొక్క', 'విత్తనాలుంటేనే పెత్తనాలు"

"ఇత్తేసి పొత్తుగుడినట్లు"

"క్షేత్ర మెరిగి విత్తనము, పాత్ర మెఱిగి దానము"

"విత్తు మంచిదయితే కాయ మంచిదగును"

"విత్తొకటి వేస్తే చెట్టొకటి మొలుచునా!"

ఈ సామెతలు విత్తనం ప్రాముఖ్యతను తెలుపుతూనే మనిషి జీవితంలోని ఎంతో లోతైన అంశాలను తెలియ పరుస్తున్నాయి.

"కందకులేని దురద కత్తి పీటకెందుకు" ఎట్లాగు జరిగే పనికి మధ్యలో అనవసరమైన వాదన ఎందుకు అని తెలిపే సందర్భంలో ఇటువంటి సామేతలు కని పిస్తుంటాయి.

"రైతు వ్యవసాయం చేయడం వర్షంతో జుదమాడటం వంటిది" అని అంటారు. అంటే వర్షం ఎప్పుడు పడుతుందో తెలియదు. వేసిన పంట చేతికోస్తుందో లేదో తెలియదు. అయినా రైతు అన్నిటికి ధైర్యం చేసి వ్యవసాయం చేస్తాడు. రైతు ప్రకృతికి, ప్రళయానికి ఎదురు తిరిగి పండించే ధాన్యం సమస్త మానవాళి పోషణకు జీవనాదారం. అందుకే రైతు సంక్షేమానికి పూర్వం రాజ్యాలు, నేడు ప్రభుత్వాలు ప్రత్యేకమైన ప్రాముఖ్యతను ఇస్తూ ఉన్నాయి.

"రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దేడ్చిన వ్యవసాయం బాగుపడదు"

"రైతు క్షేమమే రాజు భాగ్యం"

నిజాం కాలంలో రైతు పరిస్థితి దయనీయంగా ఉండేది. ఈ కాలంలో రైతులు భూమి శిస్తు కట్టలేక దొరలకు బానిసలుగా మారేవారు. అందుకే భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేయవలసి వచ్చింది. అతి వృష్టి, అనావృష్టి ఏర్పడి పంట చేతికి రాక శిస్తులో కట్టవలసిన ధాన్యంఅప్పు పడేవారు. దీనిని తర్వాత పంటలో నాగుల కింద జమచేసేవారు. ఆ పంటలో కూడానష్టం వాటిల్లితే నాగులు పెరుగుతూ పోయేవి. ఇలా ఒక్కోసారి పంట పండినా అంతాశిస్తులోనే కట్టబడేది. వేయి పుట్ల ధాన్యం పండించినా రైతుకుతినడానికి తిండి లేని ధీనస్థితిని నిజాం కాలంలో గమనించవచ్చు. దౌర్జన్యం, దోపిడీలతో నాడు బూర్జువావ్యవస్థ అమలయ్యేది. అప్పటికి ఇప్పటికి రైతు దైన్యాన్ని తెలిపే సామెతలు.

"అన్ని పండించిన రైతుకు అన్నమే కరువు"

ఏతాము పాట

ఏతాము పాటలో మనం రైతు కష్టాలను చూడవచ్చు.

ఏ తాముతో, నీరు తోడి, ఎంతో కష్టపడే రైతుకు చివరికి ఏమిలేని దీన స్థితిని మనం చూస్తాం.

"ఏటికేతం బెట్టి
ఎయి పుట్లు పండించి
ఎన్నడూ మెతుకెరుగరన్నా
నేను
గంజిలో మెతుకెరుగరన్నా!
కాల్జేయు కడుక్కొని
కట్టమీన గూసుంటే
కాకి తన్ని పాయెరన్న

కాకి పిల్ల తన్ని పాయెరన్న!
నాదేమి బతుకాయె రన్నా
నేను నాడే సావక పోతిరన్నా"

అంటూ... బాధపడడం గమనిస్తాం.

"అడ్డెడు వడ్ల ఆశకు పోతే తూమెడు వడ్లు దూడ తిని పోయినట్లు" పాడి - పశుపోషణ

"జోడెద్దులకే తెలుసు నాగలి కాడి బరువు"

"గుడ్డెద్దు చేనులో పడ్డట్లు"

"దుఃఖం లేనోడు బర్రెను కొన్నట్టు"

"పొదుగులేని ఆవు పాలిస్తుంటే నాలికలేని పిల్లి నాకేసిందట"

"నవ్విన నాపచేనే పండుతుంది" ఒక సమయంలో ఏమి పనికిరాదని అవహేలనకు గురి అయినా, మరొక సమయంలో చాలా బాగా పండుతుంది అని దీని అర్థం.

"ఉత్తరం చూసి ఎత్తర గంప"

"పడమరన పందికుడా కాలు చాపి పడుకోదు"

ఇవి వాస్తుపట్ల జానపదులకున్న అవగాహనను తెలియచేస్తుంది.

సందర్భాన్ని బట్టి పుట్టినకొన్ని సామెతలు

"బుక్కెడు బువ్వకు భూములు దెగపోయినట్లు"

"గుక్కెడు నీళ్ళకు గుంతను తవ్వినట్లు"

అవసరాన్ని ముందే గ్రహించి జాగ్రత్త పడకుండా అప్పటి అవసరాన్ని బట్టి అప్పటికప్పుడు పడే యాతనను ఈ సామెతలు తెలియచేస్తున్నాయి.

"దున్నపోతు ఈనిందిరా అంటే దొడ్ల కట్టేయ్యరా అన్నట్లు" అవగాహన లేకుండా చేసే పనిని గురించి తెలిపే సందర్భంలో ఈ సామెతలను ఉపయోగిస్తుంటారు.

"అందని ద్రాక్ష పుల్లన" మనకు దక్కని వాటికోసం నకారాత్మక ఆలోచనను పెంచుకుంటే అశాంతికి గురికాకుండా ఉంటారనే నీతిని తెలిపుతుంది ఈ సామెత.

"నిండుకుండ తొణకదు" మేధావి, ఆలోచనాపరుడు ఎప్పుడైన హుందాతనాన్ని ప్రదర్శిస్తాడు అనే సందర్భంలో ఈ సామెతలను వాడుతారు.

"పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు" తమ స్థాయి, ఆర్థిక స్తోమత మరిచి ఇతరులను అనుకరించడమే మనిషి దురాశకు ప్రధాన కారణం. ఇతరులను చూసి వారిలాగా బ్రతకాలనుకోవడం. అలా ఉండలేనప్పుడు అనేక ఇబ్బందులు పడుతారనే సందర్భంలో ఈ సామెతలను ఉపయోగిస్తుంటారు.

## సామెతల్లో జానపదుల ప్రకృతి అవగాహన :

నాగరిక సమాజానికి దూరంగా గ్రామాలలో నివసించే వారు జానపదులు. జానపదులు ప్రకృతిప్రేమికులు. వీరు చేసే ప్రతి పని పంచభూతాలు (గాలి, నీరు, అగ్ని, భూమి, ఆకాశం)లను అనుసరించి చేస్తారు. ప్రకృతి నుంచే జానపదలు అన్నీ అలవర్చుకుంటారు. ఈ ప్రకృతి అనుసరించి సూర్యోదయం, చంద్రోదయం, కాలమానం ప్రకారం గ్రామీణ ప్రజలు నియమాలను ఎర్పరుచు కుంటారు. జానపదులువ్యవసాయం చేసే సమయంలో వర్షాకాలం, శీతాకాలం, ఎండాకాలం అనుత్రికాలాలను అనుసరించి క్రమబద్ధమైన వ్యవసాయం చేస్తారు. ఏ కాలంలో ఏ పంటలు పండుతాయి. ఏకాలంలో వర్షాలు వ్యవసాయానికి అనుకూలంగా పడుతుంది. అనే విషయాలు ప్రతిదీ ప్రకృతి నుంచి అవగాహన చేసు కుంటారు. ఆ విధంగా జానపదులు స్వతహాగా తాము చేసేపనిలో నుంచి అసంకల్పితంగా లేదా సంకల్పితంగా వారు మాట్లాడే భాషలోకొన్ని జాతీయాలు, సామెతలు, నుడికారాలు, పొడుపు కథలు పుట్టుక రావడం అనేదిజరిగి ఉంటాయి. ఇవి ప్రకృతి అవగాహనలో నుంచి మాత్రమే జనించి ఉంటాయి అని చెప్పవచ్చు. అందుకే గ్రామీణ ప్రజలకు, జానపదులకు ప్రకృతితో విడదీయరాని అనుబంధం కలిగి ఉంటారని చెప్పవచ్చు. వారి దగ్గర నుంచి వచ్చిన కొన్ని సామెతలను ఈ వ్యాసంలో విశ్లేషించడం జరిగింది.

## ముగింపు :

ఏభాషకైనా జాతీయాలు, సామెతలు, పొడుపు కథలు, అలంకారం, శోభను చేకూరుస్తాయి.ఇవి సామాజిక చిత్రికకు దర్పణం పడుతాయి. నీతిని, ధర్మాన్ని, సంఘ జీవనాన్ని, కలిసికట్టుతనాన్ని నేర్పుతాయి.సమిష్టిసామాజిక

ప్రయోజనానికి ప్రాధాన్యం వహిస్తూ, సంభాషణల్లో ప్రావీణ్యాన్ని, కళాత్మకతను ప్రదర్శిస్తాయి. ప్రాచీన కాలం నుంచి వీటికి ఊపిరి పోసి నిత్యం విస్తృతంగా వినియోగించింది జానపదులే. కానీ మన పూర్వీకులతో పోల్చుకుంటే నేడుగ్రామాలలో తప్ప పట్టణాలలో, చదువుకున్న వారిలో వీటి ఉపయోగం చాలా తక్కువగా కనిపిస్తూ ఉంటుంది. ఈ ఆధునిక ప్రపంచంలో దూసుకొస్తున్న ఈసాంకేతికత, యాంత్రికత ప్రభావంతో వీటిని నిత్యం ఉపయోగించే వారి శాతంరోజురోజుకూ తగ్గుతుందనే చెప్పాలి. నేటి యువత సంభాషణలో వీటి ఉపయోగం చాలాతక్కువగా కనిపిస్తూ ఉంటుంది. దానికి గల కారణం మన పూర్వీకులు మనకు నేర్పలేకపోవడం. నేటి యువత పరభాష మోజులో పడి మాతృభాష, సొంత భాషలోని మాధుర్యాన్ని మర్చిపోవడం అనేది మనకు కనిపిస్తూ ఉంది. కాబట్టి నేటి యువతకు మాతృభాషను నేర్పడంతో పాటు భాషలోని సౌందర్యాన్ని జాతీయాలను, సామెతలను, పొడుపుకథలను, అలంకారాలను ఉపయోగించి వాటిలోని సౌందర్యాన్ని ఆస్వాదించే విధంగాఅలవాటు చేయడం భాషలోని సామెతలను రక్షించడానికి మనం చేయవలసిన ముఖ్యమైన పని.

**ఉపయుక్త గ్రంథాలు :**


1. జానపద సాహిత్యస్వరూపం - డాక్టర్ఆర్ వి ఎస్ సుందరం.
2. తెలుగు జానపద విజ్ఞానం సమాజం %-% సాంస్కృతి- సాహిత్యం,-ఆచార్య నాయిని కృష్ణకుమారి.
3. తెలుగు సామెతలు- పి రాజేశ్వరరావు.
4. తెలుగు జానపద విజ్ఞానం - అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం.


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# సూర నవల – దళిత జీవిత చిత్రణ



– జి. కృపాకర్

పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

ప్రపంచవ్యాప్తంగా ఎక్కడో ఒకచోట వివక్ష అనేది ఏదో ఒక రూపంలో ఉంటూనే ఉంది. దక్షిణాఫ్రికా, అమెరికా లాంటి దేశాల్లో తెల్లజాతీయులు, నల్ల జాతీయుల పట్ల వివక్ష చూపిస్తే, భారతదేశంలో దళితులు వివక్షకు గురిఅవుతున్నారు. దక్షిణాఫ్రికా, అమెరికాలో నలుపు తెలుపు అనే భేదాభిప్రాయాలు ఉంటే, మనదేశంలో కుల సమస్య ప్రధానంగా కనబడుతుంది. భారతీయులు ఇతర దేశాలకు వెళ్ళినప్పుడు (Black) గా, నల్లజాతీయులుగా వివక్షకు గురైన (సంఘటనలు ఉన్నాయి) కూడా స్వదేశంలో మాత్రం క్రింది వర్గాల వారిని వివక్షకు గురి చేస్తున్నారు. భారతదేశంలో జరుగుతున్న కుల సమస్య లను చూసి ఇప్పుడు మనం అలరించే సాహిత్యం కాదు రాయాల్సింది, ఆలోచింపచేసే సాహిత్యం రాయాలంటారు దళిత కవులు - రచయితలు. దళిత్ అనే పదానికి అర్థం ఖండించబడిన, చీల్చబడిన వెలివేయబడిన అర్థా లున్నాయి. 'Dalits' అంటే broken or reduced to piece generally అనే అర్థాలు ఆంగ్ల నిఘంటువుల్లో ఉన్నాయి.

సమాజంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారు ఎలా పలు రకాల దోపిడీలకు గురి అవుతున్నారో, అడుగడుగున వారు అనుభవిస్తున్న అవమానాలు, వారు సామాజికంగా, ఆర్థికంగా ఎలా అణచివేత కాబడు తున్నారు, వారు విద్యకు దూరం కావడానికి గల కారణాలు, వారి కుటుంబ పరిస్థితులు, వారి వృత్తులు, ఆచార - సాంప్రదాయాలు, దళితుల జీవన విధానాన్ని ఈ సూర నవల తెలియజేస్తుంది.

సూర నవలను 2004 సంవత్సరంలో భూతం ముత్యాలు రచించారు. భూతం ముత్యాలు జూన్ 10, 1971న నాంపల్లి మండలం తిరుమలగిరి గ్రామంలో భూతం మల్లయ్య - మల్లమ్మ దంపతులకు జన్మించారు. ఇతను వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు అయినప్పటికీ, ప్రవృత్తి రీత్యా నవలలు, కథలు, కవిత్వం, నాటకాలు రాస్తుంటారు. సూర నవలతో పాటు భూతం ముత్యాలు మరికొన్ని రచనలు చేశారు. 2003లో 'దుగిలి' దళిత కవిత్వం రచించారు. ఇందులో దళితుల జీవితాలు, సంస్కృతి, భాష గురించి కన్పిస్తుంది. 2007లో 'పురుడు', 2010లో 'బేగరి కథలు', 2012లో 'ఇగురం', 2013లో 'మాండలికం' (తెలంగాణ కులవృత్తి పదకోశం) అనే డిక్షనరీ రాశాలు 2014లో 'బుగాడ కథలు' 2015లో 'నియతి' (నా ఆటోగ్రఫీ), 2017లో దగ్ధం దళిత కథలు రాశారు.

2016లో మొగలి నవల, 2018లో చదువు నాటకం, కూలటకం నాటకం 2021లో మాలచ్చుమ్మ, ఇంకా దనస్తారి సాహిత్య వ్యాసాలు, మాలపల్లి కథలు మొదలైనవి రచించారు.

ఎన్నో బహుమతులు, సన్మానాలు భూతల ముత్యాలు అందుకున్నారు. 2005లో హైదరాబాద్‌లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన దళిత సాహిత్య సదస్సులో ఆయన రాసిన రచనలకు సన్మానం పొందారు. 2013లో మునుగోడు మండలం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందడం జరిగింది. 2017లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. 2017లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ నవల 'మొగిలి'కి గాను భూతం ముత్యాలను సన్మానించడం జరిగింది.

సూర నవలలో ప్రధాన పాత్రలు : 1) సూర(డు), 2) చెన్నయ్య, 3) చెంద్రి, 4) జయ, 5) నాగిరెడ్డి. ఈ నవలలో సూరి(డు) కథానాయకుడు. అతని తల్లి దండ్రులు చెంద్రయ్య - చెంద్రి. అతని భార్య జయ. సూర(ని)ది పేద దళిత కుటుంబం. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి. గ్రామంలో కరువు సంభవించడం వల్ల సూర(ని) కుటుంబం హైదరాబాద్ పట్టణంకు వలస వెళ్ళడం జరుగుతుంది. పట్టణంలో అతని తండ్రి చిన్నయ్య రిక్షాను త్రొక్కడం, తల్లి ఇండ్లల్లో పనిచేసి బ్రతుకుతున్నారు. కొంతకాలం తరువాత పట్టణం పని మీద ఊరికి సంబంధించిన కాశీరెడ్డి, బురాను, నాగిరెడ్డి అనే పెద్దలు వచ్చి, సూర(ని) కుటుంబం ఉంటున్న గుడిసె దగ్గరకు వచ్చి, సూర(ని) తండ్రికి హాస్టల్లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి అందుకు పదివేల రూపాయలు కావాలంటారు. సూర(ని) తండ్రి అతనికున్న భూమిని అమ్మి పటేల్‌కి ఆ డబ్బులు ఇవ్వడం, ఎంతకీ ఉద్యోగం రాకపోవడం, పటేల్ మోసం చేయడం, తిరిగి సూర(ని) కుటుంబం సొంతగ్రామం చేరుకోవడం, ఆ ఊర్లో చదువుకున్న ఏకైక దళిత వ్యక్తి సూర(డు). సూరీడు ఆ ఊళ్ళో ఉన్న దళిత కుటుంబాలను ఏకం చేసి వారిని చైతన్యవంతులుగా చేయడం, దళిత పిల్లలకు చదువు చెప్పడం జరుగుతుంది. సూరడు కాలేజీ చదువుతున్నప్పుడు అదే గ్రామానికి చెందిన ఉన్నత వర్గపు అమ్మాయి జయతో పరిచయం ఏర్పడి అది ప్రేమగా మారి పెళ్ళి చేసుకోవడం ఉన్నత వర్గపు పెద్దలు జీర్ణించుకోలేకపోయారు. అదను చూసి సూర(ని)పై దాడి చేయడం జరుగుతుంది. సామాజికపరంగా అగ్రవర్ణాలు దళితుల నడుమ కొనసాగుతున్న ఆధిపత్య పోరాటం చివరకు హత్యలు ఖూనీలతో నవల కథ ముగుస్తుంది.

నవలలో పెత్తందార్ల ఆధిపత్యాన్ని ఎదురించే విద్యావంతుడైన సూర(డు) చదువు కొరకు పట్టణం వెళ్ళడం తిరిగి పల్లెకు రావడం, వచ్చి తన జాతి ప్రజలను చైతన్యం చేయడం సూర(ని)లో ఉన్నత ఆదర్శ భావాలు కన్పిస్తాయి. ముందుండి నడిపే నాయకుడి లక్షణాలు ఈ పాత్రలో (సూర) రచయిత పరిపుష్టం చేశారు. ఎక్కడైతే విద్యాజ్ఞానం ఉండదో అక్కడ అజ్ఞాన పోకడలు, మూఢ నమ్మకాలు, అంధ విశ్వాసాలు ఎక్కువగా పేరుకుపోతాయి. ఒక విషయం మీద గానీ, సమస్య మీదగానీ తార్కిక శాస్త్రీయమైన కోణాలతో ఆలోచనలు చేయక గ్రుడ్డిగా నమ్మడం జరుగుతుంది. వాటిని ఆధారం చేసుకొని ఉన్నతవర్గం వారు క్రింది వర్గం వారి శ్రమ, ధనంను, శీలంను దోచుకోవడం అలాంటి సమాజంలో పుట్టిన దళిత నాయకుడు సూర(డు). తన విద్యా విజ్ఞానం వలన మూఢ విశ్వాసాలను కూకటవేళ్ళతో పీకేసి ప్రజలను చైతన్యం చేసిన సంఘటన చూడవచ్చు. సూరి పాత్ర ద్వారా రచయిత శాస్త్రీయమైన ఆలోచనలు మనకు కల్గిస్తాడు. ఈ నవలలో చెన్నయ్య - చెంద్రి ధనం దోపిడీకి గురైతే, రంగి అనే స్త్రీ శీలం దోపిడీకి గురౌతుంది. దళితులు శ్రమ దోపిడీయే కాకుండా ధన, మాన దోపిడీ ఏ విధంగా ఉన్నత వర్గాలు చేస్తున్నాయో నాగిరెడ్డి పాత్రలో చూడవచ్చు. అంటే దళిత జీవితాల్లో ఈలాంటి సంఘటనలు జరగిన ఎలాంటి ప్రతిఘటన చర్యలు, లేకపోవడం దోపిడీదారులకు ప్రోత్సాహాన్నిచ్చినట్టవుతుంది. నవలలో కాకుండా నేటి సమాజంలో కూడా దళిత స్త్రీలపై, మహిళలపై అమ్మాయిలపై జరుగుతున్న హత్యాచారాలు, అఘాయిత్యాలు మనం నేటికీ చూస్తూనే ఉన్నాం.

నవలలో ఈ సంఘటనలు నేటికి ఈ సమాజంలో జరుగుతున్న దళిత శ్రమ, ధన, శీల దోపిడీలకు వాస్తవంగా అద్దం పడుతుంది.

రచయిత పూలే - అంబేడ్కర్ భావజాలం కలవాడని సూరి పాత్ర ద్వారా తెలుస్తుంది. "ప్రపంచాన్ని మార్చే శక్తి చదువు ఒక్కటే" అనే సత్యాన్ని గ్రహించి సూర(డు) తన గూడెంలో పాఠశాల పెట్టి అందరు చదువుకునేట్లు చేశాడు. దళితుల్లో ఉన్న విద్యావంతులు, ధనవంతులు వారు తమ జాతి ప్రజలకు చేయవలసిన బాధ్యతలను, విధులను గుర్తుకు చేస్తున్నారు. ఈ సూర పాత్ర ద్వారా రచయిత. ఈ నవలలో సూరి పాత్ర ఆదర్శనీయమైనది. విద్యను అందుకున్న వ్యక్తి జీవితం, సమాజం పట్ల వారు చేయవలసిన చేస్తున్న పాత్ర సూర(ని)లో కన్పిస్తుంది.

పదివేలు ఇస్తే హాస్టల్లో ఉద్యోగం ఇప్పిస్తానంటే నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోయినా కూడా అదగడం గానీ, ప్రతిఘటించడం గానీ చెంద్రి-చెన్నయ్య చేయలేదంటే వారి విద్యాజ్ఞానం, ఆర్థికబలం లేదని అర్ధమవుతుంది. ఈ రెండు ఉంటే మోసపోక అన్యాయాన్ని ఎదురించే వారు. దళితుల దగ్గర భూములు లాక్కోవడం వారి పేరున బ్యాంకులో లోన్లు కాజేయడం, దౌర్జన్యాలకు, అక్రమాలకు ప్రతీకగా నాగిరెడ్డి పాత్ర ద్వారా తెలుస్తుంది.

విద్యావంతుడైన సూరీ(డు) ఉన్నత వర్గానికి చెందిన జయను పెండ్లి చేసుకోవడం, ఈ వర్ణాంతరంతో దొరలు, పటేండ్లు జీర్ణించుకోలేకపోవడం, సూరనిపై దాడులు చేయడం నేడు దళితులపై జరుగుతున్న పరువు హత్యలకు అద్దం పడుతుంది. రంగీపై నాగిరెడ్డి, చెంద్రిపై కాశీరెడ్డి లైగింక వేధింపులు నేటి దళిత స్త్రీలపై, మహిళలపై జరుగుతున్న హత్యాచారాలు, అఘాయిత్యాలకు సాక్ష్యాలుగా కన్పిస్తుంది.

పటేండ్ల నుండి తమ జాతిని రక్షించడానికి సూరీడు పట్టణం నుండి గ్రామానికి తిరిగి రావడం, ప్రజాస్వామ్యం వైపు దళితులు అడుగులేసేట్లు చేయడం, 'పూలే - అంబేడ్కర్' పాఠశాల పెట్టి ప్రజలను చైతన్యవంతులుగా, విద్యావంతులుగా చేయడం, మూఢనమ్మకాల నుండి తన జాతి ప్రజలను బయట పడేయటం, చదువుకునేటప్పుడు సూరినికి చదువు ఆర్థికభారం కావడం, దళితులు చదువుకొనేటప్పుడు ఎదుర్కొంటున్న సమస్యల వలన ఉన్నత విద్యను అందుకోలేకపోతున్నాడని సూర పాత్ర ద్వారా తెలుస్తుంది. పటేండ్ల పీడ నుండి విముక్తి కావడానికి పట్టణం వెళ్ళినా కూడా దళిత కుటుంబాలు ఏదో ఒకరకంగా దోపిడీకి గురి అవుతూనే ఉన్నట్లు చెన్నయ్య - చెంద్రి పాత్రల ద్వారా అర్థమవుతుంది.

ఈ నవలలో సూర(డి) పాత్ర ఆదర్శవంతమైంది. సూర(డు) ప్రజానాయకుడు, బాధ్యత గల పౌరుడు, సామాజికవేత్తగా, సమసమాజాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఆకాంక్షించే వ్యక్తిగా, దళితుల సూరడుగా చెప్పవచ్చు.

"అప్పుడప్పుడు ఎవరో ఒకరు త్యాగం చేయాలి లేకుంటే మనుగడ ఉండదు మరి" అనే సూర(ని) మాటలు అతడిని ప్రజానాయకుడిని చేశాయి. సూరని జీవితంలో జరిగిన సంఘటనలు, రచయిత తెల్పిన మోసాలు, దోపిడీలు, అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, అఘాయిత్యాలు నిత్యం ఏదో ఒకచోట దళితుల జీవితాల్లో జరుగుతున్నాయి.

### ఈ నవలలో దళితులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు :

1) దళితుల కుల వివక్షకు గురికావడం
2) దళితులకు విద్య లేకపోవడం - అందకపోవడం
3) దళితుల యొక్క ధనాన్ని, శీలాన్ని, శ్రమను దోపిడి చేయడం.
4) కులాంతర వివాహం చేసుకొన్న దళితులపై దాడులు, పరువు హత్యలు చేయడం.
5) దళితులు ఉన్న కాస్త భూమిని కోల్పోవడం.
6) దళిత అమ్మాయిలపై, మహిళలపై, హత్యాచారాలు, అఘాయిత్యాలు జరగడం.
7) దళితులను వెలివేయడాలు, అవమానించడాలు చేయడం.
8) కనీస అవసరాలు తీర్చుకొనే స్థితిలో కూడా వారి కుటుంబ ఆర్థిక వ్యవస్థలు లేకపోవడం.

9)పేదరికంలో ఉన్న దళితులకు ఖర్చులు సృష్టించడం.

10) ఉపాధి - ఉద్యోగ అవకాశాలు లేకపోవడం.

## ముగింపు :

కుల వివక్ష పోవాలనేది మాటలకే పరిమితం అయ్యింది. పరిస్థితులను బట్టి ఈ వివక్ష రూపాన్ని మార్చుకుటుంది. కానీ వివక్ష మాత్రం పూర్తిగా పోలేదు. ఈ నవలలో కులాంతర వివాహం చేసుకొన్న దళిత యువకుడిపై దాడులు చేయడమనేది, ఈ మధ్య కాలంలో దళిత వ్యక్తులపై జరిగిన పరువు హత్యలు ఉదాహరణగా చెప్పవచ్చు. దళిత జీవితాలు బాగుపడాలన్నా, వారు అభివృద్ధి చెందాలన్నా వారిపై దాడులను ఖండించాలి. ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక ఫలాలు పూర్తి స్థాయిలో దళితులకు అందాలి. నవలను రచయిత నల్గొండ మాండలికంలో రాశారు. మొదటి తరం దళితులు మోసాలకు, అన్యాయాలకు, దోపిడీలకు, వివక్షకు గురై వారు సామాజికంగా, ఆర్థికంగా అణగ ద్రొక్కబడితే కొంతవరకు విద్యను అందుకున్న రెండవతరం దళితులు చైతన్యవంతులై వారి సమస్యలను, ప్రతిఘటించడం, వాటిని తొలగించే ప్రయత్నం చేయడం ఈ నవలలో కన్పిస్తుంది. సూర నవల వారి జీవితాలను, వారి వృత్తులను, ఆచార సాంప్రదాయలను, వారి జీవన విధానాన్ని ప్రతిబింబింపజేసింది. ఈ నవలలో సంఘటనలు ప్రతి దళితుడిని కూడా వారివారి జీవితాల్లో తొంగి చూసుకున్నట్లు ఉంటుంది. సమాజంలో కుల ప్రభావం ఎంత వరకు అల్లుకొని ఉందో ఈ నవలలో స్పష్టంగా కన్పిస్తుంది. సమాజంలో కుల వివక్షను నిర్మూలించాల్సిన అవసరం ఉంది.

## ఉపయుక్త గ్రంథాలు :


1. సూర నవల - భూతం ముత్యాలు.
2. నవలా శిల్పం - వల్లపాటి వెంకట సుబ్బయ్య.
3. తెలంగాణా దళిత సాహిత్యం, సంస్కృతి, కళా రూపాలు - తెలంగాణా సారస్వత పరిషత్, హైదరాబాద్.


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# ఉదాత్త భావాల ఉత్తమ మహిళలు – గుంటూరు సీమ రచయిత్రులు



– డోకుబుర్ర సుబ్బారావు
పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, టి.జి.టి. ఎ.పి. మోడల్ స్కూల్, శంఖవరం.

– ఆచార్య జర్రా అప్పారావు, తెలుగు విభాగం, ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్టణం.

**ఉపోద్ఘాతం :**

ఆంధ్ర మహోన్నత చరిత్రలో గుంటూరు జిల్లా ఒక ముఖ్య భాగస్వామి. సాంస్కృతికంగా, సాంఘికంగా, రాజకీయంగా మరియు గొప్ప చరిత్ర కలిగిన జిల్లా. ఒక జాతి పురోగమనానికి గత చరిత్రకు దాని పరిణామ క్రమాన్ని గమనించడం అవసరం. అదేవిధంగా తెలుగు సాహిత్య చరిత్రలో గుంటూరు సీమ చరిత్ర కూడా విడదీయరాని భాగం. ఒక ప్రాంతపు సాహిత్య చరిత్ర ఆ ప్రాంతపు సాంస్కృతిక మరియు సామాజిక జీవనం పట్ల ఒక సమ్యక్ దృష్టి మరియు ఒక స్పష్టమైన అవగాహన కలిగి ఉంటుంది. గుంటూరు సీమలో ఎంతోమంది సాహితీవేత్తలు ఉన్నారు. వారిలో గేయం, వచన, కవిత, నవల, నాటకం, విమర్శ, అనువాదం మొదలగు ప్రక్రియలలో కృషి చేసినవారు అగ్రస్థానం అందుకున్న వారు అనేకమంది రచయితలు ఉన్నారు. వీరిలో స్త్రీ మూర్తులు రచయిత్రులు ప్రముఖులు. నేటి భారతీయ మహిళా విద్య, రాజకీయ, మీడియా, కళలు, సంస్కృతి, సేవావిభాగాలు, విజ్ఞాన సాంకేతికరంగాలు వంటి అన్ని రంగాలలో తమదైన స్థానం సంపాదించుకున్నారు.

**ప్రముఖ తెలుగు రచయిత్రులు :**

తెలుగు సాహిత్య చరిత్రలో మహిళా రచయిత్రులు తమదంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ గుంటూరు సాహిత్య చరిత్రలో గేయం, వచన కవిత్వం, కథానిక, నవల, నాటకం, బాల సాహిత్యం, విమర్శ మొదలగు రంగాలలో గొప్పగా కృషి చేసిన వారిలో స్త్రీ రచయిత్రులు ముఖ్యులు. గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా రేటూరు గ్రామ వాస్తవ్యులైన దొప్పలపూడి అనసూయదేవి, ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ, ఉన్నత లక్ష్మాయమ్మ కనపర్తి వరలక్ష్మమ్మ ఆధునిక రచయిత్రులు నల్లూరి రుక్మిణి, వట్టికొండ విశాలాక్షి, కె. లక్ష్మీరఘురామ్, వాసిరెడ్డి సీతాదేవి, పి. సత్యవతి, ఓల్గా మొదలగు ఎందరో రచయిత్రులు వారి వారి రచనల ద్వారా స్త్రీలను చైతన్య పరిచారు.

**రచయిత్రుల పరిచయం :**

ఆధునికాంధ్ర స్త్రీ వాఙ్మయమున 'శ్రీమతి కనపర్తి వరలక్ష్మమ్మ' గారు జాతీయమైన భాషను రచనలు చేసిన వారు. శ్రీ కేసరి గారు ఈమెకు ప్రప్రథముగా స్వర్ణ కంకణం ఇచ్చి బహుకరించారు. గద్య వాఙ్మయమున శారదా లేఖల రూపమున వీరు ఆంధ్ర ప్రజలకు బాగా పరిచయమున్న వ్యక్తి. వీరి రచనలలో గద్యమునకు చాలా ప్రాధాన్యతను ఇచ్చారు. వీరి శారదా లేఖలు సంఘమున గల ఆయ

కాలపు సమస్యలన్నింటిని పరిష్కరించుచు తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ రచనలు చేశారు.

శ్రీమతి కనపర్తి వరలక్ష్మమ్మ గారి జననం 6 అక్టోబర్ 1896న పాలపర్తి శేషయ్య - హనుమాయమ్మ గార్లకి జన్మించారు. శ్రీ కనపర్తి హనుమంతరావు గారితో వివాహం జరిగింది. బాపట్ల వీరి నివాసం. తమ సోదరుడు నరసింహరావు గారు చిన్నతనం నుండి ఈమెను బుజ్జగించి చదివించినట్లు కొన్నిచోట్ల ప్రస్తావించారు. ఆనాడు స్త్రీ విద్య పట్ల ఎంతో వ్యతిరేక భావాలు ఉండేవి. ఈ విషయం వీరేశలింగం గారి కాలంలో వారికి ఎక్కువగా తెలియును. ఆ కాలంలో తన సోదరుని సహాయంతో విద్యను అభ్యసించి, నేర్చిన విద్యను సాఫల్యం చెందినట్లు రచనలు చేసి సంఘాలు, సమాజంలు స్థాపించి స్త్రీ జనసేవకు ఎందరో పాటుపడ్డారన్నది ఎంతో సాహస కార్యం అనేది అతిశయోక్తి కాదు. అట్టి వారిలో శ్రీమతి కనపర్తి వరలక్ష్మి గారు ఒకరు. ఆమె సుమారు 20 సంవత్సరాల పాటు బాపట్ల నుండి స్త్రీ హితేషిని మండలిని అనే సంస్థను స్థాపించి ఏకాధిపత్యముగా పాలించారు. తమ అనుచరవర్గం తమ మాట పలుకుబడి చేత ఎదురులేకుండా ఏలుకొనగల సమర్థత కలిగినవారు. భద్రాచలమందు జరిగిన అఖిల భారత మహిళా సభ శాఖ అను ఆంధ్ర రాష్ట్ర మహిళా సభకు అధ్యక్షపీఠమలంకరించారు. ఈమె కాంగ్రెస్ భక్తులురాలు. హిందీ భాషభిమానిగా పేరు ప్రఖ్యాతి గాంచారు. వీరేశలింగం పంతులు మొదలగు వారిచే ఆంధ్ర వాఙ్మయమున, ఆధునిక గద్య సారస్వతమున బిజావాపము గావింపబడినది. అప్పటి నుండి గద్య రచనయందు ఎనలేని సేవ చేసిన వారిలో శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మ ఒకరు. శ్రీమతి వింజమూరి వెంకటరత్నమ్మ గారిచే నడపబడిన 'అనసూయ' పత్రికకు వీరు కథలు, వ్యాసాలు రాసేవారు. తరువాత 'గృహలక్ష్మి'కి వీరు నిత్య పూజారియై కేసరి గారిచే శారదాలేఖ రచనకు స్వర్ణకంకణ బహుమతి అందుకున్నారు. శారదాలేఖలో ఆయా కాలమునకు చెందిన బహువిధ సమస్యలను సమగ్రంగా చర్చించారు. జాతీయమగు తెలుగు రచించారు. 'అపరాధిని', 'వసుమతి' అను సాంఘిక నవలలను 'వరద రాజేశ్వరీయను' చారిత్రక నవలను 'పెన్షన్ పుచ్చుకున్న నాటిరాత్రి' వంటి ఎన్నో కథలను ప్రహసనములను, సంభాషణలను, వ్యాసములను వీరు నేర్పుతో రచించారు. 1926 సంవత్సరమున ముద్రితమైన 'ద్రౌపది మాన సంరక్షణం' మరియు 'సత్యద్రౌపది సంవాదము' అను రెండు ద్విపద కావ్యములు వీరు రచించారు. 'పద్మ' రేడియో నాటకం 'ఓటు పురాణము' మరియు 'మహిళా సభలో బుర్రకథ' వీరి ఆధునిక రచనలు. మీరు నిరంతరం రేడియో ప్రసంగాలను చేసేవారు. అనాథాశ్రమం, వృద్ధాశ్రం అందరికి తెలుసు కానీ అమ్మాయిలపై అత్యాచారాలు లైంగిక వేధింపులు, హింసలు పెరిగిన సందర్భంలో అత్యవసరమైన 'కన్యాశ్రమం' అనే ఒక కథనం శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మ 1960లోనే రాసిన కథ. దీనితో ఆమె ఎంతో ముందుచూపు కలవారో అర్థం చేసుకోవచ్చు. స్వాతంత్ర్యానికి పూర్వమే బాల్య వివాహాలు, సతీ సహగమనం నిరాటంకంగా సాగుతున్న కాలంలో కన్యల గురించి ఆలోచించిన గొప్ప రచయిత్రి కనుపర్తి వరలక్ష్మమ్మ. వరకట్నం అనే దురాచారానికి సాంఘిక దురాచారాలకి బలౌవుతన్న ఎందరో బాలికల సంక్షేమాన్ని ఆలోచించి ఈ కథను పాఠకుల ముందుంచారు. ఉదాత్త భావాల ఉత్తమ రచయిత్రిగా కనుపర్తి వరలక్ష్మమ్మ పేరు గడించారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ఉత్తమ రచయిత్రి అను బిరుదును పొందారు. "నా జీవము ధర్మము, నా మతము నీతి, నా లక్ష్యం సతీశ్రేయము" ఈ మూడింటిని సమర్ధించుటకే నేను చేత కలము భూనితిని అని ప్రకటించుకుని జీవితాంతం ఆ మాటను నిలుపుకున్నారు. ఆ బాటనే నడిచారు వరలక్ష్మమ్మ. వరలక్ష్మమ్మ కలం పట్టే నాటికి దేశ ప్రజలలో స్వాతంత్ర్య కాంక్ష తీవ్రమైనది. గాంధీజి ప్రభావం ఎక్కువైంది తెలుగునాట. కందుకూరి వీరేశలింగం సంఘ సంస్కరణ ఉద్యమం నూతన భావాలను ఆవిష్కరిస్తోంది. బాపట్లకే చెంది మహిళాభ్యుదయానికి కృషి చేస్తున్న సీతమ్మా వీరేశలింగం శిష్యురాలు, కొటికలపూడి సీతమ్మ, ఉన్నత లక్ష్మీనారాయణ, లక్ష్మీబాయమ్మ దంపతులు, రాయసం వెంకట శివుడు రత్నమ్మ దంపతులు

పరిచయం, సాన్నిహిత్య కనుపర్తి వరలక్ష్మమ్మను ముందుకు నడిపాయి. సరోజిని నాయుడు, దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ వంటి మహిళా నేతల అభిమానం, ఆదరణ ఆమెకు స్ఫూర్తినిచ్చాయి.

"ఓ గాంధీ! ఓ దీనమందార
యో భారతీపుత్ర
యో దివ్య చరిత్ర
దేశదాస్య విముక్తాయ దివ్యదర్శాభివర్ధినే
అహింసాతత్వ బోధయ ఆనందదాయచ
మంగళం..
మహాత్మ గాంధీ నామాయ
మహానీయాయ మంగళం" అని గాంధీ దండకం వల్లించి గాంధీకి మంగళం పాడిన గాంధీ ఆరాధ్యురాలు శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మ. కాంగ్రెస్ పార్టీ సభ్యురాలై, స్వాతంత్రోద్యమ కార్యకలాపాలలో పాల్గొన్న దేశభక్తురాలు కనుపర్తి వరలక్ష్మమ్మ. 'నమో ఆంధ్రమాత' అంటూ స్తుతించిన తెలుగుతల్లి ముద్దుబిడ్డ కనుపర్తి వరలక్ష్మమ్మ.

"ఓ పల్లెటూరి భాగ్యశాలి!
ఎల్లకాలము ఇటులే ఉంటావా?
నిదురలేని కనులు తెరచి
నీదు మేలు చూచుకోకా..
సొంతరాజ్యం వచ్చెనని
సోదలు ఏమి అణగలేదు
నీదు బానిసత్వం అట్లే
నిలిచిఉన్నది చూడుమమ్మా!" అని ప్రబోధ గీతము ఆలపించిన గ్రామీణ ప్రజా శ్రేయోభిలాషి వరలక్ష్మమ్మ. ఈమె తొలితరం రచయితలలో కథా రచన కొనసాగించిన వారిలో మహిళా రచయితలలో ప్రముఖులు. ఆనాటి ప్రసిద్ధ పత్రికలైన 'భారతి, గృహలక్ష్మి, అనసూయ, వినోదిని, ఆనందవాణి, కళ్యాణిలలో ప్రచురితమైనాయి. వీరి కథలు తొలుత శిష్ట వ్యవహారికంలోనూ తరువాత వ్యవహారిక భాషలోకి తన కథలలో స్థానం కల్పించారు. గుంటూరు, కృష్ణా ప్రాంత భాషలో కథలు సంభాషణలో ఆహ్లాదం కలిగిస్తాయి. సంభాషణల ద్వారా నడిచిన కథలో అద్భుతమైన పాత్రోచిత సంభాషణ వినిపిస్తోంది. ఈమె కథల్లో కొన్ని స్వాతంత్రోద్యమ కాలంలోని సంఘటనలను మరియు ఆనాటి కాలంలో సంఘ సంస్కరణోద్యమం గూర్చి కనిపిస్తాయి.

శ్రీమతి 'కె. లక్ష్మీరఘురామ్' తెలుగు సాహిత్యంలో ఒక ప్రసిద్ధ పేరు. 1920 సంగం జాగర్లమూడి, తెనాలి తాలూకా, గుంటూరు జిల్లాలో జన్మించారు. ఆంగ్లం, హిందీ, తమిళం, కన్నడం, ఫ్రెంచి భాషలలో విశేష పరిచయం కలిగి ఉన్నారు. 'ఆంధ్ర మహిళా' పత్రికకు సంపాదకులుగా ఉన్నారు. దేశాభ్యుదయం, మహిళా కర్తవ్యం గృహనిర్వాహణ వంటి సమస్యల మీద పలు ఉపన్యాసాలిచ్చారు. ఆకాశవాణిలో ప్రసంగాలు చేశారు. వీరి ప్రముఖ రచనలు కనువిప్పు, చిల్లిగవ్వ, మొగిలిపొట్లం కథా సంపుటాలు ప్రముఖమైనవి. సింగినాదం, హాస్కు, ధన్యజీవులు మొదలగు రచనలు తెలుగు సాహితీ చరిత్రలో మంచి గుర్తింపు తెచ్చాయి.

గుంటూరు జిల్లా కొలకలూరు గ్రామంలో 1940లో జన్మించారు. సత్యవతి గారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆంగ్లంలో పట్టభద్రులయ్యారు. తెలుగు సాహిత్యంలో ఎన్నో రచనలు చేశారు. ప్రత్యేకంగా కథా ప్రక్రియలో కృషి చేశారు. సమాజంలో సగభాగం అయిన స్త్రీకి పురుషునితో సమానత్వం లేనిదే, సమసమాజం రావడానికి ఒక మెట్టు కూడా వెయ్యలేం. కులాలు మతాలు వర్గాలు స్త్రీలు పురుషులు అంటూ ఇంత అసమాత్వం ఉండగా సమ సమాజం కోసం అన్నింటా అగ్రస్థానంలో ఉన్న వారితో కలిసి కృషి చేయడం ఎలా సాధ్యం? సమాజంలో పితృస్వామ్య భావాలు పురుషాధిక్యత పోనిదే స్త్రీల సమస్యలు తీరవు" అంటూ స్పష్టమైన బావాలతో శ్రీమతి సత్యవతి సాహిత్య సృజన చేస్తూ ముందుకు సాగు తున్నారు. తెలుగు స్వాతంత్ర్యంలో మొదటి కథ 'గ్లాసు పగిలింది' ప్రచురితం అయింది. 1997 సంవత్సరానికి చాసో స్ఫూర్తి సాహితి పురస్కారం అందుకున్నారు. 1970 నుండి కథా రచన చేస్తూ 'మంత్రినీడ' కథా సంపుటి 1975లో నవభారత్ బుక్ హౌస్ పి. సత్యవతి గారిని సాహితీలోకానికి పరిచయం చేసింది. 1998లో పన్నెండు కథల బంగారం 'సత్యవతి కథలు', 1995లో 'ఇల్లలకగానే',

2003లో 'మంత్రనగరి' సంపుటాలు ఈమె సాహితీ క్షేత్రంలో విశిష్టమైన రచనలు.

నల్లూరి రుక్మిణి గుంటూరు జిల్లా చీమకుర్తి మండలం, కూనంనేనివారిపాలెంలో 1952న వ్యవసాయ కుటుంబంలో జన్మించిరి. గుంటూరు జిల్లాలోనే స్థిరపడి న్యాయవాదిగా వృత్తిని కొనసాగిస్తూ రచనా వ్యాసంగంతో పాటు ప్రజా ఉద్యమాలలో, ప్రజా సంఘాల కార్యక్రమాలలో మమేకమవుతూ ఎంతోమంది పేదలకు, మహిళలకు, కార్మికులకు సాయపడుతున్నారు. ఆమె అణగారిన వర్గాల గురించి, వారి జీవితాలలో అనుభవిస్తున్న హింసను, సామాన్యుల జీవితాలలో ఎటువంటి మార్పులు వలన కలుగుతున్న సామాజిక మార్పుల గురించి అభివృద్ధి పేరుతో జరుగుతున్న సామాజిక, సాంస్కృతిక దాడిని కథలలో చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. 'గోరంతదీపం' 1975 కథతో ప్రారంభమై రుక్మిణీ సాహిత్య ప్రస్థానంలో 'గీతాల కావలా' (2000), 'జీవన స్పర్శ', 'నెగడు' కథా సంపుటాలు.

వీరి రచనలలో మనల్ని విలీనం చేసి, మగ్నం చేసే హృదయ సంబంధిత లక్షణం. ఈ కథల్లో గాఢంగా ఉంది. పల్లెటూరి అమాయకత్వం, నైర్మల్యం, ఆశ్చర్యం, ఆనందం, వేదన, నైసర్గిక స్వరూప స్వభావాలు ఈ కథలకి గొప్పగా స్పందించే లక్షణాల్ని ఇచ్చాయి.

ఒక సందర్భంలో శ్రీమతి 'నల్లూరి రుక్మిణి' మాట్లాడుతూ "నా కథలన్నీ దాదాపు సామాజిక సమస్యలకు సంబంధించినవే. ఈ రకమైన ఇతివృత్తాలకు చమక్కుమనిపించే నైపుణ్యం కంటే నెరేటివ్ విధానం పాఠకుడికి సులభంగా అర్థమవడానికి వీలవుతుంది. అందువల్లే నేను కథను నైపుణ్యం క్రమం మీద ఎక్కువ శ్రద్ధ పెట్టలేదు. సామాన్య పాఠకుడికి చేరాలన్నదే నా లక్ష్యం. దీనివల్ల నా కథలు పెద్దవిగా ఉండేవి". అంటూ శ్రీమతి నల్లూరి రుక్మిణి గారు మొదటి దశలో కథలు కుటుంబ సంబంధాల చుట్టూ తిరిగాయి. తరువాత మనిషి సమాజంలో భాగం. మనిషి చరిత్ర కూడా సామాజిక చరిత్ర అవుతుంది.

'వాసిరెడ్డి సీతాదేవి' ఈమె గుంటూరు జిల్లా చేబ్రోలులో 1931 జన్మించారు. ప్రశ్నల నుంచే నా సాహితీ నేపథ్యం రూపుదిద్దుకుంది. అంతేకాదు ప్రశ్నలనుంచే నా జీవిత యాత్ర ప్రారంభం అయ్యింది. నా చుట్టూ ఉన్న ఆడవాళ్ళు బతుకుల్ని చూసి ఇది జీవితం కాదు. ఇలాగే బతకక్కర్లేదు. మరోలా ఎందుకు బతకకూడదు? ఈ ప్రశ్నే నన్ను ప్రత్యేకమైన మార్గంలో నడిపించింది. అందుకే అంటాను - "సాహితీ జీవితం నా జీవితం వేరు - వేరు కాదని" ఈ నేపథ్యంలో సాంబయ్య పెళ్ళి 1952 కథ ద్వారా సాహిత్య రంగంలకి ప్రవేశించిన వాసిరెడ్డి సీతాదేవి సాధించిన విజయాలు అనేకం.

## ముగింపు :

గుంటూరు సీమ ఈ మహిళా మణులు సమాజంలో స్త్రీల అభివృద్ధి కోసం కృషి చేసిన వారిలో ప్రముఖులు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మినవారు. వీరు స్త్రీ విద్య సాధికారిత కోసం చాలా కృషి చేశారు. వీరు సమాజంలో స్త్రీల స్థితిగతులను మెరుగుపరిచేందుకు వారి రచనల ద్వారా, ఉద్యమాల ద్వారా ప్రజా సంక్షేమ సంఘాల ద్వారా తమ వంతు ప్రయత్నం చేశారు. మహిళలు స్వీయ విలువను వారి స్వంత ఎంపికను నిర్ణయించుకునే సామర్థ్యాన్ని గ్రహించేలా చేయడం మరియు మహిళలు ఇతర మానవుల మాదిరిగానే వారి గౌరవం మరియు హక్కులను ఆస్వాదించగల సమాజాన్ని రూపొందించడంలో అభివృద్ధిని సాధించారు.

## పాద సూచికలు :


1. అభ్యుదయ సాహితీ పాఠశాల - పాఠాలు - సంపాదకులు - పెనుగొండ లక్ష్మీనారాయణ, కె. శరశ్చంద్ర, విశాలాంధ్ర ప్రచురణాలయం, 2012.
2. ఏడు పదుల ఉద్యమ ప్రస్థానం - సంపాదకులు - పెనుగొండ లక్ష్మీనారాయణ, కె. శరశ్చంద్ర జ్యోతిశ్రీ, వల్లూరి శివప్రసాద్, 2013.

3. గుంటూరు కథలు - సంపాదకులు - పెనుగొండ లక్ష్మీనారాయణ, ప్రచురణ - ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం, గుంటూరు జిల్లా శాఖ, విశాలాంధ్ర పబ్లికేషన్స్ హౌస్, 2013.
4. గుంటూరు జిల్లా శాఖ కథానిక - పాఠాలు (కథా రచనలో మెళకువలు), వి. శివప్రసాద్, 2016.
5. గుంటూరు సీమ చరిత్ర - సంపాదకులు - పెనుగొండ లక్ష్మీనారాయణ, ప్రచురణ - ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం, గుంటూరు జిల్లా శాఖ, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 2020.

★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# తెలుగు సాహిత్యంలో ఓల్గా నవలలు - స్త్రీవాద దృక్పథం



- సత్యలత దువ్వి

పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, విశాఖపట్టణం.

- ఆచార్య జర్రా అప్పారావు, తెలుగు విభాగం, ఆంధ్ర విశ్వవిద్యాలం, విశాఖపట్టణం.

ఆధునిక సాహిత్యంలో ఒక ప్రత్యేకతను సంతరించుకున్న ప్రక్రియ నవల. ఆంగ్ల సాహిత్య ప్రభావంతో నవలా ప్రక్రియ భారతదేశంలో ప్రారంభమైంది. పంతొమ్మిదో శతాబ్దం చివరి భాగంలో వెలువడిన తెలుగు నవలా ప్రక్రియ అనువాదంతో మొదలై అతి తక్కువకాలంలో విశేష ఆదరణ పొందింది. 1900 నుండి 1920 మధ్య కాలంలో సాంఘక సమస్యలు ఇతివృత్తంగా వచ్చిన నవలలో వస్తు వైవిధ్యం కనిపిస్తోంది. పాశ్చాత్య ప్రభావంతో హేతువాద దృష్టి పెరిగి సమాజ సంక్లిష్టతను చిత్రించింది. 1920 ఉండి 1947 మధ్య తెలుగు నవల కొత్తమార్గంలో ప్రయాణించింది. నవ్య సాహిత్యోద్యమం, వ్యవహారిక భాషోద్యమం, కాల్పనిక ఉద్యమం మొదలైన ఉద్యమాలు నవలా ప్రక్రియను ప్రభావితం చేశాయి. 1947 తర్వాత కాలంలో తెలుగు నవలా యుగంగా ప్రఖ్యాతి గాంచింది. ఆధునిక నవలా పరిశోధనల్లో మరో మెట్టు తులనాత్మక పరిశీలన. సాహిత్య అధ్యయన పద్ధతుల్లో తులనాత్మక అధ్యయన పద్ధతి ఈనాడు ఎంతో అవసరం. ఇందులో మరెన్నో ప్రయోజనాలు కనిపిస్తున్నాయి. సంస్థ మానవ సంస్కృతిలో నిగూఢంగా, నిక్షిప్తమై ఉన్న మానవ సంవేదనలో గల సమైక్యతను నిరూపించగల సాధనం తులనాత్మక పరిశీలన. భాషాశాస్త్ర రంగంలోనూ, వాఙ్మయ రంగంలోనూ తులనాత్మక చర్చ వ్యాసంగం జరిగిన తర్వాతనే ప్రాచ్య, పాశ్చాత్య దేశాలు బాగా దగ్గరయ్యాయి. సమానత్వాలను, భిన్న దృక్పథాలను పరిశీలిస్తూనే తునాత్మక పరిశీలన మానవజాతిలోని సమైక్యతను నిరూపిస్తుంది. భావగతమైన ఏకరూపతను ప్రతిపాదిస్తూ సమస్త మానవజాతిలో ఐక్యతను పెంపొందిస్తుంది. ఏ రచనకైనా సామాజిక హితం ప్రధాన హేతువుగా ఉంటుంది. నవలా రచయితలపైన ఆ బాధ్యత మరి ఎక్కువగా ఉంటుంది. ఆధునికాంధ్ర సాహిత్యంలో వివిధ రకాల సాహిత్య ఉద్యమాలు వెలుగుచూశాయి. అందులో ప్రముఖమైనది స్త్రీవాద ఉద్యమాలు, స్త్రీవాద సాహిత్యోద్యమం ఈ ఉద్యమంలో తెలుగునాట ప్రధాన పాత్ర వహించనవారు ఓల్గా. వీరు సాహిత్యంలో ప్రముఖ పాత్రలను నిర్వహిస్తున్నారు. ఒకవైపు స్త్రీవాద విమర్శ, మరోవైపు స్త్రీవాద రచయిత్రులుగా ప్రసిద్ధి చెందిన ఓల్గా అనేక సాంఘిక చైతన్య పోరాటాలలో పాల్గొన్నారు. 1975వ సంవత్సరంలో ప్రారంభమై కొనసాగిన అంతర్జాతీయ మహిళా దశాబ్దిలో స్త్రీవాదం బలమైన అంశంగా తెలుగు సాహిత్యంలో గొప్ప మార్పును తీసుకొని వచ్చింది. తెలుగు

సాహిత్యంలో ఓల్గా రచనలో స్త్రీలను జాగృతం చేసే స్త్రీవాదం తారాస్థాయిలో కనబడుతుంది. జీవితం పట్ల స్పష్టమైన అవగాహన సమాజం మీద తిరుగువాటు చేసే ధోరణి సాంప్రదాయాలను, మూఢ నమ్మకాలను, ఆచారాలను ఎదిరించగల గుండె ధైర్యం గల స్త్రీలు, స్త్రీ పురుష సంబంధాలలో ఉన్న తేడాలని పరిక్రమించి స్త్రీ పాత్రలు సాహిత్యంలో కనిపిస్తారు.

ఓల్గా పూర్తి పేరు పోపూరి లలిత కుమారి ఈమె గుంటూరు జిల్లా, చుండూరు మండలం, యడ్లపాడు గ్రామంలో 1950 నవంబర్ 20న జన్మించారు. ఆంధ్రా యూనివర్సిటీ నుంచి తెలుగు సాహిత్యంలో ఎం.ఎ. చేశారు. తెనాలిలో వి.ఎస్.ఆర్. కాలేజిలో తెలుగు అధ్యాపకురాలిగా పనిచేశారు. మార్క్సిస్టు భావజాలం, రష్యన్ సాహిత్యం, ఫెమినిస్ట్ రచయితలు కొడవటిగంటి కుటుంబరావు, చలం రచనలు అధ్యయనం చేశారు. వారి ప్రభావంతో ఫెమినిస్ట్ దృక్పథంతో స్త్రీవాద సాహిత్యం అనే అంశాలపై ఓల్గాగా కలం పేరుతో పత్రికలకు వ్యాసాలు రాయడం ఆరంభించారు. చలం రచనలను చదవడమే కాదు, చివరి రోజుల్లో చలంను అన్నామలైలో కలుసుకున్నారు. తరువాత ఆమె ఉషా కిరణ్ మూవీస్‌లో స్క్రిప్ట్ విభాగంలో చేరారు. ఓల్గా పూర్తిస్థాయి రచయిత్రిగా స్త్రీ హక్కుల కోసం ఉద్యమస్థాయంలో పనిచేయడం ప్రారంభించారు. అంతేకాకుండా ప్రముఖ ఫెమినిస్ట్ వాలంటరీ ఆర్గనైజేషన్ 'అస్మితలో' వివిధ హెూదాల్లో బాధ్యతలు నిర్వర్తిస్తూ వస్తున్నారు.

## ఓల్గా నవలలు పరిచయం :

ఓల్గా స్త్రీవాద నవలలు సహజ 1986, స్వేచ్ఛ 1987, కన్నీటి కెరటాల వెన్నెల 1988, మానవి 1989, ఆకాశంలో సగం 1990, గులాబీలు 1993, ప్రయోగం 1995 మొదలగు నవలలను రాశారు. చలం రచనలోనే ఆరుగురు స్త్రీ పాత్రలతో "వాళ్ళు ఆరుగురు" నాటకం రచించారు. ఆమె రాసిన ప్రయోగం రాజకీయ కథలు సమాజంలో స్త్రీ దేహాన్ని కేంద్రంగా చేసుకొని ఆలోచించటం మరియు రాజకీయం చేయడాన్ని ఈ కథలు తూర్పారబట్టాయి. ఎవరైనా రచయిత ఒక ప్రేమ కథ రాస్తే ఎవరూ, రంధ్రాన్వేషణ చెయ్యరు అదే ఒక రచయిత్రి రాస్తే అది ఆమె సొంత ప్రేమ కథేనా అందులో హీరో ఆమె చుట్టూ ఉన్న వ్యక్తుల్లో ఎవరై ఉంటారు అనుకుంటూ రచయిత్రి సొంత వ్యక్తిత్వాన్ని కించపరిచేలా వ్యవహరిస్తారు అని ఓల్గా కుండబద్దలు కొట్టారు. స్త్రీవాదం అంటే పురుష వ్యతిరేకం కాదని పురుషుల మైండ్‌సెట్ మారాలనేదిగా చెబుతారు. ఓల్గా కుటుంబం వివాహ వ్యవస్థల అణచివేత నుండి మాత్రమే కాక రాజ్యం సమాజం అన్ని రూపాల అణచివేతల నుండి స్త్రీలు విముక్తి కావాలని కోరుకుంటారు. ఇంటా బయట స్త్రీలు గౌరవాన్ని సమనత్వాన్ని, తమ జీవితాలపైనే తమకే అధికారం ఉండే స్వేచ్ఛను సాధించుకోవడం కోసం పోరాడటమే స్త్రీవాదం లక్ష్యం అని ఓల్గా తన నవలలో స్త్రీల పాత్రల ద్వారా నిరూపించారు. స్త్రీలు కేవలం స్త్రీ సమానత్వం కోసమే కాదు స్త్రీ పురుషులిద్దరికీ సంబంధించిన ఒక సమ సమాజం కోసం పోరాడుతున్నారు.

నేడు ఫెమినిజం స్త్రీవాదం పేరిట తెలుగు నాట చలామణి అవుతుంది. ఈ పదాన్ని మొదటి ఫ్యామిలీ దానికి సమానార్థకంగా జయప్రభ తన భావకవిత్వంలో స్త్రీ అనే పుస్తకంలో వాడటమే గాక తాను స్త్రీవాద రచయిత్రిగా పరిచయం చేసుకోవడం జరిగింది. వేర్పు నారాయణరావు కూడా ఈ పదాన్ని వాడి కొంత ప్రచారం కల్పించారు. స్త్రీలు రాసిన రచనలు కవితలు కొన్నింటిని త్రిపురనేని శ్రీనివాస్ కవిత ప్రశ్నల ద్వారా గురిచేసి పాడే పాట అనే సంకలనం అచ్చు వేస్తూ ఈ కవిత్వానికి స్త్రీవాద కవిత్వం అని పేరు పెట్టడం జరిగింది. స్త్రీవాదం అనే పేరును ఫెమినిస్టులు పలుచోట్ల వాడటం జరిగింది. ఫెమినిస్ట్‌లో సరిహద్దులు లేని సంధ్యలు అనే వ్యాస సంకలనాన్ని ప్రచురిస్తూ అది ఫెమినిస్ట్ రాజకీయాలు కార్యాచరణ ప్రశ్నలు అంటూ ఫెమినిస్ట్ అనే పదాన్ని వాడినప్పటికీ గ్రంథంలో మొదటి పేజీలోనే స్త్రీవాదం అనే పేరును వాడటం జరిగింది. స్త్రీవాదం ప్రతి విషయాన్ని స్త్రీల అనుభవాన్ని కేంద్రంగా చేస్తోందని, అవసరమైతే

తనను తాను కూడా విమర్శించుకునే శక్తి కూడా దనికి ఉంది. సమాజంలోని పునాది నిర్మాణాలను కుటుంబ, ఆస్తి, బలవంతపు హెటిరో సెక్సువల్ సంబంధాలు (వ్యతిరేక లింగానికి చెందిన వ్యక్తుల పట్ల ఆకర్షితులయ్యే వ్యక్తులను హెటెరో సెక్స్‌వల్ అని సూచిస్తారు). కులం వివక్ష అనే అంశాలు కూడా ఉంటాయి. కమ్యూనిజం అంటే స్త్రీలకు సమాన హక్కులు అడగడం ఒక్కటే కాదు స్త్రీల జీవితాల్లోని పబ్లిక్, ప్రైవేట్ ప్రాంతాల విభజన గురించి ప్రశ్నించడమే గాక ప్రైవేట్ ప్రాంతాన్ని కూడా రాజకీయం చేస్తున్నారన్నది మరో అంశం. కుటుంబంలోనే గాక సాంస్కృతికంగా, రాజకీయంగా కూడా సమాన హక్కులు కావాలనడం అంటే స్త్రీలు కేవలం కుటుంబా లకే పరిమితం కాకుండా పబ్లిక్ జీవితంలో కూడా అన్ని విషయాల్లోనూ సమానత్వం కావాలని కోరడం ఇందులోని విషయాలు  జనరల్ సమస్య కూడా స్త్రీవాదంలో ఒక అంశం. కుటుంబం నుంచే పుడుతుంది కానీ ఆడపిల్లల్ని మగపిల్లలపై తల్లిదండ్రుల అత్యాచారాలుగా పరిణ మించడం, ఈ ఆడదనం అనే సమస్య జీవితాంతం పీడించడం ఈ జెండర్ సమస్యల్లోని విషయం. మాతృత్వం అనేది సహజమైనదిగా చేయడం ద్వారా స్త్రీలను దోపిడీకి గురి చేయడం అనేది ఒక అంశం. ఈ మాతృత్వం అనేది ఒక మిత్, సంక్లిష్టమైనది కేవలం గర్భం రావడం, శ్రమిం చడం మాత్రమే గాక ఈ మాతృత్వం స్త్రీత్వంలోనే ముఖ్యమైన సహజమైన భాగమని అందువల్ల స్త్రీకి పెళ్లి పరమావధి అని పితృస్వామ్యం చెబుతోంది. ఇంటి చాకిరీ అనేది మరో అంశం. స్త్రీలకు చాకిరీ స్వాభావికమైన, సహజమైన స్త్రీల బాధ్యతగా చెప్పబడుతోంది. ఇందులో కుటుంబ సభ్యులకు చాకిరీ చేయడం కూడా ఉంది. లైంగికత్వం మరో ముఖ్యమైన అంశం స్త్రీల మీద జరిగే లైంగిక అత్యాచారాలు రేపు మొదలగు వేధింపులు పురుషులకు సుఖాన్నిచ్చే విలాస వస్తువులుగా స్త్రీలను పరిగణించడం, పిల్లల్ని కనే యంత్రంగా చూడటం ఇవన్నీ స్త్రీవాదంలోని అంశాలు. వర్గం, కులం, లింగం, జాతి అన్ని ప్రధాన సమస్యలుగా పరిగణించి పరిష్కారం కోసం పోరాడటం జరుగుతున్నది ఫెమినిస్టులు చెబుతున్నారు. ఫెమినిజంలోని ఎక్కువ భాగం సోషలిస్టు ఫెమినిస్ట్‌గా ఉంటున్నారు. లిబరల్, రాడికల్, సోషలిస్ట్ ఫెమినిజాల్లోని అనుకూలాంశాలు తీసుకొని ఓల్గా రచనలు చేస్తున్నారు.

ఓల్గా రచించిన స్వేచ్ఛ నవలలో స్త్రీ పాత్ర ద్వారా తన ప్రగతి వాదాన్ని సృష్టించారు. ఒక సాధారణ ఆడపిల్ల చిన్ననాటి నుండి తనను కట్టడిచేస్తున్న అభిప్రాయాలను, ఆచారాలను, విధివిధానాలను ఎదుర్కొంటూనే ఉం టుంది. కుటుంబ సభ్యులు తనను ఎంత కట్టడి చేస్తున్నారో దాని నుండి బయటకి వచ్చి తన స్థాయిని నిరూపించుకోవడానికి మహిళలు చేసే ప్రయత్నాలను రచయిత్రి తన కథలో చూపించారు. ఈ నవలలో ప్రధాన పాత్ర అరుణ చుట్టూ అనేక సమస్యలుంటాయి. ఆ సమస్యలను ఎదుర్కొంటూనే ఆ పాత్ర ఎదుగుతుంది. ఆ పాత్ర ఉండే సమస్యలుంటాయి. ఆ సమస్యలను ఎదుర్కొంటూనే ఆ పాత్ర ఎదుగుతుంది. ఆ పాత్ర ఉండే సామాజిక స్థితి ఆ పాత్ర చైతన్యాన్ని ప్రేరేపిస్తుంది. 'ప్రారంభంలో స్వేచ్ఛ లేదన్న అరుణ నవల ముగింపులో నా స్వేచ్ఛకు అర్థం ఉండాలి ఆ అర్థం కోసం అన్వేషిం చటమే నా పని' అంతవరకు ఎదుగుతుంది. సమాజం స్త్రీని ఏ స్థాయిలో నిలబెట్టి చూస్తుందని, పురాణ, ఇతిహాస కాలంలో స్త్రీలు పతికి సేవ ఏస్తూ, మెట్టినింట ఉండే ప్రతి ఒక్కరికి పాద సేవ చేయడం తప్ప, చదువుకు, ఉద్యోగానికి పనికిరానని భావించారు. స్వేచ్ఛ నవల ద్వారా ఇవి తప్పని నిరూపించి స్త్రీలు ఒక జాడ వస్తువు కాదని, వారికి పురుషులకు ఉండే అన్ని ఆలోచనలు, దయ, కరుణ కుటుంబాన్ని పోషించే శక్తి ఇవన్నీ ఉన్నాయని నిరూపించబడింది.

'మానవి' భర్త పిల్లలు ఇళ్లే లోకంగా గడుపుతున్న స్త్రీకి అనుకోని పరిస్థితులు ఎదురయ్యే ఆమెను దూరంగా ఉంచినప్పుడు, కుటుంబంతో తన అనుబంధాన్ని తెంచు కోవాల్సి వచ్చినప్పుడు ఆమె బాధ వర్ణనాతీతం అలాంటి పరిస్థితుల్లో పిరికితనంతో ఆబలగా ఉన్న ఆమె. తన జీవితపు విలువని గుర్తించి మనోధైర్యంతో మానవిగా

ఎలా మార గలిగింది అన్న అంశాల్ని చిత్రించిన నవల ఇది. స్త్రీలు తమ జీవితాన్ని వేదనతో, రోదనతో కాకుండా లక్ష్య సాధన కోసం అర్థవంతంగా గడపాలని చెప్పటం ఈ నవల ఉద్దేశం.

'కన్నీటి కెరటాల వెన్నెల' భర్తే లోకంగా భావించిన యువతి అతను మరణించడంతో జీవచ్ఛవంగా మారుతుంది. అంధకారమే తప్ప తన జీవితానికి వెలుగు లేదని భావిస్తుంది. కాని పరిస్థితులు, అనుభవాలు ఆమెకు జీవితం పట్ల ఆసక్తిని కలిగిస్తాయి. వితంతువులైన వారు ఆ జ్ఞాపకాలతో కుంగపోనవసరం లేదని మనస్సుకు నచ్చిన మరో వ్యక్తిని వివాహం చేసుకుని సామాజిక జీవితాన్ని మామూలుగా గడపవచ్చనే విషయాన్ని చెప్పే నవలే కన్నీటి కెరటాల వెన్నెల.

'సహజ' పురుషాధికత్య సమాజంలో వివాహానంతరం స్త్రీ జీవితాల్లో వచ్చే మార్పులను చిత్రించిన నవల. భార్యాభర్తల స్వభావాలు వేరైనప్పుడు భార్య రాజీ పడాల్సి వస్తుంది. దాని మూలంగా ఆమె సాంఘిక జీవితాన్ని కోల్పోయి అశాంతి పాలవుతుంది. అలాంటి స్త్రీల జీవితాన్ని ఆలోచన రేకెత్తించే విధంగా చిత్రించారు. ఈ నవలలో స్త్రీ పురుష సంబంధం కొత్త పద్ధతిలో కనబడుతుంది.

'ఆకాశంలో సగం' గ్రామ రాజకీయాల మూలంగా లాభపడే ఊరి పెద్దల గురించి నష్టపోయే దళితుల గురించి ఈ నవలలో ప్రధానంగా చర్చిస్తారు. ముఖ్యంగా పల్లెలలో మధ్య తరగతి శ్రామిక వర్గాల స్త్రీలకు చెందిన సమస్యలను చెప్పడమే కాక వాళ్ళంతా సంఘటితమైతే ఊరు ఎంత బాగుపడుతుంది చెప్పటం ఈ నవల యొక్క లక్ష్యం.

'గులాబీలు' పారిశ్రామికీకరణ, నగరీకరణలో ప్రజల జీవితం వేగవంతమవుతుంది. ప్రజలలో స్వార్థం, సంకుచితత్వం పెరిగిపోతున్నాయి. ఈ లక్షణాలు కలిగిన వాటిని జయించి ఇతరుల పట్ల ప్రేమ మమకారాలను పెంచుకునే క్రమాన్ని వివరించిన నవల గులాబీలు. ఈ నవలలో ఇతివృత్తం రెండు భాగాలుగా నడుస్తాయి. సుధకి సంబంధించిన జీవితానుభవాలు, బాధ్యులు, వేదన మొదలగు మనోగత సమస్యలు మొదటి స్వార్థపరురాలైన సుధ, రెండో భాగంలో జరిగిన వరస సంఘటనల మూలంగా మార్పు చెబుతుంది.

'ప్రయోగం' ఈ నవలలో వ్యక్తిత్వం గల ఆధునిక యువతి వివాహమనే పితృస్వామిక కట్టుబాటు నుండి బయట పడి స్త్రీ పురుషుల అనుబంధంలో కొత్త విలువల కోసం కొత్త ప్రయోగాలు చేస్తుంది. అటువంటి యువత జీవితచరిత్రనే ప్రయోగం. వివాహ వ్యవస్థపై తిరుగు బాటును ప్రకటించే ఈ ఇతివృత్తం ప్రస్తుత సమాజానికి కొత్త. పెళ్ళిమూలంగా స్త్రీ అణచివేతకి గురవుతున్నప్పటికీ వివాహ వ్యవస్థకి రాజీ మార్గాలు తాత్కాలిక సంస్కరణలు ప్రతిపాదించిన ఇతివృత్తాలే ఇప్పటి వరకు వచ్చాయి. స్త్రీకి కోలుకోలేనంతగా అణచి ఉంచిన వివాహ వ్యవస్థ ఇక స్త్రీకి ఎలాంటి న్యాయము చేయదని రచయిత్రి అభిప్రాయం. వివాహ వ్యవస్థలోని ముఖ్యమైన అంశాలైన లైంగికత, సంతానోత్పత్తి, జెండర్, ఇంటి పని, పితృస్వామ్యం మొదలగు అంశాలు పురుషుడి ఆధి పత్యాన్ని నిరాఘాటంగా కొనసాగిస్తున్నాయి. వివాహ వ్యవస్థపై రచయిత్రి ఓల్గా తిరుగుబాటు ఈ నవలలో కనిపిస్తుంది.

## ముగింపు :

సమాజంలో పాతుకుపోయిన అభిప్రాయాలకన్నా భిన్నమైన అభిప్రాయాలను ప్రకటిస్తూ, ఓల్గా తన ప్రత్యక్షానుభవాలను, అనుభూతులను ప్రకటిస్తూ పత్రికల్లో స్త్రీవాద సాహిత్యం గూర్చి వ్యాసాలు రాశారు. ఓల్గా నవలలో స్త్రీవాద సమస్యలను విశ్లేషిస్తూ, ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నది వాస్తవం. స్త్రీలు పుట్టినప్పటి నుండి వివక్షకు గురవుతున్నారు. పెరిగే క్రమంలో, వివాహానంతరం అనేక ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. నేను సమాజంలో మార్పు వచ్చింది. స్త్రీలోనూ మరియు స్త్రీ ఆలోచనలలోనూ మార్పు రావాలి.

"ఎంతగా అణచి వేయబడ్డామో, అంతగా భూమిని తన్నుకుని పైకెగెసి, జలోత్సాహం ధారకడుతున్నది!"

**ఉపయుక్తగ్రంథ సూచి :**

1. అలెగ్జాండ్రా కొల్లోంటాయ్ - ఓల్గా - మూడు తరాలు (అనువాదం) - ఫెమినిస్ట్ స్టడీ సర్కిల్, హైదరాబాద్.
2. సమానత్వం నుంచి అసమాత్వంలోకి - రంగనాయకమ్మ - స్వీట్‌హోమ్ పబ్లికేషన్స్, హైదరాబాద్.
3. తెలుగు నవలలో సామాజిక చైతన్యం - డా॥. పి. సంజీవమ్మ - అభ్యుదయ రచయితల సంఘం, కడప.
4. ఆంధ్ర నవల పరిణామము - బి. వెంకట కుటుంబరావు - గాయత్రి ప్రచురణ, హైదరాబాద్.
5. ఓల్గా నవలలు ప్రభావశీలత - డా॥. బి. మల్లేశ్వరి - విశాఖపట్టణం.
6. ఫెమినిజం ప్రశ్నలు సమాధానాలు - నాగమల్లేవ్వరరావు - ఫెమినిస్ట్ స్టడీ సర్కిల్, హైదరాబాద్.

★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# రామాయణం అవాల్మీక జానపద గేయాలు



- యం. గాయత్రీదేవి
పరిశోధక విద్యార్థిని, తెలుగు శాఖ, యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప.

భారతదేశం గొప్ప సంస్కృతి సాహిత్యాలకు ఆలవాలమైన దేశం. ప్రపంచం కన్ను తెరవక ముందే మనదేశంలో వేదాలు వ్యాప్తి చెందాయి. అంతేగాక లిఖిత సాహిత్య పరంగా చూసిన రామాయణం ఆది కావ్యమై అత్యంత పురాతనమైనదిగా ప్రసిద్ధి పొందింది. ఇతిహాసాలలో రామాయణం మొదటిది. భారతదేశంలో శ్రీరాముడు గాథ వినని వారు, రాముడు అంటే తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా ఆంధ్రులకు రామాయణం గాథతో సన్నిహిత సంబంధం ఉంది ఈ విషయంలో శిష్టులకన్నా జానపదులకు సీతారాములతో ఎక్కువ అనుబంధం ఉందని చెప్పవచ్చు. అందుకు ప్రధాన కారణం సీతారాములు ఆంధ్ర ప్రాంతంలో నివసించడమే అని చెప్పవచ్చు. సీతారాములకు ఆంధ్ర జానపదులతో ఉన్న బంధమే వేరు. ఆంధ్ర జానపదుల దృష్టిలో సీత తమ ఇంటి ఆడబిడ్డతో సమానమే. అందుకే వాల్మీకి రామాయణంలో లేని అనేక సంఘటనలు, సన్నివేశాలు జానపదుల మధ్య ప్రచారంలో ఉన్నాయి. జానకీ దేవి సంతోషం తమ సంతోషంగా, ఆమె కష్టాలు తమ కష్టాలుగా భావించుకొని చక్కగా పాడుకునేవారు. జానపదులు దర్శించినంత రామాయణం వాల్మీకి ఇతర శిష్ట కవులు కూడా దర్శించలేదంటే అతిశయోక్తి కాదు. రామాయణ కథలో సందేహాలకు తావివ్వకుండా అనేక అద్భుతమైన కల్పనలు జోడించి రసవత్తరంగా రమణీయంగా తీర్చిదిద్దారు. జానపదులు పద్యం చదవడం, అర్థం చేసుకోవడం రాకపోయినా తమదైన శైలిలో గేయాత్మకంగా, ఆశురూపంలో గాథలను కీర్తించే వారు. జానపద గాథలకు కర్త ఉండరు. కాబట్టి కాల క్రమంలో ఇది ఒకరి నుండి మరొక తరానికి ఆశువుగా మాత్రమే ప్రసారం అవుతూ వచ్చాయి. ఈ క్రమంలో అవి ఎన్నో మార్పులు చేర్పులు కూర్పులకు గురవుతుంటాయి.

## రామాయణం - వైశిష్ట్యం :

ఆది కావ్యమైన రామాయణం కేవలం ఒక పౌరాణిక కథగా చూడటం సరైనది కాదు. ఇది ఒక విజ్ఞాన భాండాగారం. త్రేతాయుగం నాటికే ఒక చక్కని కుటుంబ వ్యవస్థను సమాజానికి అందించిన రచన. వ్యక్తి ప్రవర్తనను, జీవన సరళిని, విలువలను ప్రబోధించే రచన ఇది. మనిషి ఎలా ప్రవర్తించాలో, ఎలా ఉండ కూడదో, భార్యాభర్తల మధ్య ఉండవలసిన అనురాగం, తండ్రీ కొడుకులు, అన్నాదమ్ముల మధ్య ఉండవలసిన అనుబంధాలు, ప్రేమలు వంటి వాటికి తార్కాణంగా రామాయణం ఉంటుంది. "ధైర్య సాహసాలు, సహనశీలత, పితృవాక్య

పాలన, ధర్మ నిరపేక్షత, దయార్ధ్ర గుణం వంటి అనేక గుణాలు ఉన్నాయి. కనుకనే శ్రీరాముడిని సకల గుణాభిరాముడు అంటారు. మనిషి ఎలా నడుచుకుంటే దేవుడిలా పూజించబడతాడో, తరతరాలు కీర్తించ బడుతుందో తెలిపిన సజీవ సాక్ష్యం శ్రీరాముడి గాథ.'' అటువంటి శ్రీరాముడి గాథ ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి పొంది వివిధ దేశాలలో కొద్ది కొద్ది మార్పులతో ప్రచారంలో ఉంది. అదే విధంగా మన దేశంలో సుమారుగా 2000లకు పైచిలుకు రామాయణ రచనలు అందుబాటులో ఉన్నాయని పండితుల అభిప్రాయం. ఒక్క మన తెలుగు భాషలోనే సుమారు 300లకు పైగా రామాయణాలు వివిధ ప్రక్రియల్లో ఉన్నాయని అంచనా. వాటిలో జానపద వ్యవహారంలో ఉన్న గాథలను స్వీకరించి రచించిన రామాయణాలుగా అవాల్మీక అంశాలతో ప్రఖ్యాతి పొందినవి రంగనాథ రామాయణం, భాస్కర రామాయణం ఇవేకాక అనేక రామాయణాలలో అవాల్మీక అంశాలుమనకు కనిపిస్తాయి.

## జానపదులు - రామాయణం :

పల్లెటూర్లలో వినిపించే ప్రజలను జానపదులని వ్యవహరిస్తున్నాం. జానపదులకు పద్యం, ఛందస్సు వంటివి తెలియకపోయినా మదిలోపలున్న భక్తి భావం ఆరాధనా తత్వానికి ఏదీ అడ్డు రాదు. కాబట్టి జానపదులు స్వేచ్ఛగా తమకు నచ్చిన, వచ్చిన భాషా పదాలతోనే నచ్చిన రాగంతో రామాయణాన్ని కీర్తించారు. ''రసానుభూతిని వ్యక్తం చేయటంలో, అనుభవించడంలోనూ జానపదులు నాగరికులకు ఏమాత్రం తీసిపోరు. కేవలం భాషోచ్ఛరణ, లిఖిత పూర్వక విధానాం లేకపోవడమే తప్ప మిగిలిన విషయాలలో నాగరికులను మరిపించే విధంగా చేయగలరు.' శిష్టులకు ఏమాత్రం తీసిపోని రీతిలో పురాణాలకు సంబంధించిన ఇతివృత్తాలతో పాటలు పాడుకున్నారు. జానపదులు పురాణ గాథలలో రామాయణానికి సంబంధించిన అనేక సంఘటనలను గేయరూపంలో పాడుకునేవారు. శిష్టులైన కవులు రచించిన దానికన్నా మరికొంత రసజ్ఞతను జోడించి, మరికొన్ని కల్పితాలు చేర్చి మరీ పాడుకునేవారు.

## రామాయణం - అవాల్మీక జానపద గేయాలు :

తెలుగువారి జానపద రామాయణంలోని అవాల్మీక సంఘటనలు, వాటి రూపకల్పన, అద్భుతమైన వర్ణనలు శిష్టులను సైతం ముక్కునవేలు వేసుకునేలా చేస్తాయి. జానపద రామాయణ గేయాలను పరిశీలించినట్లయితే సీతతో వారికున్న అనుబంధం అర్థమవుతుంది. సీతను తమ ఇంటి ఆడబిడ్డగా భావించేవారు వారి వారి ఇళ్ళల్లో జరిగే ప్రతీ వేడుకలో సీతను తలుచుకుంటూ పాటలు పాడుకునేవారు. రామాయణ కథలో సందేహాలకు తావివ్వకుండా అద్భుతమైన కథలను జోడించి రమణీయంగా తీర్చిదిద్దారు. అవాల్మీక సంఘటనల్లో లక్ష్మణ దేవర నవ్వు, ఊర్మిళాదేవి నిద్ర, సీత సమర్త వంటి పాటలు ఇవే కాక ఇంకా అనేకం కనిపిస్తాయి. వాటిలో ఒకటి శ్రీరాముడికి, అతని బావైన ఋష్య శృంగ మహర్షికి మధ్య శ్రీరాముడి పట్టాభిషేకం మహోత్సవం వేళ వారి మధ్య జరిగిన ఛలోక్తుల వర్ణన ముఖ్యమైనది. శ్రీరాముడు, లక్ష్మణుడుని తమ బావ గారైన ఋష్యశృంగుడికి చేయాల్సిన మర్యాదలు చమత్కారంగా తెలియజేస్తున్న తీరు ఇలా ఉంది.

''కొమ్మున గంధమ్ము పూయు సౌమిత్రి
సాదెద్దు మన బావ ఋష్యశృంగునికీ
మూపున మూడు పిడికెళ్ళు ధనము బొయ్యీ''

అవి తమ బావని 'ఎద్దు అని చమత్కరిస్తూ అతని కొమ్ములకు గంధం, మూపురం భాగంలో మూడు పిడికెళ్ళు ధనం పోయమని చమత్కరించాడు. అలాగని ఋష్య శృంగుడు ఊరుకునే వ్యక్తి కాదు. బావ మరుదులకు తిరిగి వడ్డించగలవాడే. అందుకే ఇలా అంటున్నాడు.

''ఏ గుణము నేను యెద్దుగా నైతీ
ఎరిగిన్ని ఎరుగను యిల్లాలు నగ్నీ
జార జేసిన యట్టి నర పశువునే గాను
పొంచుండి వాలినీ పోనీక దాగి
పాడి చేసిన గజేంద్రుడను తాగాను
నె మూడు వర్షములు నేనున్న చోట
కురియు పండించేటి పరపతిని నేను

అగ్ని హోత్రుని వేడి అత్తగారలకు
యజ్ఞ పాయసము నెయ్యి వండించి పెట్ట
కౌశల్య అను కామధేనవుకుదయించి
కంసాలి నినుబోల గలవె కర్రెద్దా
కైకమ్మ అను కామధేనువు కుదయించి
భరతుడు నినుబోల గలదె బర్రెద్దా
సుమిత్ర అను కామధేనువు కదయించి
సౌమిత్రి నిను బోల గలవె వారెద్దా
ఎద్దులకు తమ్ముడవు ముద్దు శతృఘ్ను
ఎద్దులలోను గంగిరెద్దువై తిరుగు"

అని మరింత వెటకారంతో తన బావలందరిని అనగా రాముడు అతని తమ్ముళ్ళందరిని ఎద్దులుగా చేసి తిడుతూనే, తిట్టిన దోషం తనకు తగలకుండా వారి తల్లులను కామధేనువుగా భావిస్తున్నాడు.

అదే విధంగా సీతాగడియ, సీత వసంతము, సీతమ్మ అలక వంటి పాటలు సీతారాముల శృంగార జీవితానికి దర్పణాలు. జానపదుల దృష్టిలో సీతమ్మవారు బాధ్యత లెరిగిన పెద్దకోడలుగా, చమత్కారిగా కూడా కనిపిస్తుంది. ఆ విషయం 'సీత వసంతము' అనే ఘట్టంలో చూడవచ్చు.

"మున్నూరు చిమ్మ గోవుల వసంతములు
పట్టుకొని పరమాత్ముడే తెంచె నపుడు
ఓయమ్మ మా మీద వసంతములు జల్లి
మచ్చవలెనె వచ్చి దాగియున్నది
అంపుమని శ్రీరాముడటు పలుక గాను
అంపనని కౌశీల్య యిటు బలుకగాను
ఆ కడకు వచ్చె అత్త సుమిత్ర!
శ్రీరాములండేటి చందంబు జూచి
ఈ వేడుక మనము కనుల జూతుము!
ఆ కోడలు నెత్తుకొని అంతఃపురమునకు అరుగ బోగా
నిలువు నిలువు మనుచును నీలవర్ణుడు సీత
కడ్డముగ వచ్చె"

అని ఇలా సాగే ఈ పాటలో దశరథ మహారాజు సీతారాముల చేత వసంతములాడించి తాను కౌశల్యాది కాంతలతో పొదగబడిన స్థంబముల చాటున నుండి చూసే ఘట్టము మధురాతి మధురం. తెలుగు స్త్రీలకు సీతమ్మ ప్రతి సందర్భంలోనూ దండి తీరాల్సిందే. ఆమెను తలుచుకోకుండా ఏ పేరంటమూ జరగదంటే అతిశయోక్తి కాదు. మల్లెలు పూచినా సీతమ్మకే కాయలు కాసినా సీతమ్మకే పంచుకుంటారు. జన సుపరిచితమైన ఈ పాట చూస్తే మనకు బోధపడుతుంది.

"సీతమ్మ వాకిట్లో సిరి మల్లె చెట్టు
సిరిమల్లె చెట్టెమో చితక పూసింది
చెట్టు కదలకుండా కొమ్మ వంచండి
కొమ్మ విరగాకుండా పూలు కోయండి
కోసిన పూలన్ని సీతకియ్యండి
తీసుకో సీతమ్మా రాముడూ పేడు
దొడ్గి గుమ్మంలోన దొంగలున్నారు
దాచుకో సీతమ్మ దాచుకోవమ్మా
దాచుకొంటేను దోచుకుంటారు"

కేవలం సీత నాధారంగా చేసుకునే ఎన్నో గేయా లున్నాయి. సీతపుట్టుక, సీతా కల్యాణం, సీతను అత్తా రింటికి పంపడం, సీత సమర్త, సీత గోష్ఠి, సీత గడియ, సీత వామన గుంటలు, సీతమ్మ అలక, సీత దాగుడు మూతలు, సీత సురటి, సీత వేవిల్లు ఇలా అనేక పాటలు జానపదుల వ్యవహారంలో ఉన్నాయి.

## ఉపసంహారం :

జానపదులు పలికించని, పండించని రసము లేదు. సందర్భం లేదు. రామాయణం జనవాహినిలో వ్యాప్తి చెందిన విధానమే దానికి అంతటి సముచిత స్థానం సాహిత్యంలో ఏర్పడింది. ఎన్ని తరాలు మారినా జీవన వాహినిలో సీతారాముల కున్న స్థానం తరగదు. అయితే నేటి కాలంలో పట్టణాలు పెరిగిపోయి, పల్లెలు తగ్గి పోతున్నాయి. దానికి తోడు సినిమాలు వచ్చాక వేడుకల్లో ఈ పాటలు పాడుకునేవారు కరువైపోతున్నారు. ఎక్కడ చూసినా సినిమా పాటల జోరే తప్ప జానపద వేడుక పాటలు పాడేవారే లేకుండా పోతున్నారు. అందుకే సాహిత్యాభిలాషికులుగా, పరిశోధకులుగా మనం వాటిని సేకరించి సురక్షించి, భావితరాలకు వారసత్వంగా అందించడం అవసరం. దాని వల్ల జానపద సాహిత్యం విలువలు మరింత తేజోవంతం అవుతాయి.

**ఆధార గ్రంథాలు :**


1. తెలుగు జానపద సాహిత్యం - పౌరాణిక గేయ గాథలు డా॥ ఎం. సుబ్బలక్ష్మి
2. జానపద సాహిత్యం హాస్యం - డా॥ దాసరి రమేష్
3. రామాయణం విశిష్టత - మొలక మాసపత్రిక - తేది: 1.4.2023
4. తేటగీతి మాసపత్రిక - 17 మార్చి 2021
5. రంగనాథ రామాయణం - గోన బుద్ధారెడ్డి
6. తెలుగు రామ సాహిత్యం - ఆచార్య ఎన్. లక్ష్మీ అయ్యర్
7. తెలుగు వారి జానపద కళారూపాలు - మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి
8. శ్రీమద్ ఆధ్యాత్మిక గేయ రామాయణం - పడాల రామకృష్ణ శాస్త్రి


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# యాదాద్రి భువనగిరి జిల్లా శతకాలు - రచనల నేపథ్యాలు



- రెబ్బ మల్లిఖార్జున్
పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ, రాజధాని కళాశాల, చెన్నై, తమిళనాడు.

## పరిచయం :

తెలుగు సాహిత్యంలో విశిష్టస్థానం శతకానిది. ఈ ప్రక్రియకు ఆద్యుడు 12వ శతాబ్దానికి చెందిన పాల్కురికి సోమనాథుడు. అతని "వృషాధిప శతకం" సమగ్ర శతక లక్షనాలతో వెలువడిన మొదటి శతకం. ఎనిమిది వందల సంవత్సరాలు గడిచినప్పటికీ ఈ శతకం ప్రభావం కనిపిస్తూనే ఉంది. వెలువడిన వేల వేల శతకాలే దీనికి సాక్ష్యంగా నిలుస్తున్నాయి.

శతకంలో మకుట నియమం, ఛందో నియమం, సంఖ్యా నియమం అనేవి లక్షణాలు. శతకం ముక్తకం వంటిది. ఏ పద్యానికీ ఆ పద్యం ప్రత్యేకమైంది. ప్రాచీన కవులు తమ భక్తిని చాటడానికి కవితాశక్తిని ప్రదర్శించడానికి ఈ ప్రక్రియలో రచనలు చేశారు. ఆధునిక కాలంలో అనేక నూతనాంశాలు ఈ ప్రక్రియలు విస్తృతపరిచాయి. ద్వర్థి, త్ర్యర్థి శతకాలు వీటిలో భాగమే.

నాటికీ, నేటికీ ప్రజల చేత ఆదరింపబడుతున్న శక్తివంతమైన సాహిత్య ప్రక్రియ "శతకము". సంస్కృత వాఙ్మయంలో, ఆంధ్ర వాఙ్మయంలో ఈ శతక ప్రక్రియ చాలా ప్రచారం పొందింది. ఎంతోమంది కవులు ప్రారంభ దశలోనో, ఆ తరువాతనో శతక రచనలకు పూనుకున్నారు. శతక పద్యాలు కవి ఆత్మానుభూతికి ప్రధాన పీఠం వేశాయి. ఈ పద్యాలలో ఆత్మాశ్రయత ప్రధానమైనా అందులో ఆత్మపరిశీలన, అధిక్షేపము, లోకానుభవము, విమర్శన, భగవన్నుతి, ఆర్తి, భక్తి, వేదాంతం వంటి ఎన్నో లక్షణాలు ఈ ప్రక్రియలో ప్రతిబింబమయ్యాయి. ఈ పద్యాలన్నింటిలో కథా సూత్రం పాటించాలన్న నియమం లేదు. వేటికవే స్వతంత్రాలై చదువరుల్ని ఆకర్షించాయి, మనసుకు హత్తుకున్నాయి. కవి హృదయంలోని ఆర్తిని పఠితులలోకి ప్రవహింపచేశాయి. కవిలోని పలు రకాల భావాలను పలికించడానికి శతకం ఒక మంచి పథకం.

## యాదాద్రి జిల్లా శతక సాహిత్యం :

యాదగిరిగుట్టలో అవతరించిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి సంకీర్తన, కవులను మరీ ముఖ్యంగా శతక కవులను బాగా ప్రభావితం చేసిన దైవతమని చెప్పొచ్చు. కాబట్టి ఆ స్వామి గురించి అసంఖ్యాకమైన శతకాలు శరవేగంతో దూసుకొచ్చి శతక వాఙ్మయం మరింత పరిపుష్ట వంతమైంది.

యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివిధ గ్రామాలలో సుమారు 65కు పైగా ఆధునిక కవులు రాసిన వివిధ శతకాలు ముద్రణ అయినవి. అముద్రిత శతకాలు ఇంకా

ఎన్నో ఉన్నవి. ఆధునిక కాలంలో సాహిత్యంలో వస్తున్న మార్పుల ప్రవాహంలో అధునాతన సాహిత్య ప్రక్రియలు ఎన్ని చోటు చేసుకున్నాప్పటికీ పద్యంపైన మక్కువ గలిగినవారు అక్కడక్కడ అనేక సందర్భాలలో అనేక శతకాలు ముద్రిస్తూనే ఉన్నారు. కథా వస్తువులుగా ఆధునిక మానవ జీవిత సంఘటనల ఆధారంగా వివిధ అంశాలను సృష్టిస్తూ, ఎన్నో శతకాలు ముద్రిస్తూనే ఉన్నారు.

అలాగే శతకాలలో సమకాలీన సామాజిక చిత్రణలు, సమాజంలోని అన్ని పార్శ్వాలు, మానవులలో దుష్టవర్తనం, సాంఘిక దురాచారాలు, ప్రకృతి చేష్టల్ని కడు సమర్థ వంతంగా, సరళంగా, సహజసుందరంగా సరికొత్త పంటను తెలుగు శతక సాహిత్యంలో పండించారు శతక కవులు.

ఆ పరంపరలో యాదాద్రి భువనగిరి జిల్లాలో 1400 ప్రాంతంలో జీవించిన నాగేంద్రుడు "రమాధీశ్వర శతకం" రాశాడు. తెలిసినంత వరకు ఇదే జిల్లాకు చెందిన తొలి శతకం. 18, 19 శతాబ్దాలలో జీవించి రావూరి సంజీవ రాయకవి, తిరువాయిపాటి వేంకటకవి (ఇద్దరు కొలను పాలక వాస్తవ్యులు) శతకాలు రాశారు.

## శతక రచనల నేపథ్యాలు :

### శ్రీ యాదగిరీంద్ర శతకం :

"శ్రీ యదగిరీంద్ర శతకం" శతకకర్త తిరువాయిపాటి వేంకటకవి (క్రీ.శ. 1840). "శ్రీ యదగిరీంద్ర మ్రొక్కెదన్" అన్న మకుటముతో సాగిన ఈ శతకంలో మొత్తం 108 పద్యాలు ఉన్నాయి. వీరి రెండు శతకాలు వావిళ్ళవారు చాలాకాలం క్రితమే ముద్రించారు. ఒక్క పద్యంలో మాత్రం (7వ పద్యం) "ధర్మపురీ నృకేసరీ!" అన్న మకుటము కనిపిస్తుంది. ఇలా భిన్నమకుటము గల పద్యం ఇందులో చేరడం విలక్షణమే. మొత్తం 108 పద్యాలలో 77 ఉత్పలమాలలు, తక్కినవి చంపక మాలలు. ఈ శతకం 2016లో ముద్రితమైంది. వేంకటకవి ఈ శతకంలో కేవలం నృసింహస్వామినే కాక దశావతారా లను స్తుతిస్తూ 10 పద్యాలను, శ్రీరాముని చరిత్రను వర్ణిస్తూ 24 పద్యాలను, శ్రీకృష్ణుని చరిత్రను వర్ణిస్తూ 24 పద్యాలను కూడా చెప్పడం విశేషం. నృసింహా వతారంతోపాటు, దశావతారాల్లో ప్రధానమైన రామా వతారాన్ని, కృష్ణావతారాన్ని కూడా స్తుతించడం ఎంతో సమంజసంగా ఉంది. యాదగిరీంద్ర శతకం, శేషప్పకవి నరసింహ శతకం అనుకరణగా ఉన్నట్టు విమర్శకులు అభిప్రాయపడ్డారు. ఈ శతకం చివరలో మంగళం, లాలిజోల, హెచ్చరిక పద్యాలు కలవు. యాదగిరిస్వామిపై వచ్చిన శతక సాహిత్యంలో ప్రాచీన రచనా పరంపరలో వేంకటకవి రచనలు చేరుతాయి. వీరు రాసిన మర శతకం "యాదగిరి నరసింహ శతకం".

### శ్రీ యాదగిరి నరహరి శతకం :

శతక కవి ఈగ బుచ్చిదాసు "శ్రీ యాదగిరి నరహరి శతకం" అనే పేరుతో శతకం రచించారు. ఇది 1964లో ముద్రితమైంది. దీనిలో "యాదగిరివాస నరహరి సాధుపోష" అన్నది ఈ శతక మకుటము. ఈ శతకంలో 128 పద్యాలు, శేషప్పకవి లాగానే సీస పద్యాలలో శతకం రచించారు బుచ్చిదాసు. శతకాన్ని "శ్రీ"తో ప్రారంభించి మంగళం "ఫలశ్రుతి"తో ముగించారు. సికంద్రాబాద్‌కు చెందిన పేర్ల భద్రయ్య అనే వైద్యుడు ఈ శతకాన్ని ముద్రించినట్లు "గ్రంథ ప్రోత్సాహకుడి వంశావళి"లో పేర్కొన్నారు. ఈ శతకంలో సంస్కృత శబ్దాడంబరం, ధారప్రస్ఫుటంగా కనిపిస్తాయి. పదప్రయోగం అలవోకగా చేస్తూ, కవిత్వం ఎక్కడా కుంటుబడకుండా నడిచింది. ధర్మపురి శేషప్ప "నరసింహ శతకం"లో లాగా సాగిన ఈ శతకంలో భక్తి, ఆధ్యాత్మికత, తత్త్వం, నీతి, లోకరీతి సమపాళ్లలో నడిచాయి.

### శ్రీ శారదా శతకం :

ఆధునిక తెలుగు కవిత్వంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో శతక ప్రక్రియలో కవిత్వం రాసిన తొలి కవయిత్రిగా గుర్తింపు పొందారు శ్రీమతి ఉన్న శారదాంబ. "జగమెరిగిన బ్రాహ్మణునికి జంధ్యమేల?" అన్నారు ఈ శతకకర్త. శ్రీమతి వున్న శారదాంబ గారు తన పేరున "శారదా" శతకాన్ని రచించి చరితార్థులైనారు. "శారదా" మకుటంతో, 105 పద్యాలతో, 1977లో అక్షరరూపంలో "సాహితీ" అందించిన సుకృతి ఇది. చంపకోత్పల మాలికలతో ఈ శతకం పరిమళించింది. "శ్రీ"ని మొదట

చేర్చి, చివరలో "ఫలశ్రుతి"తో ముగించింది. ఈ రచన భావనాబలపూరితమైన చక్కని నడక కలిగియున్నది. నిరాటంకంగా సాగిన ఈ పద్యాలలో నిండైన ధారాశుద్ధి, భక్తితత్త్వము, ఆధ్యాత్మిక చింతన వెల్లివిరిశాయి. పదాల కూర్పు, వాటి ద్వారా భావగాంభీర్యం పద్యాల నిండా అల్లుకుని ఉన్నాయి. ఛందస్సు మీద, ప్రత్యేకించి వృత్తాల పట్ల ఆమెకు ఎంతో ప్రేమాభిమానాలు ఉన్నట్లు చెబుతుంది. 57వ పద్యంలో ''షట్చక్రముల ప్రాశస్త్యమును'' వివరించింది. 88వ పద్యము "త్రిశక్తుల విశిష్టతను'' గురించి తెలియజేసింది. ''వరలక్ష్మియై సంపదలను ఒసంగినట్లుగా, వాణియై వేదరాశిని పలికించినట్లుగా, గౌరియై జయమును చేకూర్చినట్లు''గా వర్ణించింది. ఈ విధంగా చెప్పుకుంటూపోతే ఒక్కొక్క పద్యము ఒక్కొక్క విశేషమును తెలియజేస్తున్నది.

ఈ శతకములో మరీ మరీ పట్టిచూస్తే ఒక్కటో, రెండో నీతి పద్యాలనిపిస్తాయి. తక్కినదంతా భక్తిమయం. ఆ మేరకు ఇదొక పరిపూర్ణ భక్తిశతకముగా చెప్పవచ్చు. ఒక్కమాటలో ఈ శకతాన్ని గూర్చి చెప్పాలంటే ఆ దేవి శారద యెడల భక్తి గల ప్రతి ఒక్కరికి నిత్యపారాయణ గ్రంథంగా ఉపకరించగల శతకమిది.

**యాదగిరి శ్రీ నృకేసరీ శతకం :**

భక్తకవిగా, సహజకవిగా ఆధ్యాత్మిక ప్రసంగానికి బాగా తెలిసిన మెఱుగు వేంకటదాసు "యాదగిరి శ్రీ నృకేసరీ శతకం"ను 103 పద్యాలలో రాశాడు. చంపకోత్పల మాలల్లో ''నృకేసరీ'' మకుటముతో యాదగిరీశుణ్ణి సంస్తుతించి స్వామికి అంకితం చేశాడు. వేంకటదాసు అభిజనము యాదగిరిగుట్టకు దగ్గరలో ఉంది. అందుచేత ఆయన తరచుగా ఈ దైవస్థలానికి వస్తుంటాడు. ఇక్కడ జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భగవత్ సంకీర్తనం చేస్తుంటాడు.

భక్తిలో దాసభావాన్ని, కవితలో పోతన మార్గాన్ని అనుసరించిన ఈ కవి రచనాశైలి అర్థవంతముగా ఉంటుంది. యాదగిరీశుని మహిమాతిశయాలను వర్ణిస్తూనే, మనిషి వికాసానికి అవసరమైన, సుభాషితమైన మార్గాలను ఈ శకతములో పొందుపరిచాడు. ఆరాధనాతత్త్వం ప్రబలంగా ఉన్న ఈ కవి రచన అంతా అలాగే ఉంటుంది. కవి ఈ కృతిని "శ్రీ"తో మొదలుపెట్టి, ఈ కృతి పఠనం వల్ల శ్రేయస్సు చేకూరుతుందనే పద్యంతో ముగించాడు.

**విఠలేశ్వర శతకం :**

కవి డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య పండించిన సరికొత్త పంట విఠలేశ్వర శతకం. "విఠలేశ్వరా!'' అనే మకుటంతో భగవంతుని సంబోధిస్తూ తన ఆర్తిని, ఆవేదనను, బాధను, లోకం పోకడను, మంచి సెబ్బరలను మనసారా చెప్పుకున్నారు. ఈ విఠలేశ్వర శతకములో సంప్రదాయాను సారం 108 పద్యాలు ఉన్నాయి. అన్నీ ఉత్పలమాల, చంపకమాల పద్యాలు, సౌరభాలు, అందలూ పఠితులను ముగ్ధుల్ని చేస్తాయి. పద్యం నడక ఆరామసుందరంగా ఉంటుంది. పరిమళానికి రూపం వచ్చి కదలి వచ్చినట్టుగా మనసులో సుకుమారమైన ఆహ్లాదాన్ని నింపివేస్తుంది. విఠలాచార్య వారు నవ్యరీతిని ప్రతిపాదించి, ఆధునిక సంద్రాయక సాహితీ స్వరూపాన్ని మరింత ప్రభావితం చేశారు.

ఇది 2000 సం॥లో ముద్రితమైంది. శతక ప్రారంభంలో విఠలాచార్యుల వారు ఇష్టదేవతలైన లక్ష్మీ, సరస్వతి, విఘ్నేశ్వరునితోపాటు స్వాతంత్ర్య సమరంలో అసువులు బాసిన అమరులను సైతం ఇలవేల్పులుగా భావించి మ్రొక్కులిడడం ఒక విశేషం. శతకమంలోని ప్రతి పద్యం సహృదయ పాఠకులకు సొంత సోది చెప్పుకున్నట్లే ఉంటుంది. వ్యవహారిక భాష, తెలంగాణపు నుడికారం విఠలేశ్వర శతకానికి ఒక విశిష్టత సంతరించి నవి. చివరి 8 పద్యాలు విఠలాచార్య సొంత విషయాలు ఆయన వ్యక్తిత్వానికి బావుటగా నిలుస్తుంది.

**తిరునగరీయం శతకం :**

శతకకర్త డాక్టర్ తిరునగరి "తిరునగరీయం'' పేరుతో నాలుగు సంపుటాలుగా శతకం రాశారు. "తిరునగరిది మాట తిరుగులేదు'' అనే మకుటంతో ఐదు దశాబ్దాలుగా తిరునగరీయం పద్యాలు ముక్తకాలుగా రాస్తూనే ఉన్నారు. ఈ కృతి "తిరునగరీయం'' 2003లో వెలువడింది. నాటి ఉండి నేటి దాకా వివిధ పత్రికల్లో ప్రచురింపబడుతూనే ఉన్నాయి. ఎప్పటికప్పుడు సామాజిక పరిస్థితులను,

పరిణామాలను అవలోకిస్తూ, సమాజాన్ని తట్టిలేపే విధంగా, కనువిప్పు కలిగే రీతిలో అధిక్షేపం వ్యంగ్యంగా ఉట్టిపడేటట్లుగా, ప్రధానంగా సందేశాత్మకంగా ఉండే టట్లుగా "తిరునగరి" పద్యాలు రాస్తూ వస్తున్నారు. ఇది నిరంతర పద్య రచన ప్రక్రియ. ఈ పద్యాలు సహృదయు లను అలరిస్తూనే ఉన్నాయి. పండితలోకం "భేష్" అని ఆమోదముద్ర వేసింది. శ్రమకు శ్రమనే పర్యాయ పదమంటూ, "కష్టాన్ని నమ్ముకున్న మనిషి గెలిచి తీరుతాడని" అంటూ తన కవితాశకమును వ్యక్తపరిచారు.

**శ్రీరామ శతకం :**

"రామా" అనే మకుటంతో 108 పద్యాలున్న ఈ శతకం డాక్టర్ తూర్పు మల్లారెడ్డి రాశారు. కందములో అరవింద లోచనుణ్ణి పూర్ణభక్తితో సంకీర్తించారు. ఈ శతకం సుమారుగా 40 సం॥రాల క్రితం కళాశాలలో చదువకునే విద్యార్థి దశలోనే రాశారు. అయినప్పటికీ కవిత్వం రమ్యంగా ఉంది. భావాలు ఆర్ద్రంగా, రసార్ద్రంగా ఉ న్నాయి. ప్రధానంగా అధ్యాపకుడు కావడం వల్ల కవితా సౌందర్యము నవోన్మేషంగా పరవళ్లు తొక్కింది. అభివ్యక్తిలో జిగిబిగి గోచరిస్తుంది. ఇది ఆయన భక్తికి సహజమైన ప్రతీకలా ఉంది. తొలి కృతే అయినప్పటికీ చక్కని ప్రౌఢిమతో హృదయాన్ని ఆవేశపరుస్తుంది. ఇది 2010లో ముద్రితం.

నిర్మాణ క్లిష్టమైన అతి చిన్న కంద పద్యాలలో అనంత మైన రామాయణసారాన్ని 25 పద్యాల్లో నిక్షిప్తం చేసి, మరో 25 పద్యాలలో తన భక్తిని రామునకు నివేదించి మిగతా అర్థశత పద్యాలలో అనేక అనంతదాయకమైన సామాజి కాంశాల పట్ల మార్పును ప్రకటిస్తూ, అలతి అలతి వాడుక పద్యాలతో అద్భుతంగా అలి, పలుకుల తల్లి పద మంజీరాలలో ప్రతిధ్వనించేట్టుగా చేశారు మల్లారెడ్డి గారు.

ఈ శకతంలో ప్రతి పద్యం ఆణిముత్యం, ఆకంద మకరందం, ఆపాత మధురం. శతకాన్ని "శ్రీజానకీ మనోహర" అంటూ శ్రీకారంతో ప్రారంభించి శుభ సూచకం, శుభదాయకం చేశాడు. మామూలు పదాలలోనే రామయణ ఔన్నత్యాన్ని అందంగా వర్ణించాడు.

**శ్రీ వేంకటేశ్వర శతకం :**

శ్రీమాన్ నలదీగ కొండమాచార్యులు "శ్రీ మహితాత్మ హర్షనగరేశ్వర! కావర వేంకటేశ్వరా!" అనే మకుటంతో హైదరాబాద్ నగరంలోని హర్షనగరంలో వేంచేసియున్న కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని స్తుతిస్తూ, సంబోధిస్తూ 108 పద్యాలతో శతకంగా రాశారు. ఇందులో అన్నీ ఉత్పలమాల పద్యాలే, మరియొక విశేషం 'మకార' ప్రాసతో శతకంను పూర్తిగావించుట యనునది అందరకు సాధ్యం కాదు. పురాకృతసుకృతం, మంత్రానుష్ఠానం, పట్టుదల, ప్రతిభా సంపద పెద్దల ఆశీస్సులు లభించి నప్పుడే సుసాధ్యం. 'మకార' బీజమును ప్రాసలో నుంచి పూర్తిగావించిన "మన్మాతులేయుడు" కొండమాచార్యులు. ఆయన వేంకటేశుణ్ణి ప్రధానంగా స్తుఇంచినప్పటికీ, అక్కడక్కడ ఆయన ఇతర విషయాల విశిష్టతను భక్తి భావంతో వర్ణించినారు. ప్రచారం కోసం కాక, ప్రయోజనం కోసం కవి శతకం రాశాడు. శతకం పరమార్థము గలదై, చక్కని భావములతో కూర్చిన ఉత్పలమాలను శ్రీ వేంకటేశ్వరస్వామి గళసీమను అలంకరింపజేసినారు కొండమాచార్యులు.

**శ్రీ కొలనుపాక కోటిలింగేశ్వర శతకం :**

శిఖ గణేష్‌గౌడ్ అనన్యభక్తితో శ్రీ కొలనుపాక సోమేశ్వర స్వామిని భావావేశంతో తనకు కలిగిన కవితా ప్రసూనము లతో అర్పించారు. "కోటి లింగేశ్వరా! కొలుతు నిన్ను" మకుటంతో ఆటవెలదులతో 108 పద్యాలను 2004లో రాసిన శతకమిది. ఆటవెలదులలో స్వామిని అర్పించుట సమంజసంగా ఉంది. ఇందులో తన హృదయంలో మెదలుతున్న భావాలను, దేవతామూర్తులను తనివితీరా వర్ణించాడు. గురుతరమైన భక్తి భావములను హృదిలో నింపుకొని కొనుపాక క్షేత్రవాహనుడి కీర్తిని గానం చేయుటకు శత విధాలులగా ప్రయత్నం చేశారు కవి గణేశ్.

భక్తిభావన, క్షేత్ర విశేషములు, స్వామి మహిమ, స్వామి కారుణ్యం మున్నగునవి చక్కగా, సంగ్రహంగా ఇందులో వర్ణించడం విశేషం. ప్రతి పద్యంలో తన అపారమైన భక్తిని ప్రదర్శించడానికి ప్రయత్నం చేశారు. ఇందులో ఏ

పద్యాన్ని పేర్కొన్నా ఈశ్వరుని పట్ల గణేశ్‌కున్న ప్రగాఢ భక్తినిరతి ప్రస్ఫుటమవుతుంది. కవి గణేశ్‌లో శ్రద్ధ, పట్టుదల, పరిశ్రమ, ఓర్మి అన్నిటిని మించిన దైవభక్తి, గురుభక్తి మూర్తీభవించినవి. అందుకు సాక్ష్యమీ శతకం. ఈ శతకారంభంలో కొలనుపాక చరిత్ర (స్థలపరాణం)ను తెలపడం సమంజసంగా ఉంది.

శకతం చివరన వినాయక, ఈశ్వర, సరస్వతి, అయ్యప్ప, సోమేశ్వరుడు, నవవిధభక్తికి సంబంధించిన భజన కీర్తనలు కూడా చక్కగా రచించి శతకంలో చేర్చడం వల్ల వన్నె కలిగించారు. వీరు ఈ శతకంతోపాటు "యాదాద్రి నృసింహ శతకం" (1998) "శ్రీ కరిగిరి వేంకటేశ శతకం" (2015)లు కూడా రచించారు.

**వరదరాజ శతకం :**

ముడుంబై వరదాచార్య గారి శతకమిది. "వరదరాజ వాక్కు వరము జగతి" అనేది మకుటం. ఆటవెలది పద్యాల సంఖ్య 110. శతకమంతా నీతిబాహ్యమైన జగతిని ధర్మపథంలో నడిపించటానికి మాత్రమే ఉద్దేశింపబడింది. కొన్ని సామెతలు పద్య హృదయంలో ఒక లయాత్మక ప్రక్రియలా ఒదిగిపోయాయి. ఇదే కవి తపనగా, ఆశయంగా భావించవచ్చు. వరదాచార్య ప్రేమతత్త్వాన్ని తనదైన శైలిలో వర్ణించాడు. ప్రేమసూత్రం ఉండవలసిన పరిధిని సూచించాడు. వరదాచార్య శతకం "నీతులకు గని" అని చెప్పవచ్చు.

**ఎర్రోజు నీతి శతకం :**

శతకకర్త ఎర్రోజు బాలనర్సయ్యాచార్యులు గారిచే 2003లో విరచితమైనది. "ఎర్రోజు నీతి శకతం", కానీ ఈ గ్రంథం ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. శ్రీ బాలనర్సయ్యాచార్యులు సమాజోపకరణమైన నీతిని వింగడించి మకుటం పాటించకుండా శతకాన్ని రచించి, ఒక నూతన ఒరవడిని సృష్టించి ఓ కొత్తబాట వేశారు ఎర్రోజు వారు. దీనిలో ఉన్న 128 పద్యాలన్నీ కంద పద్యాలే. కందాలలో అందమైన భావాలు చెప్పిన ఈ కవి హృదయం భక్తిభావభరితం. విశ్వశ్రేయం కోరి ఈ శతక రచన చేశారు. సమాజానికి చక్కని నీతులు ప్రబోధించారు.

ఎర్రోజు వారు ఉన్నతవిద్యను అభ్యసించకుండా, స్వయంకృషితో చందోశాస్త్రాన్ని నేర్చుకొని అలవోకగా పద్యాలు చెప్పగల శక్తిని సంపాదించుకున్నారు. ఈ కంద పద్య కావ్యం ద్వారా సమాజంలో కనిపించే అనేక దోషాలను ఎత్తిచూపుతూ యువతరానికి ఒక చక్కని మార్గాన్ని చూపడానికి ప్రయత్నం చేశారు. ఎర్రోజు వారి కంద పద్యాలలో అందంగా చెప్పిన నిత్యసత్యాలెన్నో కనిపిస్తాయి. దైనందిన జీవితంలో ఎర్రోజు వారి అనుభవంలోకి వచ్చిన అనేక అంశాలను తన కంద పద్యాల్లో అక్షరాకృతి కల్పించి ఓ ఉత్తమకవిగా సమాజానికి చక్కని సందేశమిచ్చారు. ప్రతి పద్యం ఏ తొట్రుపాటుతనం లేకుండా చక్కగా సాగింది. ఇందులో ఎన్నో సూక్తులు, జాతీయాలు ఇమిడి ఉన్నాయి.

**ముగింపు :**

పాల్కురికి సోమనాథుడి నుంచి ప్రారంభమైన శతత రచన నాటి నుండి నేటి వరకు అప్రతిహతంగా కొనసాగుతూ వస్తుంది. ఏదో ఒక చోట, ఏదో ఒక అంశంపై ఒక శతక రచన వెలువడుతుంది. అలా వెలువడిన శతకాలలో యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన తెలిదేవర వేంకట్రావు "విషాద శతకం", కుంకుడు పాములకు చెందిన బి. మల్లారెడ్డి "కలియుగాభిరామ శతకం", వలిగొండకు చెందిన గంగాధారి యాదగిరి "వేంకటేశ్వర శతకం", భువనగిరికి చెందిన జిల్లా గౌతమయ్య "కృషీవలుడు శతకం", కొలనుపాకకు చెందిన విరువంటి నరసింహాచార్యులు "శ్రీరామ శతకం", "లక్ష్మీ శతకం" రచించారు. జొన్న ఎల్లదాసు, ఏలె ఎల్లయ్య, ఈగ బుచ్చిదాసు, భువనగిరి రామదాసు, నల్దీగ శ్రీనివాసాచార్యులు, ముడుంబై వరదాచార్యులు, తిరునగరి స్వామినాథన్, కీ.శే. నీలకంఠం రఘురామరాజు, కీ.శ. చక్రపాణి నరసరాజు, గొబ్బూరి గోపాలరావు, దీవి రమాదేవి, ఆచార్య ఎన్.గోపి, గోవర్ధనం వేంకట నరసింహాచార్యులు, గోవర్ధనం పురుషోత్తమాచార్యులు, గోధుమకుంట పోచయ్య, గుడిపల్లి వీరారెడ్డి, దేవినేని అరవిందరాయుడు, అవధాని ఐతగోని వేంకటేశ్వర్లు, గంజి

నరసింహ శతకాలు రాశారు. ఆరుట్ల యాదగిరిరెడ్డి, గడ్డం నరసింహారెడ్డి, పెసరు లింగారెడ్డి వచన కవిత శతకాలను రాశారు. కొన్ని శతకాలు ముద్రిత దశలో ఉన్నాయి. ఇంకొన్ని అముద్రితంగా ఉన్నాయి.

**ఆధార గ్రంథాలు :**


1. ఆంధ్ర శతక సాహిత్య వికాసము - డా॥. కె. గోపాలకృష్ణారావు.
2. తెలగాణ శతక సాహిత్యము (1970-1995) - డా॥. పల్లేరు వీరాస్వామి.
3. యాదాద్రి భువనగిరి జిల్లా సాహిత్య చరిత్ర - డా॥. పోరెడ్డి రంగయ్య.
4. నల్లగొండ జిల్లా కవులు - పండితులు - డా॥. టి. రంగాచార్య.
5. భువనకవనం, యాదాద్రి భువనగిరి జిల్లా కవుల - రచయితల పరిచయాలు - డా॥. పోరెడ్డి రంగయ్య.


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# బంజారాల భక్తి సంప్రదాయంలో సాతి భవానీలు - శక్తి ఆరాధనకు ప్రతీక



- పి. దత్తు
రీసెర్చ్ స్కాలర్,ఉస్మానియా విశ్వ విద్యాలయం, హైదరాబాద్.

గిరిజన సమాజాల్లో భక్తి, ఆరాధనకు విశిష్ట స్థానం ఉంది. ఈ భక్తి అనేది కేవలం మతపరంగా కాకుండా, సమాజ సంస్కృతిని, విలువలను ప్రతిబింబించేది. ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నివసించే బంజారా జాతిలో దేవతారాధన ప్రధాన భక్తి ప్రాథమికంగా కనిపిస్తుంది. ఇందులో “సాతి భవానీలు” అనే ఏడుగురు శక్తి దేవతలకు వారు విశేష భక్తిని ఉంచడం ప్రత్యేకతగా నిలుస్తుంది.

## సాతి భవానీలు - పరిచయం :

సాతి భవానీలు అనగా బంజారాలు ఆరాధించే ఏడుగురు శక్తి దేవతలు. వీరు భక్తులను అపాయాల నుండి రక్షించే వారిగా, తండాల రక్షకులుగా పూజింపబడతారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో ఈ దేవతల పూజ ఘనంగా నిర్వహించబడుతుంది. తండాల పొలిమేరల్లో మేకలు, పోతులు బలిగా సమర్పించి, ప్రత్యేక నైవేద్యాలతో భక్తి ఉత్సవాలు జరుగుతాయి. సాతి భవానీలు బంజారాలు ఆరాధించే ఏడుగురు శక్తిదేవతలు. వీరు బంజారా తండాల పరిరక్షణ కర్తలుగా, అపదలకు అడ్డుగా నిలిచే దేవతలుగా భావించబడతారు. వీరు:

1. తుల్జా భవాని, 2.మత్రాల్ భవాని, 3. హింగళా భవాని, 4. ద్వాళాంగర్ భవాని, 5. కంకాళి భవాని, 6. చండి (మెరామ) భవాని, 7. సీతలా భవాని. ఈ దేవతలు భిన్న స్వరూపాల్లో, రౌద్రంగా, శాంతంగా, రక్షక స్వరూపంగా భక్తుల కష్టాలను తొలగించేందుకు ఆరాధించబడతారు.

## తుల్జా భవాని :

తుల్జా భవాని అనేది శక్తి దేవత యొక్క ఒక మహత్తర స్వరూపం. ఈమెకు మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక, బంజారా జాతులలో అపార భక్తులు ఉన్నారు. ప్రత్యేకంగా బంజారాలు ఈ దేవతను ఏడుగురు శక్తిదేవతల్లో ముఖ్యురాలిగా కొలుస్తారు. తుల్జా భవాని అమ్మవారు శ్రీ మహాదేవి పరాశక్తి స్వరూపం. ఆమెను “తురళ భవానీ”, “తుల్జాపూర్ భవానీ”, “జగద్గురురాలు” అని కూడా పిలుస్తారు. శివుని అర్ధాంగిగా, దుర్గాదేవిగా భావించబడే ఈ తుల్జా భవాని రౌద్రమూర్తిగా దుష్ట శిక్షణకు, శాంతమూర్తిగా భక్తుల రక్షణకు,మాతృమూర్తిగా సంతానం, శాంతి ప్రసాదానికి పూజింపబడుతుంది. శివాజీ మహారాజుకు కటాక్షించిన దేవతగా ఈమె ప్రసిద్ధి. బంజారా తండాల్లో తుల్జా భవానిని సాతి భవానీలలో ముఖ్యమైన దేవతగా భావిస్తారు. ఆమెను తండా రక్షకురాలిగా,

ఆపదల నివారకురాలిగా కొలుస్తారు.శ్రావణ మాసంలో జరిగే సాతి భవానీ జాతరలో ప్రత్యేక పూజలు చేస్తారు. మేకల బలి, నైవేద్యాలర్పణ, డప్పు వాయిద్యాలు, నృత్యాలతో అమ్మవారిని శక్తిగా ఆహ్వానిస్తారు.

## మత్రాల్ భవాని :

జానపద సంస్కృతిలో శక్తి స్వరూపాలైన దేవతలకు విశేష స్థానం ఉంది. బంజారాల భక్తి సంప్రదాయంలో మత్రాల్ భవాని ఒక ప్రాధాన్యత గల శక్తిదేవత. ఏడుగురు సాతి భవానీల్లో ఒకరిగా ఈమెకు భక్తులలో అపారమైన విశ్వాసం ఉంది. ఆమెను ఆపదవేళ రక్షకురాలు, వైద్య శక్తిగా భావిస్తారు. బంజారా తండాల్లో మత్రాల్ భవానికి ప్రత్యేక ఆలయాలు ఉండకపోయినా, పల్లెల శివారులో చిన్న దేవరగుడి (ఘాటు లేదా మట్టి నిర్మాణ గుడి) ఉంటుంది. ఈమెకు పూలతో, ఆకులతో (ఆకుపచ్చ ఆకులను ముఖ్యంగా వాడతారు), నైవేద్యాలతో పూజలు చేయబడతాయి. ఉమ్మడి ఆదిలాబాదు, నిజామాబాద్, నిజాంసాగర్ ప్రాంతాల్లో ఈ భవానీకి ప్రత్యేక స్థానముంది.

## హింగళా భవాని :

హింగళా భవాని అనే పేరు బంజారాల తండాల్లో ఒక భయానక, శ్రద్ధాభక్తులతో కూడిన శక్తి దేవతగా ప్రసిద్ధి. ఏడుగురు సాతి భవానీలలో ఒకరైన ఈ దేవతను రోగాల నివారణకురాలు, దుష్ట శిక్షకురాలు, తండా రక్షకురాలు అనే విశ్వాసంతో భక్తులు కొలుస్తారు. పేరు లో ఉన్న "హింగళా" అంటే హింసకరమైన లేదా ఉగ్రశక్తి కలిగిన భవాని అని అర్థం. ఈమెను ఉగ్రరూపిణిగా, శత్రు నాశకురాలిగా, న్యాయాధిపతిగా, రోగనాశన శక్తిగా భావిస్తారు. భయంకర రూపంలో ఉన్నప్పటికీ, ఆమె భక్తుల పట్ల మాతృమూర్తిగా ఉంటుందని బంజారాలు విశ్వసిస్తారు. బంజారాల తండాల్లో హింగళా భవానికి ప్రత్యేక కల్లు గుడి, లేదా బండ పై పెట్టిన శిలామూర్తి రూపంలో పూజ జరుగుతుంది. కొన్ని తండాల్లో ఆమెను చెట్టు కింద, పొలిమేరల్లో పూజిస్తారు. ఉమ్మడి ఆదిలాబాదు, నిజామాబాద్, నిజాంసాగర్ మరియు ఇతర తెలుగు ప్రాంతాల్లో ఈ భవానీకి ప్రత్యేక స్థానముంది.

## ద్వాళాంగర్ భవాని :

ద్వాళాంగర్ భవాని బంజారాల మౌలిక విశ్వాసాల్లో ఒక ముఖ్యమైన శక్తిదేవత. ఏడుగురు సాతి భవానీలలో కీలకస్థానం కలిగి ఉన్న ఈ అమ్మవారు తండా ప్రజలకు ధైర్యాన్ని, రక్షణను, సాధికారతను ప్రసాదించే దేవతగా ప్రసిద్ధి. ఆమెను శక్తి, సమరశీలత, సమాజ పరిరక్షణకు ప్రాతినిధ్యంగా పూజిస్తారు. "ద్వాళాంగర్" అనే పదం బంజారా భాషలో మరియు జానపదంలో "ద్వారం వద్ద గల భవాని" అనే అర్థాన్ని కలిగివుంది. అంటే సీమ రక్షకురాలు, గడప దేవత అనే భావన. ఆమెను తండాల పొలిమేరల వద్ద లేదా తండా దారుల్లో పూజిస్తారు.

ఈ భవాని స్వరూపం ఉగ్రరూపురాలే కానీ భక్తుల పట్ల అనురాగిని. శత్రువుల నుంచి రక్షణ కలిగించేవారు, యువతలో ధైర్యం నింపే దేవత.తండా సంస్కృతి పరిరక్షణకు సంకేతం.

## కంకాళి భవాని :

కంకాళి భవాని బంజారాల సాతి భవానీలలో అత్యంత రౌద్రమూర్తి, శక్తిమంతమైన దేవత. ఆమెను శ్మశానశక్తి, కాలమాత, శత్రుఘ్ని దేవతగా తండాల ప్రజలు ఘనంగా పూజిస్తారు. ఈమె స్వరూపం భయానకమైనా, భక్తులకు మాత్రం అనుగ్రహదాయినిగా నిలుస్తుంది. "కంకాళి" అనే పదం కంకాళం (అస్థిపంజరం) అనే అర్థాన్ని కలిగివుండే సంబోధన.. ఇది ఆమె ఉగ్రతకు, నిర్భయతకు చిహ్నం. విశ్వాసాలు చూస్తే ఆమె శవాలతో అలంకరించబడి ఉంటుంది. శత్రువుల చేతిలో ప్రాణ నష్టం వాటిల్లినవారిని కాపాడుతుంది. బలిపశువుల రక్తాన్ని ఆశ్వాదిస్తుంది. న్యాయం కోసం పోరాడే వీరులకు శక్తిని ప్రసాదిస్తుంది. కంకాళి భవానిని సాధారణంగా తండాలో శ్మశాన ప్రదేశాల వద్ద,తండా చివరన, లేదా ఎండబడ్డ చెట్ల కింద పూజిస్తారు. ఆమెకు విగ్రహాలు ఉండకపోయినా, శిలలపై నిలిపిన కత్తి, పగుళ్ల పడ్డ కల్లు, రక్తపు రేఖలు గల బండలపై అమ్మవారిని ప్రతిష్టిస్తారు.

## చండి భవాని (మేరామ భవాని) :

మేరామ భవాని, బంజారాల ఏడుగురు సాతి భవానీలలో ఒకరు. ఆమెను చండి భవాని అని కూడా పిలుస్తారు.

ఈ దేవత బంజారాల తండాల్లో ఉగ్ర శౌర్య శక్తికి, ధీశక్తికి, శత్రునాశనానికి ప్రతీకగా కొలవబడుతుంది. మేరామ అన్న పదం కొంతమంది మూలపరంగా "మేరి అమ్మ" లేదా "మహా రౌద్రమ్మ" అనే భావనలతో ముడిపడినదిగా చెబుతారు. బంజారాల తండాలలో మేరామ భవానిని ప్రధానంగా పూజించే ప్రాంతాలు చూస్తే తండాల మధ్య భాగంలో చిన్న దేవాలయమో గుడిసెమో ఏర్పాటు చేసి, అక్కడ అమ్మవారిని ప్రతిష్టిస్తారు.కొన్నిచోట్ల గుట్టలపై, బండరాళ్లపై, పాలపిట్టలు నివాసముండే చెట్ల దగ్గర పూజిస్తారు. తండా యువతలు సమష్టిగా అమ్మవారి సేవలో పాల్గొంటారు. చండిక, దుర్గాస్వరూపంగా భక్తిలతో కొలవబడే ఈ అమ్మవారు ధర్మరక్షణకు ప్రతీక. "మేరామ" అనే స్థానికపదంతో పిలవడం బంజారాల భాషా సంస్కృతిని ప్రతిబింబిస్తుంది.

## సీతలా భవాని :

సీతా భవాని బంజారాల సాతి భవానీలలో అత్యంత శాంతమయి, మృదుమయి దేవతగా పూజింపబడే రూపం. ఇతర భవానీలు ఉగ్ర శక్తులను సూచిస్తే, సీతా భవాని మాత్రం శాంతి, క్షమ, సహన, ప్రేమ యొక్క ప్రబల చిహ్నాంగా ఉన్నారు. ఆమెను కొన్నిచోట్ల సీత యాడి తల్లి, సీతలా మాత అని కూడా పిలుస్తారు. సీతలా భవాని స్వరూపం ఎంతో శుభ్రంగా, తేజోమయంగా కనబడు తుంది. తెల్లటి వస్త్రధారణ, నిండైన ముఖంపై ఆరాధ నీయమైన కాంతి, చేతిలో కమలపుష్పం లేదా పాల భరణాలు, సత్యం, న్యాయం, దయకు ప్రతీక. సీతలా భవానిని సాధారణంగా తండాలోని పాలపిట్టలు నివసించే చెట్ల దగ్గర, తండా చివరన ఉన్న బండలపై లేదా ఇల్లల్లో చిన్న గుడిసె లేదా కోణంలో పూజిస్తారు. సీతలా దేవిని ఆదర్శమైన స్త్రీగా, క్షమ, శక్తి స్వరూపంగా ఆరాధిస్తారు. కుటుంబ శాంతి, ఐక్యతకు ఆమెను పూజిస్తారు.

## సాంస్కృతిక వైభవం :

సాతి భవానీ జాతరల ద్వారా బంజారాలు తమ భాష, వేషభాష, సంగీతం, నృత్యం, తృప్తికర జీవనవిధానం వంటి అంశాలను సమర్థంగా ప్రదర్శిస్తారు. ఇవి బంజారాల జాతి గుర్తింపుకు నిలయాలు. సాతి భవానీ జాతరలు అనేవి కేవలం పూజా కార్యక్రమాలు మాత్రమే కావు. ఇవి బంజారాల సాంప్రదాయ భక్తికి, మౌలిక సాంస్కృతిక విలువలకు, సామాజిక ఐక్యతకు ప్రాణం పోసే శక్తివంత మైన సంస్కృతికోత్సవాలు. ఈ పండుగల ద్వారా శక్తి తత్వాన్ని మాత్రమే కాదు, శాంతి, ధైర్యం, అనురాగం అనే విలువల్ని కూడా బంజారాలు తమ భవిష్యత తరాలకు బోధిస్తున్నారు.

ఊరేగింపులు, నృత్యాల ఉత్సాహంబీ సాతి భవానీ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగిస్తూ వెళ్లడం, డప్పు, ఘుమట వంటి వాయిద్యాలతో కూడిన నృత్యాలు ప్రధాన ఆకర్షణలు. మహిళలు బంజారా డాన్స్ చేస్తారు. పురుషులు శక్తి తత్వాన్ని ప్రతినిధించే ఊగడం, నృత్యం చేయడం కూడా జరుగుతుంది.

సాతి భవానీ జాతరలు ప్రధానంగా శ్రావణ మాసంలో (ఆగస్టు-సెప్టెంబర్) జరుగుతాయి. కొన్ని తండాలలో నవరాత్రుల సమయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పండుగ సమయంలో తండా మొత్తం ఒక ఉత్సవ సమూహంగా మారిపోతుంది.

## ఈ జాతరల సామాజిక ప్రయోజనం :

తండాల మధ్య పరస్పర సందర్శన, పాత బంధాలు మరల కలవడం,కొత్త తండా పెద్దల ఎంపిక, సాంఘిక సమస్యలపై చర్చలు వంటి విషయాల ద్వారా ఈ జాతరలు తండాల ఐక్యతకు, బంధుత్వాన్ని బలోపేతం చేయడానికి ఒక విశిష్టమైన వేదిక. జాతర సమయాల్లో అన్ని వయసుస్సులవారూ, అన్ని కుటుంబాలవారూ కలిసికట్టుగా పాల్గొంటారు. ఇది తండాలోని సంఘ బలాన్ని పెంపొందించి, వర్గవర్గాల మధ్య ఐక్యతను స్థిరపరుస్తుంది. పెద్దల నుంచి చిన్నల వరకు ఒకే నమ్మకం, ఒకే ఆరాధన, ఒకే ఉత్సాహంతో మమేక మవడం సామాజిక శక్తిని పెంచుతుంది. జాతరల్లో పూజా విధానాలు, గీతాలు, నృత్యాలు మనోభావాలను శాంతి పరుస్తాయి. మానవుల్లో భయం, అనిశ్చితి, ఒత్తిడికి ఉప శమనం కలిగిస్తుంది. అమ్మవారికి నమ్మకం ద్వారా ప్రజల్లో ధైర్యం, శాంతి, ఓర్పు వంటి మానసిక గుణాలు పెరుగు

తాయి. జాతరల్లో డప్పులు, వీర నృత్యాలు, గీతాలు, అమ్మవారి గాథలు విరివిగా ప్రదర్శించబడతాయి.. సాతి భవానీలు స్త్రీ శక్తులే కావడం వల్ల, మహిళలకు ప్రత్యేక గౌరవం, భక్తిగా అధిక భూమిక లభిస్తుంది. ఇది తండాలలో స్త్రీలకు స్థానం, గౌరవం, స్వయంకర్తృత్వ భావాన్ని పెంచుతుంది.

**ముగింపు :**

సాతి భవానీ జాతరలు - బంజారాల భక్తి, సంస్కృతి, సమైక్యతకు ప్రతీక. బంజారాల జీవితంలో సాతి భవానీలు కేవలం పూజార్చనలు పొందే దేవతలు మాత్రమే కాదు. అవి ఆస్తికత, ఆదర్శం, ఐక్యత, అధర్మ నిర్మూలన, ఆత్మవిశ్వాసం అనే విలువల సారాంశాలు. తండాలలో జన్మించిన ప్రతి బంజారా బాలిక గుండెలో మాతృశక్తి అంటే ఏమిటో, సమూహం అంటే ఏమిటో ఈ భవానీల ద్వారా నేర్చుకుంటుంది. తండ్రి గొంతులో పాడే జానపద గీతాల ద్వారా ఆ దేవతల లీలలు, మహిమలు మన మనసుల్లో నాటుకుపోతాయి. సాతి భవానీ పండుగలు, జాతరలు, వాటిలో నిక్షిప్తమై ఉన్న నమ్మకాలు, కట్టుబాట్లు ఇవన్నీ కలిసి బంజారాల సాంస్కృతిక ధారను కాలగతిలో నిలుపుతూ, సమాజ నిర్మాణంలో ఆధ్యాత్మిక ఆధారంగా నిలుస్తున్నాయి. ఈ శక్తి స్వరూపాల పూజ క్రమాల్లో, తండాల జీవితం పునరుద్ధానమవుతుంది. సామాజిక స్పృహ, పర్యావరణ జాగృతి, జానపద కళల సంరక్షణలు వంటివన్నీ భక్తి వేదికపై రూపుదిద్దుకుంటాయి.

**పరామర్శ గ్రంథాలు :**


1. Gor Banjara (An enduring tribe), Dr. Dhanunjay Naik, Dr. Surya Dhanunjay, 2020 Hyderabad.
2. నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం జీవన చిత్రణ, సూర్యా ధనుంజయ,హైదరాబాద్, 2009.
3. బంజారా సంస్కృతి - ప్రదర్శన కళలు, జి. శంకర్ నాయక్ , Publisher : Tribal Cultural Research And Training Institute, Hyderabad, 2016.
4. బంజార పండుగలు - సాహిత్యం : హంసావత్ నాగేంద్ర, Tribal Cultural Research And Training Institute, Hyderabad, 2017.
5. ఆదిలాబాద్ జిల్లా సాహిత్య చరిత్ర, ఉదారి నారాయణ, Publisher : Telangana Sahitya Akademi, 2019.


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# బంజార మాతృభాషలో ప్రాథమిక విద్య తెలుగు, ఆంగ్ల భాషల ప్రభవం



- లోనావత్ సత్యకుమారి
పరిశోధక విద్యార్థిని, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

## భాషా పరిచయం :

మానవ నాగరికతలో భాషకు చాలా ప్రాముఖ్యం ఉంది భాషే ఒక జాతి సంస్కృతికి, కళలను తద్వారా మనుగడను నిర్ణయిస్తుంది. భాష ఒక జాతి యొక్క సాంప్రదాయం మరియు జీవన విధానం. ఈ సృష్టిలో మానవుడు మిగిలిన ప్రాణుల కన్నా ప్రత్యేకంగా గుర్తించ బడటానికి ముఖ్యమైన కారణం భాష. భావ వ్యక్తీకరణకు ఉపయోగించే సాధనం భాష. భాష ప్రధానంగా ధ్వనుల రూపంలో ఉంటుంది. మనుషులందరూ మాట్లాడుతారు కనుక మానవ సమాజాలన్నింటిలోను భాష ఉంది. ఒకరి భావాలు మరొకరు అర్థం చేసుకోవడానికి, ఒకరికొకరు భావాలను వినిమయం చేసుకోవడానికి వాహికగా భాష ఏర్పడింది. ఇది ధ్వని రూపంగానూ, సంకేత రూపంగానూ ఉంటుంది. భావ వ్యక్తీకరణ చేయడానికి భాష పుడు తుందని, ఆ భాష పుట్టడానికి ముందు మనిషి మెదడులో ఒక రకమైన చర్య జరుగుతుందని మనోవైజ్ఞానిక పరిశోధన వల్ల తెలిసింది.

## ఆంగ్లం - పరిచయం :

భారతదేశానికి ఆంగ్లం 17వ శతాబ్దంలో బ్రిటీషు వ్యాపారస్తులతో పాటుగా వచ్చింది. ఆ తదనంతర కాలంలో ఈస్టిండియా కంపెనీ వ్యాపారాలకు, ఆంగ్లేయ ప్రభుత్వ విధానల అమలు కోసం 1835వ సంవత్సరంలో లార్డ్ మెకాలే భారతదేశంలో ఆంగ్ల విద్యావిధానానికి నాంది పలికారు. భారతదేశ భాషలలో లిఖించి ఉన్న విజ్ఞానమంతా ఆంగ్లంలోకి అనువదించబడింది. ఆంగ్లం లోనివి భారతీయ భాషలలోకి అనువదించబడ్డాయి.

## తెలుగు - పరిచయం :

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అధికార భాషగా తెలుగుకు గుర్తింపు ఉంది. భారతదేశంలో హిందీ, బెంగాలీ తరువాత అత్యధికులు తెలుగు భాష మాట్లాడే వారున్నారు. తెలుగు ద్రావిడ భాషా కుటుంబానికి చెందిన భాష. క్రీ.పూ. మొదటి శతాబ్దంలో శాతవాహన రాజుల "గాథాసప్తశతి"లో తెలుగు పదాలు మొదటగా కని పించాయి. పురాతత్వ పరిశోధకుల ప్రకారం తెలుగు భాష ప్రాచీనత 2400 సంవత్సరాల నాటిది అని చెప్పవచ్చు.

## బంజార గోర్‌బోలి - పరిచయం :

బంజారలు భారతదేశమంతా వ్యాపించి వున్నారు. వీరి భాష పేరు గోర్‌బోలి. తమని తాము 'గోర్' అని, వేరే వారిని 'కోర్' అని పిలుస్తారు. దేశంలోని గిరిజనులతో పోల్చుకుంటే వీరికి కొన్ని ప్రత్యేకతలున్నాయి. దేశమంతా

వీరు విస్తరంచినప్పటికీ ఒకే రకమైన భాషను మాట్లాడు తున్నారు. బంజార భాషలో చాలా ప్రాచీన లక్షణాలు కలవు. ఇది పాక్షికంగా మార్వాడి, ఉత్తర గుజరాతీ భాషల మీద ఆధారపడి ఉంటుందని "సర్ జాన్ గ్రియర్సన్" అభిప్రాయపడ్డారు. గుజరాతీ, మరాఠీ, రాజస్థానీ, హిందీల కలయికే గోర్‌బోలీ భాష (లంబాడీ). లంబాడీలు మాట్లాడే భాష నాలుగు భాషల కలయికగా ఇండో ఆర్యన్ భాషా కుటుంబానికి చెందినదిగా భాషా శాస్త్రవేత్తలు నిర్ధారిం చారు. వీరి భాషకు లిపి లేదు. సాహిత్యం మొత్తం మౌఖికం గానే ఉంటుంది.

## గోర్‌బోలిపై తెలుగు - ఆంగ్ల భాషల ప్రభావం :

బహుబాషా వ్యవహార ప్రదేశంలో భాషల మధ్య సంపర్కం భౌగోళిక, రాజకీయ, సామాజిక సాంస్కృతిక కారణాల వల్ల ఏర్పడుతుంది. మనదేశంలో కూడా పైన పేర్కొన్న భిన్న కుటుంబ భాషల మధ్య, ఒకే కుటుంబం లోని భిన్న భాషల మధ్య కాలాల్లో సంవర్కం ఏర్పడింది. తత్ఫలితంగానే ఆయా భాషల మధ్య కనిపించే పరస్పర ప్రభావం.

రెండు భాషల భౌగోళిక, చారిత్రక, సాహిత్య, సాంస్కృతిక సాన్నిహిత్యాన్ని ద్విభాషా వ్యవహారం అని అంటారు. ద్విభాషా వ్యవహార ప్రాంతంలో సాహిత్యం సంస్కృతీ విలువలు స్పష్టంగా కన్పిస్తాయి. స్త్రీ పురుష సంబంధాలు మొదలుకొని రాజకీయ, సామాజిక అవగాహన వరకు తేడాలు కనబడతాయి. రాజకీయ, సామాజిక పరిణామాల వల్ల అటు తెలుగులోనూ, ఇటు గోర్‌బోలిలోనూ అనేక మార్పులు చేటు చేసుకోవటం మనం గమనించవచ్చు. సరిహద్దుకు దగ్గరగా ఉండే ప్రాంతాల్లో మాత్రం ప్రభావం, ఇంచుమించు అందరి లోనూ కన్పిస్తుంది.

రెండు భాషల మధ్య పరస్పర సంపర్కం జరిగినప్పుడు ఒక భాష మాట్లాడే వ్యక్తి మరో భాషా వ్యవహార భాషను నేర్చుకోవడం జరుగుతుంది. కొన్నిసార్లు ఇరువురు ఒకరి భాషను ఒకరు నేర్చుకోవడం జరుగుతూ ఉంటుంది. అంటే భాషా సంపర్కం ద్విముఖతగా ఉందన్నమాట. రెండు భాషల సంపర్కంలో వ్యవహర్తలు సహజంగా పరభాషా పదజాలంతో పాటూ పరభాషా వ్యాకరణం నేర్చుకోవడం జరుగుతుంది. అప్పుడు మాతృభాషా ప్రభావం పరభాష మీద, పరభాషా ప్రభావం మాతృభాష పైన ప్రసరిస్తుంది. ఇది సహజంగా ద్విభాషా వ్యక్తుల మధ్య వున్న సంబంధా లపై ఆధారపడి ఉంటుంది.

గోర్‌బోలి, తెలుగు భాషలను సంపర్కం దృష్ట్యా పరిశీలించినప్పుడు ప్రధాన సంస్కృతి అయినటువంటి తెలుగు సంస్కృతి యొక్క ప్రభావం బంజార సంస్కృతిపై ఎక్కువగా ప్రసరించినట్లు కనబడుతుంది. బంజార భాషలోని పదజాలాన్ని విశ్లేషించి చూసినప్పుడు ఆ భాషలో తెలుగు నుండి అరువు తెచ్చుకున్న పదాలు అనేకం వున్నాయి. ఆ పదాల ద్వారా లంబాడీ భాషీయులు తెలుగు సంస్కృతి నుంచి గ్రహించిన సాంస్కృతిక అంశా లను, వాటి విలువలను గర్తించవచ్చు.

ఉదా : వ్యవసాయం చేసే రైతులు పొలం దున్నడానికి ఉపయోగించే పనిముట్లను తెలుగులో పార, గడ్డపార, టెంక మొదలగు పదాలను ఉపయోగిస్తారు. ఇవే పదాలను బంజారలు కూడా ఉపయోగిస్తారు.

దేశబాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయల వారిచే పొగడబడిన తెలుగు భాష, తెలుగు అర్థం లెస్స - ఎక్కువ కాకుండా ఆంగ్ల అర్థం లెస్ - తక్కువగా మారిందని రాష్ట్ర పాఠశాలల గణాంకాలు చెబుతున్నాయి. తెలుగు మాధ్యమ పాఠశాలలు, విద్యార్థులు రోజు రోజుకి తగ్గిపోతున్నాయి. ఆంగ్లంపై వ్యామోహంతో తెలుగు పునాది ఆదిలోనే అంతమయ్యే స్థితికి వచ్చింది. ఈ ఆధునిక సమాజంలో తెలుగు వారు అభివృద్ధి చెందుతూ ముందు వెళుతన్నారు కాని వారి తెలుగు భాష మాత్రం తిరోగమనంలో పయనిస్తుంది.

ఆంగ్ల ప్రభావం తెలుగుపై ఎంతగా ఉందంటే అచ్చ తెలుగు కుటుంబాలు కూడా ఆంగ్ల పదాలు లేకుండా వారి మనుగడను సాగించలేకపోతున్నాయి. వారి రోజు వారి వ్యవహారాలను కూడా ఆంగ్లంలోనే వాడుతున్నారు. ఆంగ్లంలో మాట్లాడటం అనేది వారి హోదాకి చిహ్నంగా భావిస్తున్నారు. బంజార గోర్‌బోలి భాషపై తెలుగు, తెలుగు భాషపై ఆంగ్ల ప్రభావాలు మనకు స్పష్టంగా కని

పిస్తున్నాయి. ఆంగ్ల మాధ్యమంలో చదువుకుంటే ఉద్యోగాలు ఎక్కువగా వస్తాయని తెలుగు భాషలో అవకాశం తక్కువగా ఉంటుందని ఈ సమాజంలో ఒక అపోహ ఏర్పడింది. ఉద్యోగం, వ్యాపారం చేయాలంటే ఆంగ్లం కచ్చితంగా ఉండాలి అనే భావన అందరిలో ఉంది. ముఖ్యంగా ఈ భావనే తెలుగు భాషపై ఆంగ్ల ప్రభావం ఎక్కువగా ఉండేట్టు చేస్తుంది. అదేవిధంగా గోర్‌బోలి భాషలో చదువుకుంటే అవకాశాలు రావని తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రాథమిక స్థాయి నుండే తెలుగు, ఆంగ్ల పాఠశాలలో చేరుస్తున్నారు.

### తెలుగు నుండి గోర్‌బోలి భాషకు అరువు తెచ్చుకున్న పదాలు :

| తెలుగు | గోర్‌బోలి | ఇంగ్లీషు |
|---|---|---|
| నల్లి | నల్లి | beel bug |
| మంద | మంద | herd |
| కొంగ | కొంగ | crane |
| పండుగ | పండ్గ | festival |
| దేవాలయము / గుడి | గుడి | temple |
| పూజ | పూజ | worship |
| బొమ్మ | బొమ్మ | doll |
| కొస | కొస | edge |
| పంట | పంట | crop |
| కాలువ | కాలువ | canal |
| గోడ | గోడ | wall |
| ఇటుక | ఇటిక | brick |
| పంతులు | పంతులు | teacher |
| పలక | పలుక | slate |
| పాటము | పాటమ్ | lesson |

### మాతృభాష ఉపయోగాలు :

ఈ సృష్టిలో ప్రతిజీవి తమ సొంత భాషలో జీవనం సాగిస్తుంది. తల్లి భాషలోని సౌకర్యం మరే ఇతర భాషలల్లో ఉండదు. మాతృభాషలో విద్యను అభ్యసిస్తే అది తేలికగా అర్థమవుతుంది. మంచి విజ్ఞాన సముపార్జనకు అది దోహదం చేస్తుంది. మాతృభాష తరతరాలుగా వస్తున్న వారసత్వపు సంపద, మన మాతృభాష - మన బాధ్యత. భాషను ముందు తరాల వారికి అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. ఏ అంశానైన మొదడు తన మాతృభాష లోనే త్వరగా స్వీకరిస్తుంది. ఆ తర్వాత అవసరానుగుణంగా ఇతర భాషలకు అనువదించుకుంటుంది. మాతృభాష మీద పట్టు కలిగి వుంటే ఇతర భాషలను సునాయసంగా నేర్చుకోవచ్చని పరిశోధకలు తెలియజేస్తున్నారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ జరిపిన సర్వేలో మాతృభాష మాధ్యమంలో చదివిన విద్యార్థులు పరాయి భాష మాధ్యమంలో చదివిన విద్యార్థుల కంటే చదవడంలోనూ, రాయడం లోనూ, ఆలోచనా విధానంలోనూ ఎక్కువ సృజనాత్మకత కలిగి ఉన్నారని తెలిపారు.

### మాతృభాష విద్యామాధ్యమ ప్రయోజనాలు :

- విద్యకు ఖర్చు తక్కువ అవుతుంది.
- తక్కువ సమయంలోనే ఎక్కువ విషయాలు నేర్చుకోవచ్చు.
- ఇంటి భాష - బడి భాష అనే అడ్డుగోడలు ఉండవు.
- పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకుంటారు.
- గ్రహణశక్తి పెరుగుతుంది.
- తరగతి గదిలో చురుకుగా పాల్గొంటారు.
- ప్రశ్నించే తత్వం పెరుగుతుంది.
- సృజనాత్మకత పెరుగుతుంది.
- బడి మానేసే వారి సంఖ్య తగ్గుతుంది.

మాతృభాష పారుతున్న నదిలాంటిది. చిన్న చిన్న ఆటుపోటులను తట్టుకుంటూ నది ప్రవహించనట్లు భాష కూడా ముందుకు సాగుతుంది. ఆంగ్లం లాంటి మహా సముద్రపు భాషలు పయనాన్ని కొనసాగించడానికి పనికి వచ్చినా కూడా విజ్ఞానపు దాహాన్ని తీర్చి ప్రాణాన్ని నిలువ గల సామర్థ్యం మాత్రం మాతృభాషకు ఉంది. ప్రపంచీ కరణ నేపథ్యంలో తెలుగు, ఆంగ్లంపై మోజు పెరిగి ఉండవచ్చు. కాని మాతృభాషపై మమకారం మాత్రం తగ్గలేదు. ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాష

దినోత్సవం - ప్రపంచమంతటా మాతృభాషలను రక్షించు కుని, అభివృద్ధి పరచుకోవాలని పిలుపునిచ్చింది.

**ముగింపు :**

ఆంగ్లం, తెలుగు విస్తరిస్తున్న వేళ బంజార మాతృభాష స్థానాన్ని రక్షించుకోవాలి అంటే బంజార వారందరూ తమ రోజు వారి వ్యవహారాలను బంజార గోర్‌బోలి భాషలోనే జరుపుకోవాలి. పలకా బలపం నుండి పట్టా పుచ్చుకునే వరకు ప్రభుత్వ, ప్రైవేటు బడులలో చదువులన్నీ ఆంగ్లం, తెలుగు నుడిలోనే ఉంటున్నాయి. ప్రజాస్వామ్యపు పరిపాలన వ్యవహారాలు, ప్రభుత్వ కార్యకలాపాలు, కార్యాలయాలలో వీటికే ప్రాధన్యత ఉంది. బంజారలు తెలుగు, ఆంగ్లం విజ్ఞానం కాదు భాష మాత్రమే. సమాజంలో ప్రజల ఆర్థిక అసమానతలకు, నిరుద్యోగానికి, పేదరికానికి అనేక కారణాలు ఉన్నప్పటికీ అందులో విద్యా మాధ్యము ముఖ్యమైనది. మనిషి జీవితంలో ఆహ్వానించ దగని విషయాలు చోటు చేసుకున్నప్పుడు మూలాల్లోకి వెళ్ళి సమస్యను పరిష్కరించాల్సి ఉంటుంది. పిల్లలకి ప్రాథమిక, మాధ్యమిక విద్య తమ జీవితంలో మూలంగా నిలుస్తుంది. తల్లి ఒడిలో ఏ భాష నేర్చుకుంటాడో, చుట్టూ సమాజం ఏ భాషలో వ్యవహరిస్తుందో ఆ భాషలోనే ప్రాథమిక విద్య, మాధ్యమిక విద్య ఉండాలి. చిన్ననాటి నుండే నాణ్యమైన విద్యను అందించాలి. ఈ విధంగా మాతృభాషలోనే విద్యను అభ్యసింప చేసినప్పుడు ఆలోచన విధానంలో సృజనాత్మకతను అలవర్చు కుంటారు. తెలుగు, ఆంగ్లం విస్తరించినా బంజార గోర్‌బోలి స్థానం పదిలంగానే ఉంటుందని నా అభిప్రాయం. ఎవ్వరికైనా సరేర మాతృభాషతో పోలిస్తే మరే ఇతర భాషలో కూడా మాతృభాషపై ఉండే పట్టు ఉండదు.

## References :


| | |
|---|---|
| 1. G. P. Reddy - 1965 | Census of India - 1961, Monograph Series - Lambadi, office of the Registrar General India, MOHA, New Delhi. |
| 2. D. R. Pratap - 1972 | The Banjaras of Bapunagar, TCR & TI, Tribal Welfare, Hyderabad, Adhra Pradesh. |
| 3. చుక్కా రామయ్య - 2004 | ఇంటిభాష, స్పృహ సాహితి సంస్థ, కోదాడ, హైదరాబాద్. |
| 4. హంసావత్ నాగేంద్ర - 2016 | బంజార పండుగలు - సాహిత్యం, గిరిజన సాంస్కృతిక పరిశోధన & శిక్షణా సంస్థ, హైదరాబాద్. |
| 5. జె.డి. ప్రభాకర్ - 03/2021 | 'అమ్మనుడి' - పత్రికలో ప్రచురించబడిన వ్యాసం, విజయవాడ. |
| 6. డా॥. భూక్య తిరుపతి - 2012 | ఆధునిక సమాజంలో గిరిజన భాషా - సంస్కృతులు, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం. |
| 7. అంతర్జాలం | గూగుల్, వికిపీడియా. |


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

భావవీణ
కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study

# తెలంగాణ గ్రామీణ దళిత స్త్రీ జీవన చిత్రణ కథలు



- కట్కూరి సంపూర్ణ
పరిశోధక విద్యార్థిని.

1990 దశకంలో దళితోద్యమ చైతన్యంతో ఒకవైపు ఉద్యమాల్లో పాల్గొంటూ మరోవైపు సాహితీరంగంలో రాణించిన వారు ఇప్పటికీ అదే స్ఫూర్తితో పనిచేస్తున్నారు. ఇట్లా కథలు రాసిన పుస్తకాలుగా వెలువరించారు. జాజుల గౌరి, గోగు శ్యామల, జూపాక సుభద్ర ఉన్నారు. ఈ ముగ్గురు తమ కథలను పుస్తకాలుగా వెలువరించారు. జాజుల గౌరి అర్బన్ జీవితంలో చదువు విలువను, పేదరికాన్ని, ఆధిపత్య నిరసనను 'మన్ను బువ్వ కథా సంపుటిలో రికార్డు చేశారు. గోగు శ్యామల కథల పుస్తకం ఏనుగంత తండ్రికన్నా యేకుల బుట్టంత తల్లి నయం పేరిట ప్రచురితమయింది. ఇందులో తెలంగాణ మాదిగల, వారి ఆశ్రిత కులాల జీవన స్థితిగతులను, వాడ బతుకులను చిత్రించింది. మాదిగ సాంస్కృతిక అస్తిత్వాన్ని అక్షరీకరించింది. జూపాక సుభద్ర తన కథల సంపుటి 'రాయక్క మాన్యమ్' 231లో వివక్ష ఎన్ని రకాలుంటదో లెక్కగట్టి చెప్పింది. ఇటీవల 'రిజర్వేషన్ బోగి' పేరిట మరో కథా సంపుటిని ఇటీవల వెలువరించారు. ఈ కథలు ఇంగ్లీషులోకి తర్జుమా అయి పుస్తక రూపం దాల్చింది. బల్లెనో దోస్తుగానీ ఊల్లె గాదు అని వివక్ష రూపాన్ని చిత్రికగట్టింది. దళిత ఉన్నతోద్యోగి ఇంటి పనిమనిషి కులం కారణంగా తకరారు బెట్టడం, ఆఫీసులో తోటి ఉద్యోగులు తినే కాడ వివక్ష చూపడం ఇట్లా అనేక కథలను రాసింది. ఆమె రాసిన 'శుద్ధి జెయ్యాలే' అనే కథ చదువుకున్నవాళ్లు సైతం కులం కారణంగా ఎదుర్కొంటున్న వివక్షను చిత్రించింది.

గోగు శ్యామల, జూపాక సుభద్ర ఇద్దరూ కలిసి నల్లరేగడి సాల్లు మాదిగ ఉపకులాల 'ఆడోళ్ళ కథలు' పేరిట 2006లో వెలువరించారు.

ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఊపందుకోవడంతో వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారు కూడా అందులో భాగస్వాములయిండ్రు. అయితే రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తర్వాత తెలంగాణ నుంచి కొత్త కథకులు ఎక్కువ మంది ఎదిగి వచ్చిండ్రు. అందులో దళిత మహిళలు కూడా అధికంగానే ఉన్నారు.

తెలంగాణ దళిత స్త్రీల గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరమున్నది. ఇందులో గోగు శ్యామల, జాజుల గౌరి, జూపాక సుభద్ర, మాదిగల స్వానుభవ కథలు రాశారు. అంతకుముందు జూపాక సుభద్ర దళిత మహిళలు సామాజికంగా, రాజకీయంగా ఎదుర్కొంటున్న వివక్షను, దాన్ని అధిగమించడానికి వారు చేస్తున్న కృషిని కథలుగా మలుస్తున్నారు. గోగు శ్యామల రాసిన కథలు

'ఏనుగంత తండ్రికన్నా ఏకుల బుట్టంత తల్లినయం' పేరిట మహిళా దృక్కోణాన్ని రికార్డు చేశాయి. ఈ కథలు 2015లో వెలువడ్డాయి. 'రడం' కథలో గోగు శ్యామల చదువు విలువను గుర్తెరిగి మసులుకునే విధంగా రాసింది. అంతేకాదు దళితులు తమ ఉపకులాల పట్ల చూపించే వివక్షనూ, మూఢ నమ్మకాలు ఎత్తి చూపారు. వర్గీకరణ ఉద్యమాన్ని భిన్న కోణాల్లో ఆవిష్కరించారు.

జూపాక సుభద్ర కథలు సమాజంలో జరుగుతున్న దళితుల యదార్థ సన్నివేశాలను చిత్రించాయి. సామాజిక సమస్యల నేపథ్యంలో కూడిన కథనాలను చిత్రిస్తూ సాధ్యమైనంత వరకు ప్రజలను చైతన్యం చేసే దిశగా రచయిత్రుల కథలు పయనిస్తున్నాయని చెప్పవచ్చు. సామాజిక సమస్యలతో భూజు పట్టిపోతున్న ఈ సమాజాన్ని తన కథల ద్వారా రచయిత్రులు శుభ్రం చేసే ప్రయత్నం నిజాయితీగా చేస్తున్నాడని చెప్పవచ్చును. సూర్యోదయం నుండి సూర్యోస్తమయం వరకు స్త్రీలు వెట్టిచాకిరి చేస్తూ దళిత కుటుంబానికి చేదోడు వాదోడుగా వుండే మహిళకు మాత్రం విశ్రాంతి లేదని రచయిత్రి బాధపడ్డారు. మన చుట్టూ ఉన్న సమాజంలో జరుగుతున్న, కనబడు తున్న యదార్థ స్థితిని తన దళిత కథల ద్వారా తెలియ జేప్పారు. కులం పేరుతో కుత్సిత బుద్ధితో అంటరాని వారంటూ హేళన చేస్తున్న సమాజం నుండి మార్పు దిశగా అడుగులు వేస్తున్నప్పటికీ చాలామందిలో ఆ జాడ్యం పోలేదు. మాటల ద్వారా, చేతల ద్వారా ఏదో ఒక రూపంలో వ్యక్తమవుతూనే ఉందని వేదన చెందారు. కులముద్రతో అవమానములు పొందినప్పటికీ, పడి శ్రద్ధగా చదువుకొని విద్యావంతుడయినపు గౌరవించడానికి ఈ సమాజంలోని కొందరికి మనసు పోవడం ఆశ్చర్యకర మంటూ, మార్పును కోరుకుంటున్నారు జూపాక సుభద్ర.

నేటికీ సామాజికంగా అస్తవ్యస్త, ఎగుడుదిగుడు పరిస్థితులున్న నేపథ్యంలో పేదవాడి ఆకలి తీరే దారి లేదు. నిర్భాగ్యులు ఆకలిని తీర్చే కార్యక్రమాలు అవసరం. ఉన్నవాడికి ఉన్నత విద్యలు, లేనివారికి ఏమీ లేవు. కాలానుగుణంగా వచ్చే మార్పులకు తగినట్లుగా, ప్రభుత్వ రంగంలో విద్యకు పెద్దపీటవేసి, పేదలు, దళితులు గిరిజనులు, బలహీనవర్గాల వారు ఉన్నత చదువులు చదివి, ఉపాధి అవకాశాలను పొందేలా చేయాలని రచయిత్రి ఆకాంక్షిస్తున్నారు.

దళితులు తెలివిగా స్వతంత్రంగుంటే వూర్లె సేతబడి చేస్తున్నరని సంపుతుంన్రు. భూస్వాములు పెద్ద కులాలోల్లు గిచ్చికయ్యాలు పెట్టుకొని సంపుతుంన్రు. అన్నంలేనోడు దొంగ, ఆలేనోడు లంగ తీరు మమ్మల్ని ఈ సమాజం జూస్తుంది. సమ సమాజాన్ని తెస్తమనే అన్నలు గూడ అదే బాట బట్టింన్రు, సంపదల్సుకుంటే 'ఇన్ఫార్మర్' అని ముద్రేస్తే సేతికి మట్టంటదని అను కుంటుంన్రు, ఎన్‌కౌంటర్ లెక్కలు దియ్యంన్రి, సచ్చుడు కాడ గూడ కులం యెట్లున్నదో అర్థమైతది. ఇన్ఫార్మర్ పేరుతోని దళిత కులాల్ని చానమందిని అన్నలు ప్రజాకోర్టు పేరుమీద సంపింన్రు. అదే పెద్దకులం ఇన్ఫార్మ్ని ఎంత మందిని ప్రజాకోర్టుల చంపింన్రో ఒకసారి ఆత్మ విమర్శ చేసుకొమ్మని విన్నవిస్తున్నాను.

పెద్ద కులపోళ్లు పార్టీ పేరుతోని, ఇన్ఫార్మర్ పేరుతోని పోషన్నను అన్యాయంగా చంపిన దానికి దళితులుగా మా సవాళ్లను, డిమాండ్లకి సమాధానాలు చెప్పాలి. వాటికి నిజాయితీగా స్పందించి ఆత్మవిమర్శ చేస్కోవాలి. దానికి ప్రతిగా శిక్షలు వేయాలి.

"పోషన్నను చంపినోళ్లకి మా ప్రశ్నలేదంటే దళితులంటే పోలీసు ఇన్ఫర్మర్లా? పోషన్న ఎట్లాంటి వాడు? పోషన్నను చంపడం వెనక కుల శక్తుల పాత్రేమిటి? పోషన్నను చంపిన వాళ్లపట్ల మీ స్పందన కార్యాచరణతో తెలుపాలె! బాధితుని కుటుంబానికి అన్ని రకాల తోడ్పాటునంది య్యాలి. పోషన్నను ఇన్ఫార్మర్ ముద్రేసినందుకు క్షమాపణ చెప్పాలి. ధోషుల్ని శిక్షించాలి ఆ దిశగా ఈ ఉద్యమం కొనసాగుతుంది" (నల్లజెండా, జూపాక సుభద్ర, పుట. 93) తెలంగాణ అణగారిన గ్రామీణ జనం మానవ గౌరవం, మెరుగైన జీవనం, మార్పు కోసం పడే తండ్లాట లను రచయిత్రి గొప్పగా చిత్రించారు. అంటులకు అడుగుకు వెనుకకు నెట్టబడిన జీవితాలు ఈ కథలో కనిపిస్తాయి. తెలంగాణ మట్టి మనుషుల జీవ భాషలోని నుడి, పడి, పలుకుబడుల మాధుర్యాన్ని రచయిత్రి ఈ

కథల ద్వారా పాఠకులకు అందించారు. జీవించే మనిషికి ప్రేమించే తత్త్వం ఉండాలి. ఈ ప్రేమకు కుల, మత, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, అసమాతనలు కానీ, స్వార్థం, రక్తసంబంధాలు కానీ అడ్డు రాకూడదు. అపుడే మనిషి సంకుచితత్త్వం నుండి బయటపడి మానవీయతను ఆపాదించుకుంటాడు. ఈ నేపథ్యంలో ఒకే జాతి, ఒకే చరిత్ర, ఒకే సంస్కృతి అనే నినాదం బలపడుతుంది. దళిత జాతి కోరుకున్న మానవ హక్కులు లభిస్తాయి. అపుడే సంపూర్ణ సమానత్వ మానవులుగా దళితులు వికసిస్తారు. వారి జీవనావకాశాలూ మెరుగు పడుతాయి.

తెలంగాణ సాహిత్యంపై ఆధునిక కాలంలో అనేక సాహితీ ప్రక్రియలు ప్రభావితం చేశాయి. ముఖ్యంగా జాతీయోద్యమ, కాల్పనిక, అభ్యుదయ, విప్లవ కవిత్వోద్య మాలు ఎక్కువగా ప్రభావితం చేశాయి. ఈ ప్రక్రియల అనంతరం అత్యంత ప్రభావం చూపిన ఉద్యమం స్త్రీవాదం. ముఖ్యంగా స్త్రీవాదం 1975 తరువాత రూపు దిద్దుకొని 1985 నుంచి స్థిరపడి క్రమంగా అన్ని ప్రక్రియలపై విస్తరించింది. ఈ ప్రక్రియ ఆంగ్లంలో ఫెమినిజం అన్న పదానికి సమానార్థకంగా తెలుగులో “స్త్రీ విముక్తి” అనీ, “స్త్రీ విమోచనోద్యమం” అనీ రకాల పేర్లతో ఉన్నది. అయితే వీటన్నటి తరువాత “స్త్రీవాదం” అన్న పేరుతో వాడుకలో ఉన్నది.

దళిత మహిళలు అంటరానివారు మాత్రమే కాదు. “కనీస ప్రాథమిక హక్కులు కూడా నిరాకరించబడిన వారు. ఈ సామాజిక వర్గానికి చెందిన మహిళలు రోడ్లు ఊడ్వడం, మరుగుదొడ్లు శుభ్రం చేయడమే కాదు మానవ మలాన్ని ఇప్పటికీ చేతుల ద్వారా ఎత్తిపోస్తున్నారు. అమానవీయమైన ఈ పనులు ఇప్పటికీ కొనసాగడం సిగ్గుచేటు అని ఆధిపత్యం సమాజం భావించడం లేదు. వీళ్ళెంతగా అస్పృశ్యతకు గురైనా లైంగిక దాడి సమయంలో మాత్రం అస్పృశ్యత అనే పట్టింపు ఉండదు. అంబేద్కర్ సిద్ధాంతం ప్రకారం కులం అనేది నిచ్చెనమెట్ల వంటి దొంతరలతో కూడిన వ్యవస్థ. దానిలో పైకి వెళ్లేకొద్ది గౌరవమూ, కిందికి వెళ్లేకొద్ది న్యూనతా ఆపాదించ బడతాయి. అంటే నిచ్చెనలో పైకి పోయే కులాల ఆధిపత్యమూ, హెూదా పెరుగుతూ పోతాయి. అలాగే కిందికి చేరేకొద్దీ ఆయా కులాల సామాజిక స్థాయి క్షీణిస్తూ, అవి హీనమైనవిగానూ, అపవిత్రమైనవిగానూ పరిగణింప బడతాయి. అయితే ఇందులోనిన అంతరార్థం వ్యవస్థలో స్వయంగా సామాజిక, సాంస్కృతిక అణచివేతను, అనుభవించిన వారికే పూర్తిగా అర్థమవుతుంది. బయటి నుంచి చూసేవారు కేవలం సిద్ధాంతీకరించవచ్చు కానీ, దాని ప్రాక్టికల్ అనుభవం, వివక్ష, విస్మరణ, దళితులకే ఎక్కువగా తెలుస్తుంది. దళిత మహిళలు చేతకాని వారు కాదు. ఆలోచనాశక్తిలోనూ, ప్రశ్నించడంలోనూ ముందు వరుసలో ఉంటారని నిరూపించింది. “నా పేరు చంద్రకళ. మాది రామన్నగూడెం అన్నది. నింపాదిగా అతనివైపు బెదురుగా చూస్తూ “అచ్చా నీతాన చానా కళలున్నయే, మీ తండాల ఎవరెవరూ ఉన్నరే” సావదానంగా పలికాడు. “ఓ వారం నుండి, మాకు ఓ ఏజెంట్ వుండు, వాడు జెప్పినట్టు చేస్తం సాయంత్రము వచ్చి వసూలైనదాండ్ల సంగం గుంజుకుంటడు. తతిమ్మది మేం పంచుకుంటం మా చాలిచాలని బతుకులకు కడుపుకింత కూడు” అతనివైపు గుడ్లగువ్వాలె చూస్తూ అన్నది.

వానిదేవురే, అసేయ్ కడుపుకోసమైతే పడుపు వృత్తిలో ఎందుకే, పనిచేసి బతకొచ్చుగా అతనిది మావూరే దారి తప్పినం, మాకు పనులెవరు ఇస్తరు. అమాయకత్వం నటిస్తూ పలికింది ఆమె.

“ఇంతకు వాడు నీకు ఎన్ని రోజులుగా తెల్సు” కాస్తా నెమ్మదిగా పలికాడు. పదేళ్లుగా, ఆడే నా జీవితమనుకొని ఊరిలోనుండి అతనితో లేచివస్తి, అప్పటినుంచి అతనితో సహజీవనం చేస్తున్నా, ఆడేమో నన్ను మోసం చేసి ఈ రొంపిలోకి దింపిండు సారు. నేను చేయనంటే నన్ను సంపుతడు సావైనా, బతుకైనా ఆడే అనుకొని బతుకు తున్న” అని సుడులు తిరుగుతున్న కన్నీళ్లను దిగ మింగుతూ పలికింది. (చేజారిన జీవితం, పుట. 82) జూపాక సుభద్ర తెలంగాణ సాంస్కృతిక పర్యావరణంలోని సామాజిక, వైయక్తిక సంఘర్షణలను సహకారాలను గాయపడిన మానవీయతలను తన కథల్లో అద్భుతంగా

చిత్రించారు. ముఖ్యంగా తెలంగాణ దళిత స్త్రీల శ్రమ జీవితాలను, అణచివేతలపై వారి ప్రతిఘటనలను, న్యాయం, సహోదరత్వం సమానత్వాల కోసం వారు చేస్తున్న పోరాటాలను జీవంతో నడుస్తున్న బొమ్మలుగా రచయిత్రి ఈ కథలో ఆవిష్కరించిన తీరు అభినందించ దగినది.

"దశాబ్దాల సుదీర్ఘ తెలంగాణ పోరాటాల్లోని బలి దానాలకు, కారంచేడు నుంచి లక్ష్మింపేట దాకా దొరల దోపిడీలను, అత్యాచారాలను, హత్యాచారాలను ఎదిరిస్తున్న దళిత, ఆదివాసీ, బహుజన అవ్వలు, అక్కలు, బిడ్డలకు. మా దళిత మహిళల శ్రమతో అభివృద్ధి చెందిన సమాజం మా చరిత్రల్ని, సాహిత్యాన్ని పక్కకు నెట్టింది. మా కోసం చరిత్రలో సాహిత్యాల్లో ఒక్క అక్షరం కూడా కేటాయింపబడని అణచివేతలకు గురైన దృశ్యం మాది. మా పని పాట, ఆట, మాట, తిండి తిప్పలు అన్నీ మెయిన్ స్ట్రీమ్ చరిత్రలకు ఆవల్నే పరిమళించినయి. చరిత్రలో గెలిచినోల్ల పక్షాన్నే సామాజిక, సాహిత్య చరిత్రలు రికార్డయినాయి" (రాయక్క మాన్యమ్, దళిత మహిళల కథలు, జూపాక సుభద్ర, పుట. 9) ఓడింపబడినోల్ల చరిత్రల్ని, సాహిత్యాల్ని, కళల్ని, సాంస్కృతిక సామాజిక న్యాయ ప్రతిఘటనల్ని అన్నింటినీ అణగదొక్కిండ్రు.

తెలుగు గడ్డ మీద అనేక విముక్తి పోరాటాలు జరిగినయి. కమ్యూనిస్టు, విప్లవ, దళిత, స్త్రీల ఉద్యమాల్లో, తెలంగాణ ఉద్యమాల్లో మా దళిత మహిళల పాత్ర ప్రధానమైనది. ప్రజల విముక్తిని వాగ్దానం చేసిన ప్రతి సామాజిక ఉద్యమం మా మహిళల భాగస్వామ్యాల పట్ల, సమస్యల పట్ల మనువాద అంట రానితనాల్నే పాటించి, ఆమడ దూరంగా వుంచినయి. మా చరిత్రల్ని, సాహిత్యాల్ని వెలికి తీయాలంటే యింకా గనులు తవ్వి గాలించాల్సిన దుస్థితే. కుల అణచివేతల్ని ప్రశ్నించిన దళితోద్యమ సాహిత్యం, జెండర్ అణచివేతల్ని ఎదిరించిన కోస్తాంధ్ర స్త్రీవాద సాహిత్యం, దళిత మహిళల అస్తిత్వాల పట్ల హిందూ కులవాద అవాచ్యాల్నే కొన సాగించినయి. దళితులంటే దళిత మగవాళ్లను, స్త్రీలంటే అగ్రకులాల స్త్రీలను ప్రాతిపదికగా తీసుకొని యీ రెంటి అస్తిత్వాల మధ్య దళిత కులాల మహిళల అస్తిత్వాల్ని అదృశ్యం చేయడం జరిగింది. అది ఇంకా కొనసాగు తుంది.

పెద్ద కులపోళ్లు పార్టీ పేరుతోని, ఇన్ఫార్మర్ పేరుతోని పోసన్నను అన్యాయంగా చంపిన దానికి దళితులుగా మా సవాళ్లను డిమాండ్లకి సమాధానాలు చెప్పాలి. వాటికి నిజాయితీగా స్పందించి ఆత్మవిమర్శ చేసుకోవాలి. దానికి ప్రతిగా శిక్షలు వేయాలి.

జీవిత చిత్రణ చేస్తూనే, ఘటనల్ని చెబుతూనే వాటి వెనుక ఉన్న మూలాల్ని పట్టుకునే ప్రయత్నం చేస్తాడు. ఆనాటి తెలంగాణా గ్రామీణ జీవితాన్ని నిశిత దృష్టితో పరిశీలించి నిజాయితీగా కథల్లో అక్షరబద్ధం చేశాడు.

తరచుగా వినబడే బాంచెన్, కాల్మొక్త పదాలు పటేండ్ల ఇంటి ముందునుంచి, పటేండ్ల ఎదురునుంచి చేతుల్లో చెప్పులు పట్టుకొని ఒదిగి ఒదిగి నడిచే తరం, బాణామతి, చేతబడులాంటి నమ్మకాలు - పంచాయితీలు, దండుగలూ మరోప్రక్క ఊరంతా ఉమ్మడిగా చేసుకునే దసరా పండుగ, బతుకమ్మల ఆటపాట, పీర్ల పండుగ, కాని బంగారంతో అలాయి బలాయిలు పండుగలు! అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా పాల్గొనే పండుగలు !

భూస్వామ్య వ్యవస్థలో స్త్రీలు, దళితులు, పిల్లలు మిగతా వాళ్లకంటే మరింత దోపిడీకి, మరిన్ని అవమానా లకు, అమానవీయతకు ఎలా గురవుతారో కథల్లో అత్యంత ప్రతిభావంతంగా చిత్రితమైంది. తెలంగాణ కథా సాహిత్యంలో దళిత స్త్రీ జీవన చిత్రణలో జాపూక సుభద్ర దళిత కథలను విశ్లేషించడమైనది. ఈ దళిత స్త్రీ కథలను చదివితే వారి సామాజిక దృక్పథం అర్థమవుతుంది. ఈ కథలు దళితుల జీవనానికి అద్దంపట్టేలా ఉన్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

జూపాక సుభద్ర రాసిన కథల నిండా దళితుల అవ మానాలు, చీత్కారాలు ముఖ్యంతా దళిత మహిళల దైన్య స్థితిని వీరి కథల్లో వివరించారు. శుద్ధి చెయ్యాలె, మీరెట్ల వెజ్జులు, రిజెక్టెడ్ కాల్. "కూటికి పేదనైనా మొదలైన కథల్లో దళితుల కుల వివక్షను ఎన్ని రకాలుగా ఎదుర్కొంటున్నారో చిత్రించారు. దళిత స్త్రీల శ్రమ

జీవితాల్ని, కళని, సాంస్కృతిక, సామాజిక న్యాయ ప్రతిఘటనల్ని, సమానత్వం కోసం చేస్తున్న పోరాటాన్ని, అన్నింటినీ అణగదొక్కిన విధానాన్ని రాయక్క మాన్యమ్, నల్లజెండా కథల్లో అక్షరబద్ధం చేశారు.

దళిత స్త్రీలను ప్రత్యేక అస్తిత్వ స్పృహతో కథా రచనలు చేసిన రచయిత్రులు తక్కువే. వీరిలో గోగు శ్యామల ఈ కథలో దళిత జీవన వాస్తవికతను విశిష్టంగా తీర్చిదిద్దారు.

“మీ యప్ప పోతేమైంది నీవున్నవు గదనోయ్ పిలగా, ఇంట్ల సిల్కొయ్యకు డప్ప యాలాడేసిన తీస్కోని రా! కొడుదుకు నీవే అన్నడు నర్సప్ప”.

“నీయమ్మ... మీ పెద్దోల్లదాంట్ల నేనేం డప్పకొడుదు. మా ఇంటి వొంతుకు ఊకెనే వొచ్చి నేను మన్నేస్త” అన్నడు బాబయ్య, నర్సప్ప జెర్ర కోపానికొచ్చి, “మా దాంట్ల డప్పకొడితే ఏమైందే మొగోడా! అంటే మీ సరీగ మేము గొట్టమన్నట్టా నీ లెక్క? ఎక్కడ జూసినవ్ నన్ను పులి ముసలిగయిందేమో.... కాని పులి సారలు ఎన్నటికీ ముసలియి గావు ఎరుకున్నదా? మేము నేర్పితేనే గదా నీవు నేర్చుకున్నవు. గిదే సూడు ఎనుకటికెవడో నీయ సొంటోడు గురువుకే గూటం సూపిన్నాడంట గుద్దనీకె అని నర్సప్ప సనిగిందు” (ఏనుగంత తండ్రికన్నా యేకుల బుట్టంత తల్లినయం, జాడ, గోగు శ్యామల, పుట. 35) ఇగ అందరూ భుజాలకు డప్పులను తలిగేసుకోని సావుఉ సుద్దికి బయలెల్లింద్రు. పీనుగు మన్ను అయిందాక డప్పులు దూందాం కొట్టింద్రు. డప్పు కొట్టుకుంటనే భూమ్మీద వెట్టిన రూపాయి బందులను నుదురుకద్దుకొని అందు కున్నరు. మన్నుల వాతిన సూదిని డప్పు కొట్టుకుంట కనురెప్పలతో తీసుకున్నారు. పెద్దెములోల్లు డప్పులు బేత్రిన్ కొడ్తరు అని సుక్కమ్మ బల్గం కుషితో డబ్బు నోట్లు డప్పు కొట్టెటోళ్ల నోటి కందించుకుంట ఆడిస్తుంద్రు. సావుడప్పు చుట్టూ ఉన్న పదూర్లకు సావసుద్ది తెల్వజెప్పుతున్నట్లు సితం మోగుతున్నయి. యాబై డప్పులు గత్తుమీద ఒక్క తీర్గ మొగుతున్నయి.

భారతీయ సామాజిక వ్యవస్థకు గౌరవానికి మూల కారణం కుటుంబ వ్యవస్థ. మాతృస్వామ్య కుటుంబ వ్యవస్థ ఉన్నప్పుడు స్త్రీకి ప్రాధాన్యత ఉండేది. నేటి పురుషాధిక్య సమాజంలో పురుషునకు ప్రాధాన్యత రావడం వల్ల స్త్రీ శ్రమ కుటుంబానికి పరిమితం అయింది. ఇందువలన స్త్రీ అణచివేతకు గురౌతుందని ఈ భాగంలో అనేక కథలు వచ్చాయి.

ఇప్పుడేం జేస్తవురా బట్టేబాజి కొడుకా, నా కడుపుల సెడపుట్టినవ్ దాని నడుములు జరగొట్టి పండవెడ్తివి. ఇప్పుడు నీ బిడ్డవి మైల బట్టలు ఎవరు ఉతుకుతర్రా? తొలుసూరు కాన్పు తల్లిజేసే తరీక, ఇప్పుడెట్ల జెయ్య మంటవ్ ఓ...” అని నెత్తికి చెయ్యి పెట్టి ఏడ్సుకుంటా కూసున్నది. ఆ మందిలకెల్లి నింగంపల్లి సాయవ్వొచ్చి “యెంతుంటే యేం ఫాయిద బాలెంతకిప్పుడు తల్లి కావాలె మైలబట్టలుతుక. పెద్దలూకే అన్నరా “ఏనుగంత తండ్రి పొయ్యి యేకుల బుట్టంత తల్లి ఉండాలని” అన్నది. జర వాయిలాకు దెచ్చి ఆమె నడుములకు కాపుండమ్మ నొప్పులు మొద్దువారినట్టు అయితయని జెప్పింది. నేనింక వాయిలి చెట్టుకోసం దౌడు తీసిన.

“కోడికూయక ముందే మూడు జాముల పొద్దుకు ఎంకయ్య ఎల్లమ్మ ఇద్దరూ అడివికి తంగెడు చెక్క తేను పోయింద్రు. అంబటాల్లకల్ల తంగెడుజెక్క మోపులతో ఇంటికి జేరింద్రు. సెరీ గురిగెడుకలి, అంబలిని నిలవడే తాగింద్రు. కాళ్లు చేతుల కడుక్కోని ఇడుపరుగు మీద కూసొని దమ్ము తీసుకున్నరు. ‘ఇగ బువ్వ తినుండి బాపు’ అని పెద్దబిడ్డ సమ్మక్క బువ్వ పచ్చిపుసులు తలెలల్ల ఏసుకొచ్చింది. ‘చెల్లెండ్లు తమ్ముండ్లు ఏరి బిడ్డా’ అని ఎల్లమ్మ అడిగింది. ఎంకయ్య అయితే తినే కాడికించి లేసి బయటకొచ్చి ‘ఓరి బడెయ్యో...’ అని కూతేసిండు. ఒక కూతకు పలకలేదు. రెండో కూతకు బడెయ్య యాడున్నడో గాని బొక్కబండి చేతుల వట్టుకోని “ఓ... వస్తున్న... వస్తున్న” అనుకుంట దమ్ముకురాంగ ఉరి కచ్చిండు. బడెయ్య అంటె ఆ ఇంట్ల ఓ ప్రత్యేకమైన అభిమానం. ఇంటాల్లకే కాదు మాదిగవాడల మొత్తమూ అంతే... ఎందుకో?” రచయిత దళిత అస్తిత్వాన్ని ఈ కథలో చూపించారు.

గోగు శ్యామల కథల్లో స్త్రీ అణచివేత, అవమానాలు పొందుతూ కష్టాలు అనుభవిస్తుందని స్పష్టం చేశారు.

దళితుల కన్నీటి ఘోషను ఈ కథలు ద్వారా వినిపించారు. దళితుల ఆర్థిక స్థితిగతులను సామాజిక న్యాయంను వస్తువుగా తీసుకొని అనేక కథా సంపుటాలను ఆవిష్కరించారు.

జోగినీ వ్యవస్థ దక్షిణ భారతదేశంలో వేళ్ళూనుకొని పోయిన దురాచారం. ఇది హిందూ మతంలోనే ప్రత్యేకంగా కనిపిస్తున్న ఆచారం. ఎల్లమ్మ, జోగినీలు, మాతమ్మలు మొదలైనవారు జీవితాంతం దేవుడి సేవలో నిమగ్నమై ఉండాలి. గ్రామంలో ఒక దళిత కుటుంబంలో పుట్టిన ఆడపిల్లను పెద్దమనిషి కాకుండానే దేవుడికో, దేవతకో ఇచ్చి పెళ్ళి చేస్తారు. ఆనాటి నుండి ఆమె జోగినిగా మారిపోతుంది. జోగినికి భర్త, పిల్లలు అనే వ్యక్తిగతాలు ఏమీ ఉండవు. దేవుడి సేవ చేస్తూ, మిగతా సమయంలో ఊరిలోని అగ్రకులాల పురుషుల కోరికలను తీర్చే వేశ్యగా జీవితం గడపాలి. తెలంగాణ ప్రాంతంలోని ఈ జోగిని వ్యవస్థ నల్లగొండ, మెదక్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో ఎక్కువగా ఆచరణలో ఉండేది. ముఖ్యంగా దొర పరిపాలనలో ఈ ఆచారం ప్రబలంగా కొనసాగుతూ ఉండేది. అయితే ఈ దురాచారంపై ప్రభుత్వం దృష్టి సారించింది. 1974లో జోగిని వ్యవస్థను రద్దు చేస్తూ జీవో తెచ్చింది. ఆ తర్వాత కాలంలో కూడా ఈ దురాచారం కొన్ని గ్రామాలలో కొనసాగింది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ జోగిని వ్యవస్థను పూర్తిగా రూపుమాపడానికి కొన్ని సంస్థలు పోరాటం చేస్తున్నాయి.

ఐతా చంద్రయ్య రాసిన "కలిగిగాంధారి" కథ జోగినీ సమస్యను చిత్రించింది. ఈ కథలో గాంధారి, మేనక పాత్రలు గ్రామాలలో జోగిని వ్యవస్థ తీరును తేటతెల్లం చేస్తాయి. తెలంగాణ కథా సాహిత్యంలో వచ్చిన మొదటి కథ ఇది.

గోగు శ్యామల రాసిన 'రడం' కథ కూడా జోగినీ వ్యవస్థ స్వరూపాన్నీ, ఆ దురాచారాన్ని దళితులు ఎదిరించిన తీరును చక్కగా చిత్రించారు. కథంతా ఉత్తమ పురుషలో నడిచింది. 'శ్యామల పాత్ర' ద్వారా రచయిత్రి జోగిని ఆచారం నుండి తప్పించుకొని చదువు వైపు సాగిన ప్రయాణాన్ని స్ఫూర్తినిచ్చే విధంగా కథను మలిచారు.

"ఓరి సెంద్రగా నీ బిడ్డను చదువుకెందుకేస్తవురా ఊరి పద్ధతి నీకు తెలవదరా రేపటినాటికి ఊరికి ఏమన్న కీడు అయితే ఎట్లరా? ఎనుకటి నుండి నడుస్తున్న 'సిరాస్త' (ఆచారం)నుశ్రీన నడుమంత్రాన ఆపితే ఎట్లరా" అన్న మాటలు జోగిని ఆచారం ఒకప్పుడు ఏ విధంగా తూ.చా. తప్పకుండ పాటింపబడుతుందో తెలియజేస్తుంది. "తేపటి ఊరడమ్మ పండుగకు రంగమెవ్వ రెక్కుతరు? పోలెపల్లి 'సిడె' ఎవరుకడ్తారు? మానూర్ల జోగు కడిసిన లస్మి ముసల్దయింది. దానికి కొలువుజెప్ప నుడుగులు డొల్లకొచ్చినయి. ఊర్ల శానామందికి అమ్మవారు పోసినపుడు ఊరడమ్మ జీవులను, దున్నపోతులను కోసి పెద్ద పచ్చితునకను జోగిని నోట్ల వేలాడదీసి ఊరుసుట్టు దిప్పాలంటే ఏడ వషపడ్తది" అన్న మాటలు జోగినికి ఆ గ్రామంలో చేయాల్సిన పనులు, బాధ్యతలు ఏవిధంగా ఉంటాయో తెలుస్తున్నాయి. జోగినీ స్త్రీకి కొలువు, పాటలు, పద్యాలు అన్ని వచ్చి ఉండాలి. జాతర జరిగితే రంగం ఎక్కి భవిష్యవాణి వినిపించాలి. ఈ విధంగా జోగినీ ఒక దురాచారం కాబట్టే ప్రభుత్వం నిషేధించింది. వ్యవస్థలో కూడా మార్పు రావాలి.

గోగు శ్యామల కథలో దళితుల ఇతివృత్తాన్ని విభిన్న కోణాలతో, విభిన్న కథలను తీసుకొచ్చి దళితుల సామాజిక జీవన చిత్రణను కన్నులకు కట్టినట్లు చిత్రించారు. కథ హృద్యతతో ఆహ్లాదకత్వంతో వుండాలి కథ విన్న చదివిన పాఠకుడికి ఆ కథలో ఇమిడి వున్న అర్థం, భావం తేట పడేలా ఉండాలి. కొత్తదనంతో ఉండే కథ పాఠకుడ్ని చైతన్యపరిచేవే. పేదరికం, నిరుద్యోగం, గ్రామపెద్దల, భూస్వాముల అగచాట్లు, దళితుల అణచివేత, అంటరానితనం, దళితులను విడగొట్టడం, అధికారుల దురాగతాలు చిత్రించబడ్డాయి.

దళిత కుటుంబాలలోని పేదరికం పిల్లల్ని ఎలా బాధిస్తుంది ప్రత్యక అనుభవంతో జాజుల గౌరి 'మన్నుబువ్వ' కథగా రాశారు. ఈ కథ దళిత కుటుంబాల పిల్లలు అనుభవిస్తున్న అత్యంత దయనీయ స్థితిని వ్యక్తం చేస్తుంది. ఆటలో వండిన మట్టినే అన్నంగా లొట్టలేసుకుంటూ తిన్నట్లుగా నటించిన చిన్నారి అనుభవం తన

నిజజీవితంలో కూడా ఆకలి బాధ భరించలేక మన్నునే అన్నంగా భావిస్తూ ఆకలి తీర్చుకుంటుంది. 'మన్నుబువ్వ' కథలో ఇంట్లో తిండి ఖర్చులు కూడా జరుగుబాటు లేని స్థితిలో భార్యాభర్తల నడుమ గొడవలు జరుగుతూ ఉంటాయి. భర్త తాగుడు కారణంగా పిల్లలకు తిండి పెట్టలేకపోతున్న ఆర్థిక, మానిసక వేదన పేద దళిత స్త్రీలది. ఈ తల్లుల ఆవేదన పురుషుడికి అర్థం కాదు.

ఈ కథలో చిన్నపాప తన ఆటల్లో వండిన మన్ను బువ్వనే మెత్తని మన్నును అన్నంగా తయారుచేసుకొని తిని నీళ్ళుతాగి పడుకుంటుంది. తల్లి ఎంత లేపినా లేవదు. ఈ కథ చదువుతుంటే.... దక్షిణాఫ్రికాలోని ఓ మారుమూల కొండ ప్రాంతములోని ప్రజలు ఆహార సంపాదనలేక జల్లించిన మెత్తని మన్నునే రొట్టెలుగా తయారు చేసుకొని తిన్న డాక్యుమెంటరీ చిత్రమే కళ్ళముందు కదలాడింది. లో పురుషుడి సంపాదనపై ఆధారపడ్డ కుటుంబంలోని స్త్రీలు, పిల్లల మానసిక స్థితిని ఈమె చిత్రించారు. పస్తులతో వున్న ఇంట్లోకి తాగి వచ్చిన భర్తను చూసి అతని భార్య లక్ష్మికి కడుపులో కాల్తుంది. తాగొద్దని ఆమె ఎంతగా చెప్తున్నా కూడా భర్త తాగడం మానలేదు. ఆమె అతని తప్పుని తెలియజేస్తున్నప్పుడు కూడా ఆమె భర్త ఆధిపత్య వైఖరితో దబాయిస్తాడే తప్ప, ఆమె బాధను అర్థం చేసుకోని వైనాన్ని అతని మాటల్లోనే ఇక్కడ గమనించొచ్చు.

"ఎందే ఉకున్న కొద్ది ఎక్వ ఎక్వ మాట్లాడుతున్నావ్. నేనుమన్నా జేసుకుంట, నేను నా కష్టమంతా కర్చువెడ్తా తాగి తందనా లాడ్తా నా ఇష్టం, నీయమ్మ ఇంటికాడ్కె నించి దెచ్చినవా నాకు సెప్తవా? సెప్తవా?" అని కొట్టడానికి సిద్ధపడతాడు. ఈ మాటల్ని ఎందుకు కోట్ చేయాల్సి వచ్చిందంటే, "పితృస్వామిక ఆధిపత్య భావజాలం దళిత స్త్రీలను అంతగా బాధించదు అనే వాదనకు కొంతమంది ఆక్టివిస్టులు నిర్ద్వందంగా ప్రకటిస్తుంటారు. కానీ స్త్రీవాదం అందించిన తాత్విక సైద్ధాంతిక పునాది దళిత స్త్రీవాద ధోరణిగా విస్తరించిన ఆవశ్యతా క్రమం గుర్తించడానికి ఈ కథ చక్కని ఉదాహరణ కాగలదు. దళిత పురుషునికి కులం అతనికి అహంకారాన్ని ఇవ్వలేదు. కానీ పురుషుడి నన్న అహమే, అతనిలాంటి వారందరి మెదళ్లలోకి మనువాద భావజాలం ఇంకిందనడానికి, అతని మాట ల్లోని పురుషాహంకార భావజాలానికున్న బలం ఏ సమాజం అందించిందో పాఠకులకు అర్థమవుతుంది.

పురుషుడు ఏం చేసినా స్త్రీ ఎదురు తిరగకూడదన్న ఆధిపత్య భావజాలం దళిత పురుషుల్లో ఏ స్థాయిలో, స్థితిలో వుంటుందో ఈ కథలో చూడగలం. చేసిన కష్టం చేతికి అందకుండా పోతుందన్న బాధ కంటే, నా ఇష్టం నా సంపాదన మాట్లాడటానికి నువ్వు ఎవరు? అనటం లోని తీవ్రతను గౌరి చాలా స్పష్టంగా చిత్రించారు. దళిత స్త్రీలు భర్తను ప్రశ్నించడానికి కూడా అర్హత లేనిదానిలా నిస్సహాయంగా మిగిలిపోవాల్సిన స్థితి ఒకవైపు, కన్నబిడ్డ ఆకలి కడుపుకు తిండిపెట్టలేని ఆశక్తత మరోవైపు బాధించడం దళిత మహిళల ముందున్న సవాళ్లు.

దళిత కుటుంబాలలో వరకట్న సమస్య కూడా వుందని ఈ కథ నమోదు చేసింది. దళిత స్త్రీలు కూడా వరకట్న సమస్యల్ని ఎదుర్కొంటూనే, ఆకలి చావులకూ, పురుషాధిపత్యానికి గురవుతున్నారు.

మన్ను తిని ఆకలిని శాశ్వతంగా ఎలా తీర్చుకోవచ్చో తెలియచెప్పిన ఒక చిన్నపాప కథ మన్నుబువ్వ. ఆకలి చాలా చెడ్డది, మనిషిని ఏమి చెయ్యడానికైనా ఉసి కొల్పుతుంది, అందుకే అమాయకపు పసిపిల్లతో! మన్ను తిని ఆకలిని చంపుకునే ప్రయత్నం చేసేలా చేసింది. చివరకు పాప ప్రాణాలను బలి తీసుకుంది. పేదరికంలో పుట్టడం నేరం కాకపోయినా, పేదరికం వల్ల కుటుంబం మొత్తం ఆకలితో అలమటించడం, దారుణ దృశ్యం. అటువంటి ఒక దృశ్యాన్ని పాఠకుడిముందుంచింది 'మన్నుబువ్వ' కథ.

ముగ్గురు పసిబిడ్డలతో, చాలీ చాలని కూలీ డబ్బులతో బ్రతుకీడుస్తున్న ఒక నిరుపేద కుటుంబం. ఒక్కరి సంపాదనతోనే ఇల్లు సాగాలి. పైగా రాత్రికి కల్లు దుకాణా నికి దారిపట్టే ఇంటి యాజమాని. ఇలా ఉండగా ఒకానొక రోజు, ఉదయం నుండి ఇంట్లో తినడానికి ఏమి లేక ఆకలితో ఇంటిల్లిపాది అలమటిస్తున్న సందర్భంలో, ముగ్గురు బిడ్డల్లో ఒక పాప చాలాసార్లు అమ్మదెగ్గరికి ఆకలేస్తుందే ఏమైనా పెట్టు అని అడిగి.. అడిగీ. అలిసి,

అలా ఆరుబయట మన్నులో ఆడుకుంటూ.. ఆడు కుంటూ.. కాస్త మన్ను తీసుకుని తింటుంది. ఆకలి తీరుతున్నట్లు అనిపించడంతో ఇంకాస్త.. ఇంకాస్త మన్ను తిని, ఇంట్లోకెల్లి, అమ్మ అన్నం వండటాన్ని... అన్న, చెల్లెలు అమ్మ దగ్గరే అన్నం కోసం ఎదురుచూస్తూ కూచొని ఉం డటాన్ని చూస్తూ.. నీళ్ళ కుండలోనుండి చెంబుడు నీళ్ళు ముంచుకుని తాగి అమ్మవైపుగా వచ్చి, అలా పడుకుని, ఇంతసేపూ అన్నం... అన్నం అని అడిగి, ఇలా పడుకున్న తనవైపు వింతగా చూస్తున్న తన అమ్మ అన్న, చెల్లి వైపు చూస్తూ, చూస్తూ నిద్ర కాని నిద్ర.. దీర్ఘ నిద్ర.. ఇక తిరిగి మెళకువ రాని నిద్రలోకి అలా జారిపోతుంది. పాఠకుడి కంట కన్నీరు పెట్టించే కథ. ఆకలి మంటల కథ 'మన్నుబువ్వ', పేదరికం, నిరుద్యోగం, గ్రామపెద్దల, భూస్వాముల అగచాట్లు, దళితుల అణచివేత, అంటరాని తనం, దళితులను విడగొట్టడం, అధికారుల దురా గతాలు చిత్రించబడ్డాయి.

**అధార గ్రంథాలు :**


1. శ్రీనివాస్ సంగిశెట్టి, తెలంగాణ దళిత కథలు, గుడిపల్లి నిరంజన్, తెలంగాణ రచయితల సంఘం, పూలె అంబేద్కర్ అధ్యయన వేదిక, ప్రచురణ, సింగండి, 2021.
2. సుభద్ర శ్యామల (సం). నల్లరేగడి పాల్లు, రోషన్ పబ్లికేషన్స్, హైదరాబాద్, 2006.
3. శ్రీధర్ వెల్దండి, తెలుగుకథ ప్రాంతీయ అస్తిత్వం (సం) తెలుగు అధ్యయన శాఖ, సిల్వర్‌జూబ్లీ ప్రభుత్వ కళాశాల, కర్నూల్, 2015.
4. లక్ష్మీనారాయణ కె., దళిత కథలు, 1, 2, 3, 4, 5, 6, 7, 8, రమా పబ్లికేషన్స్, వినాయక నగర్, పాతూరు, అనంతపురం.


★★★

RNI No. APTEL/2003/12253 | Reffered Journal & Peer Reviewed Journals | ISSN No. 2456-4702

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

# The Lambadi Tribe & Art of Women Ornaments



- ***Dr. Nagendra Hamsavath***

ICSSR-PDF Scholar, PottiSreeramulu Telugu University.

**Introduction :**

The Banjaras, locally called as Lambadis (Sugalis) are colorful Tribes. These people found all over the country. Lambadi(Sugali) is declared as Scheduled Tribe in Andhra area according to Scheduled Tribes lists modification Order 1956 and as a denotified tribe in Telangana area of Andhra Pradesh. In the year 1976 in Telangana area also declared as Scheduled Tribe. They are also found in other states like Bihar, west Bengal, Delhi, Himachal Pradesh, Karnataka and Orissa where they are called as Banjara."The Banjaras are the well known Tribe of carriers who are found all over Western and Southern India. One of their principal subcastes is known under the name of labhani, and this name (or some related one) is often applied to the whole tribes. According to Census of India 1911, Lamanis, or Vanjari, Lambhanas and Sukalirs, Hanjaras, Banjaris, Brinjaris, lamans, Lambadis, Labhans are one and the same (1911; 282). In telangana the other neighbouring castes generally call them as Banjara and in Andhra area the most popular name by which they are known as 'Sugali'.

The origin and history of Lambadis is very vague and ambiguous. There are many legends which explain their origin. They themselves claim that they are of Rajput origin and are Kshatriyas. Lambadis of Telangana claim that they are from warrior race and have fought against the Muhammadans and many other elders claim that their forefathers were the soldiers who withstood the onslaught of Mohammad Ghori, the invader from Afghanistan, during the 12th Century under the able leadership of Prithviraj Chauhan the then ruler of Delhi. When Prithviraj Chauhan was defeated by Ghori, in collusion with the treacherous Jayachandra, the invader ordered the wholesale massacre of the Rajput soldiers. The Soldiers to escape the wrath of Ghori ran helter skelter throughout India and some went into hiding in forests also.

**Physical Characteristics :**

"Banjaras are generally of good stature, and fair complexion. They are dolicocephalous, with oval face, black or brown eyes, long flowing silky hair, and straight nose" (Vol.II,195). Their prominent nose, long face, projected chin and fair skin colour place them nearer to the people of Northern India, rather than those of the Deccan (Rao, Kamola Manohar. Man in India Vol.30, 1950, p.177,220). Einthoven says that "though as a class robust and well built, the several divisions of vanjaris, differ in complexion, the Mathuras being generally fair, the Braids, Mehurunas and Lamghassome what duskier and the Charans and the lambans dark and martial looking.

***Dwellings :-*** it is a common phenomenon among Lambadis, in almost all places to have their settlements outside the main village – exclusively inhabited by them. Sometimes Lambadi settlements may be as far away as one or two miles from the main village. They call their settlement as Thanda,.It is not common for Lambadis to have their settlements as a part of the main village. There are , however, exceptions, were one or two Lambadis with their families have settled down in the main village along with the people of others castes. It is not because of their liking for the village life but because the nature of occupation has forced them to settle down in the village itself.We cannot make any clear-cut distinction regarding the use of different parts of the house. The different divisions in a house are put to use for various pruposes, like storing, sleeping, cooking and sometimes they sleep and store the grain in the kitchen. During the summer they sleep outside in the front yard of the house, while in winter and on rainy days they have to squeeze themselves inside making use of all the place in the house. When guests arrive and stay for a few days they feel much more difficult to adjust themselves in that little space.

**Art of Women Ornaments :**

The ornaments of Lambadis are many and varied. Lambadi women are vey fond of ornaments and they are never tired of wearing so many and such heavy ornaments. Men wear only finger and toe rings made of silver.

The following are the ornaments worn by the women :

**Hair Ornaments :**

***Ghagri :-*** It is a silver ornament and looks like a pendant made of a tube with small silver beads hanging. It is attached to the hair on both sides with a pin. Covering this pin is a cump shaped silver disc. The silver beads almost touch the cheeks. This ornament is indicative of the marital status of a woman. Unmarried girls and widows are prohibited from wearing this. A widow can however wear it if she marries again. Either they are made by the local Goldsmiths or purchased from merchants who visit the Tandas once in a month or so.

**Nose Ornaments :**

**1. Bhuria :** it is a gold ornament which decorates the nose. This is virually only gold ornament they possess. It is a ring like ornament and worn on the right alae of the nose. This kind of ornament is popular with the women of other castes also.

**2. Phule :** it is a silver or gold pin inserted in the right side of the nose.

**Necklaces :**

**1. Wanke :** it is a silver or brass necklace

with a big pendant of horse shoe shape attached to silver or brass chins. On the upper surface of the pendant many designs are drawn fro decorative purpose. The ornament is made by the local goldsmith Only married women wear this ornament.

**2. Har :** it is a necklace made of coins of different denominations and made by the goldsmith.

**3. Cheed :** It is a necklace of strings of black beads. This necklace is made by the Lambadis themselves and the beads are purchased from visiting merchants.

**4. Hasla** : It is a silver necklace made of a rod bent according to the size of the neck of the woman wearing it. Silver pendants, triangular in shape, are attached on both the sides of the rod. This ornament is worn by both married as well as unmarried women.

**Bangles :**

**1. Chodus** : These are horn bangles covering the whole hand of a woman. Married women wear these bangles up to the shoulder, whereas unmarried women wearup to the elbow only. These bangles are purchased either in the shandy or from the itinerary merchants.

**2. Motorabalia** : These are horn and brass bracelets worn on the wrists.

**Finger rings :**

There are two different kinds of finger rings which are:-

**(a) Winte :** A silver ring with old coins of Nizam fixed on the upper side, put on the first finger of the left hand.

**(b) Plula :** This is made of four old coins of Nizam arranged in floral shape and put on the middle finger of the left hand. They also wear Phula made of four nayapaisa coins put on the same finger, and a brass ring with a Nizam's coin on it.

**Anklets :**

**1. Khas :** They wear a bell metal anklet, round in shape with different designs drawn on the surface they purchase these from the intinerary traders or from shandies. Married as well as unmarried women wear them.

**2. Ghode :** This type of anklet is slightly thicker in shape and larger in diameter and is made of Bell metal. purchased from traders. These anklets show the marital status of a woman, since only married women can wear them.

**3. Wankdo :** These are anklets larger in diameter and made of Bell metal they are of a peculiar type with triangular projections pointing upwards only married women can wear them.

**4. Toe-rings :** There are three types of toe-rings made of silver as well as brass. One is worn in the first toe of the left foot, second is worn on the middle toe and the third on the little toe.

Besides the above ornaments women have some other decorative pieces made of cowries and red cotton cloth.

**5. Kuncia :** It is a decorative piece made of red coarse cotton cloth put into a triangular shape. To the lower edge of the cloth are attached glass beads of different hues and cowries. It is worn by unmarried girls, handing it on the waist.

**6. Gazera:** It is a piece of embroidered silk cloth tied to the right wrist.

**7. Kusotia** : it is a small cloth belt, bedecked with glass beads on the upper side and cords of cowries and glass beads hanging from the side. This belt is tied both shoulders of married women only.

**Conclusion :**

In Lambadi Tribal Society Women placed very high in the position in all the activities. They wear all the traditional ornaments. The women who have discarded their traditional dress have also discarded their traditional ornaments along with them. They are wearing the same ornaments used by the women of other castes, if they can afford. Some Lambadi women along with their traditional dress also wear glass bangles which are popular among the local women of the other castes. Except for these bangles no common ornaments are found.The hair style of Lambadi women is quite different from that of local women. Their part their hair sideways so that they may fall on both cheeks; on these they fix their hair ornaments. Young women who have changed the dressing pattern follow the local pattern of hair style. They comb their hair backwards and plait it or tie it in a lock. Old men usually keep long hair like women, and tie a knot at the back. The hair style of the girls is the same as that of elder women.

**Bibliography :**


1. DhananjayNaik. Dr. & Surya Dhanunjay. Dr. (2020) *GOR BANJARA an enduring tribe : Dr. DhanunjayNaik, Hyderabad.*
2. Nagendra Hamsavath (2017) *The Banjara Festivals & Literature,* TCR&TI, Tribal Welfare, Hyderabad
3. Naik,D.B.(2000).*TheartandliteratureofBanjaraLambanis*:asocio-culturalstudy. Abhinav Publications
4. Pratap D.R. (1968) *The Banjaras of Bapunagar*, TCR&TI, Tribal Welfare, Hyderabad
5. Pratap D.R. (1972) *Festivals of Banjara*, TCR&TI, Tribal Welfare, Hyderabad
6. Raghavaiah .V (1969) *Tribes of India, Volume – I*,BharatiyaAdimjatiSevakSangh, New Delhi.


★★★

భావవీణ
June 2025

**BHAVA VEENA**
Journal of Arts, Literary, Culture & Language Study

Reffered Journal & Peer Reviewed Journals
ISSN No. 2456-4702 | RNI No. APTEL/2003/12253






Edited, Printed and Published by Dr. P. Nagaiah, # 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522034. Cell : 9949929674, 7989088274.
E-mail : bhavaveena2024@gmail.com, Printed at : GLS Graphics, Guntur - 2. Ph. 9494660509.